
శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

కొరియన్ లవ్ గేమ్‌కు బానిసలైన అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య 05

జెఫ్రీ ఎప్‌స్టిన్ పత్రాలు మానసిక క్షోభతో విడాకులు తీసుకున్న : మిలిందా 02

సంపుటి 28, సంచిక: 224 | గురువారం | 05-02-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

## కొత్త బడ్జెట్‌లో పేదలకు లక్షలాది ఇళ్లు



- రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం
- సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరు
- నల్లగొండ జిల్లాపై కోపంతో ఎస్‌ఎల్‌బిసిని పక్కనపెట్టారు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురుతిరగడం ఏమిటి?
- మిర్యాలగూడలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై నిప్పులు

*“ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురుదాడికి దిగడమేమిటీ? కెసిఆర్ మీ జాతికి పిత కావచ్చు. అయినా మీ జాతితో ప్రజలకు ఏం పని? హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు, వినోద్ రావు వంటి నేతలు మీ జాతి కావచ్చు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారు. హరీశ్‌రావు, కెటిఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సి ఉంది.*
*- సిఎం*

ప్రజాపక్షం/నల్లగొండ



రాష్ట్రంలో అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగిందన్న రేవంత్ రెడ్డి 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. బుధవారం మిర్యాలగూడ మండలం గూడురులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సభలో సిఎం మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదు రే లేదని, ఎవరూ తమ విజయాన్ని అడ్డుకోలేరని చెప్పారు. రాష్ట్రంలోని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, నియోజకవర్గానికి 4.5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో పెట్టబోయే కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తామన్నారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదన్న ఆయన రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. సన్నబియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందు వరుసలో ఉందన్నారు. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10లక్షల కోట్లు ఖర్చు చేశామని, పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదన్నారు. బిఆర్‌ఎస్ శ్రేణుల కూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం, సన్నబియ్యం ఇ స్తున్నామని చెప్పారు. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్‌ఎల్‌బిసిని ప్రాజెక్టును పక్కనపెట్టారని, ఇక్కడి ప్రజలు విషపు నీళ్లు తాగడానికి బిఆర్‌ఎస్ కారణం కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో పూర్తిచేసే లక్ష్యంతో ఎస్‌ఎల్‌బిసి పనులు చేపట్టామని ఈ క్రమంలో జరిగిన ప్రమాదంలో 8 మంది చనిపోయారని గుర్తుచేశారు. ఎస్‌ఎల్‌బిసి ఆగిపోతే మామ, అల్లుళ్ల దావతు చేసుకున్నారన్నా ఆయన నల్గొండపై విషం చిమ్ముతున్న బిఆర్‌ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు ఉందా? అని విమర్శలు గుప్పించారు. ఆడబిడ్డలకు రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తరువాయి 2లో

## మహిళా న్యాయవాది దారుణ హత్య

భూ తగాదాల కారణంగా చెల్లెలిపై దారుణానికి ఒడిగట్టిన అన్న

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో ఘటన

ప్రజాపక్షం/రంగారెడ్డి



ఆస్తుల విషయంలో రక్తసంబంధాలను మరిచి కొందరు కర్కశంగా ప్రవర్తిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో యువ మహిళా న్యాయవాదిని స్వంత అన్న దారుణంగా హత్య చేశాడు.చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న పొలం వద్ద భూ సర్వే చేయిస్తుండగా తరువాయి 2లో

## ‘సర్’ పై జోక్యం చేసుకుని... ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- సుప్రీంకోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన పశ్చిమబెంగాల్ సిఎం మమత బెనర్జీ
- ‘ఇసి’ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రజలను బుల్డోజ్ చేస్తోందని ఆరోపణ
- బెంగాల్‌కు ఎక్కడా న్యాయం జరగడంలేదని, ‘ఇసి’కి 6సార్లు లేఖలు రాసినా ఫలితం లేదని మొర



**న్యూఢిల్లీ :** పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని ఎన్నికల సంఘం (ఇసి) లక్ష్యంగా చేసుకుని, రాష్ట్ర ప్రజలను అణచివేస్తున్నదని బుధవారం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు మొరపెట్టుకున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ల జాబితాలలో జోక్యం చేసుకోవాలని ఆమె సుప్రీంకోర్టును కోరారు. తమ రాష్ట్రాన్ని ఇసి లక్ష్యంగా చేసుకుని ప్రజలను బుల్డోజ్ చేస్తున్నదని ముఖ్యమంత్రి తీవ్రంగా ఆరోపించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై విచారణలో భాగంగా సిఎం మమతా బెనర్జీ సుప్రీం కోర్టులో స్వయంగా వాదనలు వినిపించారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను, ముఖ్యమంత్రి చేసిన అరుదైన వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విషయమై స్పందించింది. ‘నిజమైన వ్యక్తులు ఓటర్ల జాబితాలో ఉండాలి’ అని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, విపుల్ ఎం.పంచోలితో కూడిన ధర్మాసనం ఆమె పిటిషన్‌పై ఎన్నికల సంఘం(ఇసి), పశ్చి మ బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారికి నోటీసులు జారీ చేసి, ఫిబ్రవరి 9లోగా సమాధానం ఇవ్వాలని కోరింది. పశ్చిమబెంగాల్‌ను లక్ష్యం గా చేసుకుంటున్నారని, అసోంలో ఇదే కొలమానం ఎందుకు వర్తింపజేయడం లేదని అడిగారు. వారు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఆ రాష్ట్ర ప్రజలను బుల్‌డోజ్ చేస్తున్నారన్న ఆమె ఆరోపణలపై మమతా బెనర్జీ తరపు న్యాయవాది, సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్‌లు వాదనలను తరువాయి 2లో

## డిజిటల్ అరెస్ట్ రూ.1.07కోట్లు కాజేత



ఢిల్లీకి చెందిన నిందితుడి అరెస్ట్

ప్రజాపక్షం/హైదరాబాద్

అమాయక ప్రజలను ‘డిజిటల్ అరెస్ట్’ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి, కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఢిల్లీ నివాసి గురుదీప్ సింగ్ అలియాస్ లక్కీ నారంగ్ (42)ను తరువాయి 12లో

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలను అడ్డుకోవడం ఎవరితరం కాదు
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని 03



## భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులకు పూర్తి రక్షణ

- నిరసనలమధ్య పార్లమెంటులో మంత్రి గోయల్ ప్రకటన
- ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వని స్పీకర్




**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో ఆహారం,వ్యవసాయం వంటి కీలకమైన, సున్నితమైన ఉత్పత్తులన్నింటికీ పూర్తి రక్షణలు ఉ న్నాయని వాణిజ్య–పరిశ్రమలశాఖ కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ పార్లమెంటుకు చెప్పారు. అదేవిధంగా ఈ ఒప్పందంవల్ల మనదేశంలో ఉన్న సూ క్ష్మ ,చిన్న,మధ్యతరహా ఔత్సాహిక పరిశ్రమలకు, నైపుణ్యంగల కార్మికులకు, పరిశ్రమకు, అడ్వాన్స్ డ్ టెక్నాలజీలోనూ సరికొత్త అవకాశాలకు తలుపులు తెరచుకుంటాయన్నారు. అమెరికా మార్కెట్ లో ఎగుమతి పోటీతత్వం పెరుగుతుందని ప్రతిపక్షాల నిరసనలమధ్య మొదట లోక్‌సభలో, తర్వాత రాజ్యసభలో మంత్రి పీయూశ్ బుధవారం ప్రకటనలు చేశారు. అమెరికా–భారత్ మధ్య కుదిరిన వాణిజ్య తరువాయి 12లో

## బాధ్యతల నుంచి మోదీ తప్పించుకున్నారు

*‘మన సరిహద్దుల్లోకి చైనా సైన్యం ప్రవేశించినప్పుడు, అటువంటి క్లిష్ట సమయంలో ఆర్మీ చీఫ్‌ను వేచి ఉండేలా చేశారని ఈ పుస్తకంలో స్పష్టంగా పేర్కొనబడింది. నిర్ణయం తీసుకునే సమయం వచ్చినప్పుడు, ప్రధానమంత్రి కేవలం ‘మీకు ఏది సరైనదనిపిస్తే అది చేయండి’ అని తప్పించుకున్నారు*

- 2020లో భారత్-చైనా సంఘర్షణ సమయంలో భారాన్ని నరవణపై మోపారు : రాహుల్‌గాంధీ విమర్శ
- పార్లమెంట్ భవన సముదాయ ప్రాంగణంలో మాజీ ఆర్మీ చీఫ్ ‘ఆత్మకథ’ పుస్తకాన్ని ప్రదర్శించిన ప్రతిపక్షనేత
- ప్రధాని మోదీకి జనరల్ నరవణే రాసిన పుస్తకం అందజేస్తానని వెల్లడి




**న్యూఢిల్లీ :** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన విడుదలకాని ‘ఆత్మకథ’లోని అంశాలను మరోసారి ప్రస్తావించారు. 2020లో భారత్–చైనా సంఘర్షణ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బాధ్యత నుండి తప్పించుకుని, ఆ భారాన్ని నరవణేపై మోపారని ఆరోపించారు. పార్లమెంట్ భవన సముదాయ ప్రాంగణంలో రాహుల్‌గాంధీ విలేకరులతో మాట్లాడుతూ, విడుదల కాని నరవణే ఆత్మకథను చేతిలో పట్టుకుని ప్రభుత్వం దీనికి విరుద్ధంగా చెబుతున్నప్పటికీ, ఈ పుస్తకం ఉనికిలో ఉందని భారతదేశంలోని యువత తెలుసుకోవాలని తాను కోరుకుంటున్నానన్నారు. ‘ఈ పుస్తకం ఉనికిలో లేదని స్పీకర్ చెప్పారు, ప్రభుత్వం, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జీ కూడా ఈ పుస్తకం ఉనికిలో లేదని చెప్పారు. భారతదేశంలోని ప్రతి యు వకుడు ఈ పుస్తకం ఉనికిలో ఉందని గమనించా లి’ అని అన్నారు. లద్దాఖ్‌లో తరువాయి 2లో

## మిర్చి క్వింటాల్ @ రూ.37,100



వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ఆల్ టైం రికార్డు ధర

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మిర్చికి ఆల్ టైమ్ రికార్డు ధర నమోదైంది. వండర్ హాట్ మిర్చి ధర క్వింటాల్ కు రూ.37,100గా రికార్డు స్థాయిలో పలికింది. బుధవారం రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన మిర్చికి ఈ ధర వచ్చింది. గత నెల రోజులుగా రైతులు తీసుకువస్తున్న మిర్చికి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. తేజ మిర్చి రూ.19,000 నుంచి రూ.20,000 క్వింటాలు వరకు పలుకుతోంది. వండర్ హాట్ మిర్చి ధర తరువాయి 12లో

## ఎసిబికి చిక్కిన అవినీతి తిమింగలం

- రూ.15లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన కూకట్‌పల్లి జోన్ ఎస్‌ఇ
- మరో ఘటనలో జూనియర్ అసిస్టెంట్‌ను పట్టుకున్న అధికారులు



ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ మహానగరంలో బుధవారం ఇద్దరు లంచాధికారులు ఎసిబికి చిక్కారు కూకట్‌పల్లి జోన్‌కు చెందిన సూపరింటెండెంగ్ ఇంజినీర్ (ఎస్‌ఇ) పొద్దులూరి చిన్నారెడ్డి, బండ్లగూడా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్‌లు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎంసి) కూకట్‌పల్లి జోన్‌లో అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) తరువాయి 12లో



## మే 21,22 తేదీల్లో టిజిడిఇఇసెట్ -2026 పరీక్షలు

టిజి డిఈఈసెట్– 2026 పరీక్ష తేదీలను అధికారులు ప్రకటించారు.డిప్లా ఇన్ ఎలిమెటరీ ఎడ్యుకేషన్ (డిఈఎల్‌ఎడ్),డిప్లా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డిపిఎస్‌ఈ) కోర్సుల 2026–28 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు గాను మే 21,22 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు టిజి డిఇఇసెట్– 2026 చైర్‌పర్సన్, పాఠశాల విద్యా-శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. ప్రభుత్వ డైట్‌లు (డిఐఇటి), ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ సంస్థలు (మైనారిటీ, నాన్‌మైనారిటీ సహా)లో డిఈఎల్ ఎడ్, డిపిఎస్‌ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈనెల చివరి వారంలో విడుదల కానుందని తెలిపారు.

## తెలంగాణకు మూడు బుల్లెట్ రైళ్లిచ్చాం

- రాష్ట్రానికి ఏమీ దక్కలేదనడం సరికాదు
- బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్




ప్రజాపక్షం/మహబూబ్‌నగర్

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమీ దక్కలేదని విమర్శించడం సరి కాదని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మూడు బుల్లెట్ ట్రైన్స్‌ను ఇవ్వడం అభివృద్ధికి నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ యంవిఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం ఏర్పాటు చేసిన విజయసంకల్ప్ సమ్మేళనంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో మహిళలను నరేంద్ర మోదీ నారీ శక్తిగా గుర్తింపు తీసుకొస్తు వారి సంక్షేమం కోసం వినూత్న పథకాలు రూపొందించి అమలు చేస్తుంటే ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని ఉద్దేశ్యంతో తెలంగాణలో ఆచరణ సాధ్యం కాని తరువాయి 12లో

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ఎత్తివేత

ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం



**ఇంఫాల్ :** మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. మాజీ మంత్రి, కుకీ నాయకురాలు నెమ్చా కిప్ గెన్, నాగాలకు చెందిన లోసి దిఖోలు కొత్త ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రులు ప్రమాణం చేశారు. ఈ మేరకు లోక్‌భవన్‌లో మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ బల్లా వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నెమ్చా కిప్ గెన్ వర్చువల్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన ముగిసింది. ఈ మేరకు రాష్ట్రపతి పాలన ఎత్తివేస్తూ కేంద్ర హోంశాఖ గెజిట్ విడుదల చేసింది. ఆర్టికల్ 356 (2) ప్రకారం రాష్ట్రపతి తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించింది. మణిపూర్ నూతన సిఎంగా యుమ్నమ్ ఖేమ్‌చంద్ సింగ్ తరువాయి 12లో

## ఉక్రేన్–అమెరికా–రష్యా మధ్య త్రైపాక్షిక చర్చలు షురూ



**మాస్కో:** ఉక్రేన్–అమెరికా–రష్యా మధ్య రెండురోజులపాటు జరిగే రెండోవిడత త్రైపాక్షిక చర్చలు అబుదాబిలో బుధవారం ప్రారంభమయ్యాయి. చర్చల ద్వారా కనీసం యుద్ధవిరమ ఒప్పందం కుదురుతుందని మధ్యవర్తి దేశాలు ఆశిస్తున్నాయి. యుద్ధ సమస్య పరిష్కారానికి ఇప్పటికీ ఇంకా ప్రాదేశిక సరిహద్దులు, ఆక్రమిత భూభాగాలే ప్రధాన ఆటంకాలుగా ఉన్నాయి. నాలుగేళ్ళుగా ఉక్రేన్–రష్యా మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఎలా ముగించాలనే విషయంపై అమెరికా మధ్యవర్తిత్వంతో ఈ చర్చలు జరుగుతాయని గడచిన ఆదివారంనాడే ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖరారు చేశారు. ఈ చర్చలు ప్రారంభమైనట్లు రష్యాకు చెందిన టాస్ వార్తా సంస్థ తెలియజేసింది. రష్యా ప్రతినిధుల బృందం మంగళవారం రాత్రికే అబుధాబి చేరుకుంది. అమెరికా తరపున ప్రత్యేకదూత స్టీవ్ విట్‌కాఫ్ కూడా ఎఐ బటీన్ ఎగ్జిక్యూటివ్ తరువాయి 12లో

# మానసిక క్షోభతో విడాకులు తీసుకున్నా: మిలిందా



**వాషింగ్టన్ :** అమెరికా ఫైనాన్సియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ రహస్య పత్రాలు వెలుగుచూశాక అనేక విషయాలు బయటపడుతున్నాయి. ప్రపంచ ధనికుడు, దాత బిల్‌గేట్స్ పచ్చనికాపురంలో ఎప్‌స్టీన్ పత్రాలు చిచ్చుపెట్టాడని ఆయన మాజీ భార్య మిలిందా ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి చెబుతున్నారు. జెఫ్రీఎప్‌స్టీన్ స్నేహంపట్టిన బిల్‌గేట్స్ రష్యన్ మహిళలతో శారీరక సంబంధాలు పెట్టుకున్న విషయం తెలియడంతో తీవ్ర మానసిక క్షోభకు గురై గేట్స్‌తో 2021లో విడాకులు తీసుకున్నట్లు మిలిందా ప్రకటించారు. ఇప్పుడు సమస్య బయట పడిందని, సమాజానికి ఆయనే సమాధానం చెప్పుకోవాలని ఆమె అన్నారు. 27 సంవత్సరాలు ఎంతో అన్యోన్యంగా వైవాహిక జీవితం గడపిన తర్వాత గేట్స్‌లో వచ్చిన ఈ మార్పులవల్ల విడాకులు తీసుకున్నానని, ఇప్పుడు తాను ఆ మకిలి నుడి బయటపడి విడిగా ఉంటూ ఎంతో సంతోషంగా ఉన్నానన్నారు. బిబిసి ఆమె మనోగతాన్ని ప్రచురించింది. కాగా, దివంగత బ్రిటన్ రాణి ఎలిజిబెత్–2 రెండో కుమారుడు, ఆమె మూడో సంతానమైన డ్యూక్ ఆండ్రూ జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో గాఢానుబంధం కొనసాగించి అప్రతిష్టపాలై చివరకు సోమవారం రాజప్రాసాద నివాసాన్ని వదలి బయటకు వెళ్ళిపోయారు. నార్‌ఫోల్క్‌లోని సాండ్రియన్‌ఘామ్‌లో ఉన్న ఎస్టేట్‌లోకి తన నివాసాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. ఎప్‌స్టీన్‌కు తన భార్య, కుమార్తెల ఫోటోలను కూడా ఆండ్రూ షేర్ చేశారు. మరోవైపు ఈ కేసులో ఈనెల 26,27 తేదీలలో దర్యాప్తు ప్యానల్ ఎదుట వాంగ్మూలం ఇచ్చేందుకు క్లింటన్ దంపతులు అంగీకారం తెలియజేశారు. ఎప్‌స్టీన్ పత్రాలలో క్లింటన్ పేరు కూడా ఉంది. ఎప్‌స్టీన్ రహస్య పత్రాల్లో బిల్‌క్లింటన్ హాట్‌టబ్‌లో విలాసాల్లో మునిగితేలుతున్న చిత్రాలు తాజాగా బయటపడటంతో ఆయన ప్రతిష్ఠకు భంగం వాటిల్లింది. పైగా ఎప్‌స్టీన్ ప్రైవేటు జెట్స్‌లో 2002, 2003 సంవత్సరాలలో ఆయన నాలుగుసార్లు ప్రయాణాలు చేసినట్లు సాక్ష్యాలు కనిపించాయి. క్లింటన్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఏజెంల్ యురేనా ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెడుతూ క్లింటన్ దంపతులు దర్యాప్తు కమిటీ ఎదుట హాజరవుతారని ధృవీకరించారు. ఎప్‌స్టీన్‌తో వారికి ఎలాంటి సంబంధాలు లేవని వారి ప్రతినిధులు ప్రకటించారు. ఈనెల 26 క్లింటన్, 27న హిల్లరీ క్లింటర్ దర్యాప్తు ప్యానల్ ఎదుట సాక్ష్యం ఇస్తారు. ఐతే వారు ఎలాంటి నేరాలు చేసినట్లు ఈ పత్రాల్లో సాక్ష్యాలు లేవు.

**బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ దుమారం**

లేబర్ పార్టీ నాయకుడు మాండల్సన్ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో సాక్ష్యాధారాలతో దొరికిపోవడంతో బ్రిటన్‌లో ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ పెద్ద ఎత్తున అధికార పార్టీపై విరుచుకుపడుతోంది. మాండల్సన్‌కు ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నాయని, అతడి నుండి ధనం ముట్టిందన్న విషయం ముందుగానే అధికార పార్టీకి తెలిసినప్పటికీ వాస్తవాలను సమాధి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని కన్జర్వేటివ్ పార్టీ నాయకురాలు బాండెనోచ్ ఘాటు విమర్శలు చేస్తున్నారు. అమెరికాలో దౌత్యవేత్తగా ఆయనను నియమించి ఎందుకు అతిపెద్ద బాధ్యతలు అప్పగించారని నిలదీస్తున్నారు. మాండల్సన్ వ్యవహారాన్ని దాచిపెడుతున్నారన్నారు. అతడిపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మరోవైపు లేబర్‌పార్టీ నాయకులు మాండల్సన్‌ను వెనకేసుకొస్తున్నారు. మాండల్సన్ పదే పదే అబద్ధాలు చెప్పారని, దానికి తన బాధ్యత లేదని ప్రధానమంత్రి కీర్‌స్టార్ చెబుతూ ఆత్మరక్షణలో పడ్డారు.



## బ్రెజిల్ బస్సు ప్రమాదంలో 16 మంది మృతి

**సియారా :** ఉత్తర బ్రెజిల్‌లో బస్సు ప్రమాదానికి గురికావడంతో 16 మంది యాత్రికులు మరణించారు. మరో 44 మంది గాయపడ్డారు. మృతుల్లో నలుగురు పిల్లలు ఉన్నారు. వీరిలో చాలామంది పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సియారా రాష్ట్రం నుండి బస్సు తిరిగి వస్తుండగా, సావోజోస్ డీ తపేరా పట్టణం వద్ద బస్సు బ్రేకులు అదుపు తప్పి బోల్తా కొట్టినట్లు చెబుతున్నారు. దీనికి గల పూర్తి అసలైన కారణాలు తెలుసుకోవడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలచివేసిందని అలగోవాస్ గవర్నర్ పాల్ డాంటాన్ విచారం వ్యక్తం చేస్తూ మృతుల గౌరవార్థం మూడు రోజులు రాష్ట్రంలో సంతాప దినాలు ప్రకటించారు. బ్రెజిల్‌లో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నగరాల మధ్య రాకపోకల్లో భద్రత కరువైంది.

# రేపు మస్కట్‌లో అమెరికా–ఇరాన్ చర్చలు



ఇరాన్ డ్రోన్‌ను కూల్చేసిన అమెరికా

**దుబాయ్ :** అమెరికా–ఇరాన్ మధ్య అణు చర్చలకు రంగం సిద్ధమైన తరుణంలో ఇరాన్ డ్రోన్‌ను అమెరికా దళాలు కూల్చివేయడంతో అరేబియా సముద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్‌కు కొన్ని గంటల ప్రయాణదూరంలో అంతర్జాతీయ జలాల్లో అమెరికా శక్తిమంతమైన అబ్రహాంలింకన్ విమాన వాహకనౌకను వారంరోజుల క్రితమే మోహరించింది ఉంచింది. ఇరాన్‌కు చెందిన షాహెద్ –139 డ్రోన్ అబ్రహాం లింకన్‌వైపు దూసుకువచ్చిందని, దీనిని గమనించిన తమ ఎఫ్–35 యుద్ధనౌక దానిని కూల్చివేసిందని అమెరికా ప్రకటిచింది. కొద్ది గంటల్లో చర్చలు ప్రారంభమవుతాయనగా ఈ దాడి ఉద్రిక్తతలను మరింత పెంచినప్పటికీ చర్చల విషయంలో రెండు దేశాలు వెనక్కు తగ్గలేదు. ట్రంప్ యుద్ధాన్ని కోరుకోవడంలేదని అమెరికా వర్గాలు ప్రకటించాయి. ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చిన అణుచర్చలను టర్కీ నగరం ఇస్తాంబుల్‌లో నిర్వహించాలని మొదట భావించారు. కానీ ఈ వేదికను తర్వాత ఒమన్ దేశ రాజధాని మస్కట్‌కు మార్పు చేశారు. ఆంక్షల తొలగింపు, విశ్వాస పునరుద్ధరణ లక్ష్యాలుగా రెండు దేశాలు చర్చల బల్లవద్దకు చేరుతున్నాయి. గత ఏడాదిలోనే ప్రచ్ఛన్నయుద్ధం ముదిరి పాకాన పడింది. జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా, షరతుల ప్రాతిపదికపై అమెరికాతో అణు చర్చల పునరుద్ధరణకు ఇరాన్ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. పరస్పర గౌరవాలతో దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఇరాన్ చర్చలకు సుముఖత వ్యక్తం చేసింది. అమెరికా ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నెర్, ఇరాన్ విదేశీ మంత్రి ఆరాఘ్చి, టర్కీ, ఖతార్, ఈజిప్టు దేశాల సీనియర్ ప్రముఖులు సమావేశంలో పాల్గొంటారు. చర్చలు ఫలించకపోతే చెడు జరిగే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని ట్రంప్ అన్నారు.

# గాజాలో ఇజ్రాయెల్ దాడులు : 20 మంది మృతి



**గాజా :** గాజా వ్యాప్తంగా ఇజ్రాయెల్ బుధవారం దాడులు చేసింది. ఈ దాడుల్లో ఆరుగురు పిల్లలు, ఏడుగురు మహిళలు సహా 20 మంది మరణించినట్లు స్థానిక ఆసుపత్రి వర్గాలు సమాచారం తెలియజేశాయి. గాజాలో సోమవారం ఈజిప్టువైపు వెళ్ళే రఫా క్రాసింగ్ తెరవడానికి ముందుకూడా ఇజ్రాయెల్ భారీస్థాయిలో దాడులు చేసి 15 మందిని హతమార్చింది. ఈ దాడుల కారణంగా బుధవారం ఈజిప్టు బయలుదేరవలసిన రోగులను రఫా ద్వారా వెళ్ళకుండా ఆపేశారు. కాల్పుల విరమణ ఒప్పందం సందర్భంగా నిర్దేశించిన ఎల్లో లైన్‌ను దాటి వెళ్ళారనే ఆరోపణలతో ఇజ్రాయెల్ గడచిన మూడు నెలలుగా దాడులు కొనసాగిస్తూనే ఉంది. గాజా ఉత్తర ప్రాంతంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారని, అందుకే తాము దాడులు చేయాల్సి వచ్చిందని ఇజ్రాయెల్ ఐడిఎఫ్ సైనికులు చెబుతున్నారు. ఈ దాడుల్లో మరణించినవారిలో 13 మందిని అల్‌సైఫా ఆసుపత్రికి తరలించారు. ఇప్పటివరకూ 530 మందిపైగా పాలస్తీనియన్లు గడచిన అక్టోబరు పదో తేదీ నుండి హతులయ్యారు.

ఈజిప్టులోని ఆసుపత్రలలో మంచి వైద్యం తీసుకోవడం కోసం అక్కడికి వెళ్ళేందుకు దాదాపు 20,000 మంది పైగా పాలస్తీనా రోగులు చికిత్సలకోసం ఎదురుచూస్తున్నారు. రఫా క్రాసింగ్ తెరచినప్పటికీ రోజుకు 50 మంది రోగులను మాత్రమే ఈజిప్టుకు చికిత్స నిమిత్తం వెళ్ళేందుకు అనుమతిస్తామని ఇజ్రాయెల్ ప్రభుత్వం షరతులు విధించడంతో అత్యవసర చికిత్సకోసం ఎదురుచూస్తున్నవారు ప్రాణాలను పణంగా పెట్టాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి.

మొదటిరోజు 45 మంది రోగులు, వారి వెంట 90 మంది సహాయకులను ఇజ్రాయెల్ అనుతించింది.

## అమెరికాలో ముగిసిన షట్‌డౌన్

**వాషింగ్టన్ :** అమెరికాలో నాలుగురోజుల పాటు కొనసాగిన పాక్షిక షట్‌డౌన్ ఎట్టకేలకు ముగిసింది. అమెరికా కాంగ్రెస్‌లో ఎట్టకేలకు 217–214 స్వల్ప ఓట్ల తేడాతో ఫండింగ్ ప్యాకేజీ బిల్లును రిపబ్లికన్లు ఆమోదింపజేసుకున్నారు. ఆ తర్వా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 1.2 ట్రిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయింపుల బిల్లును ఆమోదిస్తూ సంతకం చేశారు. సెనేట్‌లో ఒప్పందం కుదరడంతో తాత్కాలికంగా ఈ వివాదానికి తెరపడింది. జనవరి 31న ఈ పాక్షిక షట్‌డౌన్ ప్రారంభమైంది. రిపబ్లికన్ల సారథ్యంలోని సెనేట్‌లో బిల్లు ఒడ్డుకు చేరుకుంది. వలస సమస్య నేపథ్యంలో మిన్నెపోలిస్‌లో ఐసిఇ ఏజెంట్ల చేతుల్లో ఇద్దరు అమాయకులు హతులైన తర్వాత హోంల్యాండ్ సెక్యూరిటీకి ఏడాది అంతటా నిధుల కేటాయింపు ప్రతిపాదనలు ముందుకు రావడంతో సెనేట్‌లో ఫండింగ్‌పై వాగ్వాదం ప్రారంభమైంది.

# చైనా–రష్యా సంబంధాల వృద్ధికి బృహత్ ప్రణాళిక

వీడియో సమావేశంలో జిన్‌పింగ్–పుతిన్ ఉద్ఘాటన



**బీజింగ్ :** చైనాకు రష్యా కీలకమైన ఇంధన భాగస్వామి అని ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఉద్ఘాటించారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో బుధవారం దృశ్యమాధ్యమ విధానంతో సమావేశం సందర్భంగా అనేక అంశాలపై వారిద్దరూ మాట్లాడుకున్నారు. రెండు దేశాలూ ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి బ్రహ్మాండమైన ప్రణాళిక రూపొందించే విషయంపై చర్చించుకున్నట్లు జిన్‌పింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇదే విషయాన్ని నాయకులిద్దరూ ఉద్ఘాటించారు. వ్యూహాత్మక సహకారాన్ని రెండు దేశాలు మరింత లోతుగా పటిష్టం చేసుకోవడానికి చారిత్రక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో ఫ్రాన్స్, కెనడా, ఫిన్లాండ్, బ్రిటన్ తదితర దేశాధిపతులు చైనాలో పర్యటించి వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న పూర్వరంగంలో జిన్‌పింగ్‌తో పుతిన్ దృశ్యమాధ్యమ పద్ధతిలో ఈ కీలక సమావేశం నిర్వహించారు. ఉక్రేన్‌తో యుద్ధం విషయంలో చైనా వైఖరిలో ఎలాంటి మార్పూ లేదన్న విషయాన్ని పునరుద్ఘాటించడంలో భాగంగా ఈ సమావేశం జరిగి ఉండవచ్చునని పిటిఐ పేర్కొంది. రష్యా–ఉక్రేన్ మధ్య యుద్ధం వల్ల యూరప్ దేశాలకు చైనాతో కొన్ని వైరుధ్యాలు ఉన్నాగానీ, వాటిని పక్కనపెట్టి యూరప్ నాయకులు చైనాతో సంబంధాలు పటిష్టం చేసుకునే ప్రయత్నం వేగం పుంజుకున్న తరుణంలో జిన్‌పింగ్‌తో అనేక అంశాలపై పుతిన్ మాట్లాడారు. పాశ్చాత్యదేశాలు అనేక ఆంక్షలు విధించినప్పటికీ కూడా చైనా ప్రభుత్వం రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తోంది. ''మన రెండు దేశాల సార్వభౌమాధికారంభద్రతలకు భరోసా కల్పించేందుకు జరిగే కృషిని ఈ సందర్భంగా మరోసారి ఉద్ఘాటిస్తున్నారు. దీనికి గట్టి మద్దతు ఇస్తున్నాను, మన రెండు దేశాల సాంఘిక, ఆర్థిక సంక్షేమం, మన సొంత వృద్ధిని ముందుకు తీసుకువెళ్ళే మార్గాన్ని ఎంచుకోవడానికి జరిగే కృషికి మద్దతు ఇస్తున్నాను'' అని పుతిన్ ఈ సమావేశంలో అన్నారు. అమెరికాకు సన్నిహితంగా ఉండే అనేక దేశాలు ఈనాడు చైనాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించేందుకు తహ తహలాడుతున్నాయి.

## ఇంధన,వాణిజ్య,కీలక ఖనిజాలపై..
# భారత్–అమెరికా విదేశీమంత్రుల భేటీ

**న్యూయార్క్/వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్,భారత్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ వాణిజ్య ఒప్పందానికి రావడంపై ఇరు దేశాల విదేశీ మంత్రులు ఎస్.జైశంకర్, మార్క్ రుబియో హర్షం ప్రకటించారు. ఇంధనం, వాణిజ్యం,అణుశక్తి,రక్షణరంగాలతోపాటు ఖనిజాలను అన్వేషించడం, వాటిని తవ్వితీయడం వంటి అంశాలపై రెండు దేశాలమధ్యా ద్వైపాక్షిక సహకారం కొనసాగించే విషయంపై వాషింగ్టన్ డి.సిలో బుధవారం జైశంకర్–మార్క్ రుబియో ఇద్దరూ ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. విదేశీకార్యాలయంలో జైశంకర్‌తో రుబియో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. జైశంకర్ ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ పెడుతూ, మంగళవారం మధ్యాహ్నం మార్క్ రుబియోను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది, ఆయనతో విస్తారంగా ద్వైపాక్షిక అజెండా సహకారంపై, అనేక అంశాలపై చర్చలు జరిపాను, వాణిజ్యం, ఇంధనం, అణు,రక్షణ, కీలక ఖనిజాలు,సాంకేతికత వంటి అంశాలపై ఈ చర్చలు విస్తారంగా జరిగాయి,ఇంతకుముందు అంగీకరించిన ప్రకారం ఉమ్మడి ప్రయోజనాలను ఇచ్చిపుచ్చుకుంటాం'' అని పేర్కొన్నారు. అదేవిధంగా అమెరికా విదేశీమంత్రిత్వశాఖ ఉపముఖ్య అధికార ప్రతినిధి టమ్మీ పిగోట్ విడుదల చేసిన ప్రకటన మేరకు రుబియో,జైశంకర్ ఇద్దరూ ట్రంప్–మోదీ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ప్రధానంగా స్వాగతించారు. మద్దతు ఇచ్చారు. రెండు దేశాల ప్రజాస్వామ్య ప్రభుత్వాల ప్రాధాన్యత గురించీ ట్రంప్–మోదీలు ఉద్ఘాటించి చెప్పారు. రెండు దేశాలమధ్య సరికొత్త ఆర్థిక అవకాశాలు తలుపులు తెరుస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా రుబియో–జైశంకర్ కూడా ద్వైపాక్షిక సమావేశంలో విస్తారంగా అనేక అంశాలపై చర్చలు జరిపారు. భారత్,అమెరికా,ఆస్ట్రేలియా,జపాన్‌లతో కూడిన ''క్వాడ్'' గ్రూపు ద్వారా బహు ఉముఖ, ద్వైపాక్షిక సహకారాన్ని రెండు దేశాలు రాబోయేకాలంలో మరింతగా విస్తరించుకుంటాయి. ఇరుదేశాల ఉమ్మడి ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి ఇండో–పసిఫిక్ ప్రాంతం రాబోయేకాలంలో ప్రగతికి కీలకంగా ఉంటుందని అంగీకరించారు. అదే విధంగా మార్కో రుబియో కూడా ఎక్స్ వేదికగా జైశంకర్‌తో సమావేశం గురించి సానుకూల ప్రకటన చేశారు. ఈ పర్యటనలో జైశంకర్ ఇతర శాఖల సీనియర్ మంత్రులను కూడా కలిసి చర్చలు జరిపారు. ట్రంప్ ప్రకటన ప్రకారం భారతదేశంపై విధించిన 25 శాతం అదనపు సుంకాలు 18 శాతానికి తగ్గాయి.

**భారత్ ఇంకెంతో కాలం**
**రష్యా చమురు కొనుగోలు చేయదు**

భారతదేశం ఇంకెంతోకాలం రష్యా చమురు కొనుగోలు చేయదని రష్యా చమురుకే భారత్ కట్టుబడి ఉండదని వైట్‌హౌస్ వ్యాఖ్యానించింది. అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని వైట్‌హౌస్ వర్గాలు బుధవారం ప్రశంసించాయి. భారతదేశం తమ నుండి చమురు కొనుగోళ్ళు నిలిపివేస్తున్నట్లు సమాచారం ఏదీ లేదని, అమెరికాతో ఒప్పందం కుదిరిన విషయం కూడా తమకు చెప్పలేదని రష్యా వర్గాలు ప్రకటించడం, ఒప్పందం కుదిరిందని భారతదేశం ప్రకటించలేదని మరో ప్రకటన రావడం వంటి పరిణామాలమధ్య వైట్‌హౌస్ ఈ కీలక వ్యాఖ్య చేసింది. అమెరికాలోని కీలక రంగాలలో 500 బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులు పెడతామని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంగీకరించారన్న విషయాన్ని వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లెవిట్ బుధవారం పాత్రికేయులవద్ద చెప్పారు. ''మా అధ్యక్షుడు భారత్‌తో మరో ఒప్పందం చేసుకున్నారు. ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ప్రత్యక్ష సంభాషణ చేశారు.



## లక్షలాది ఇళ్లు
(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఫోన్ ట్యాప్‌చేసి భార్యాభర్తలు మాటలు వినడం దారుణం :** గత ప్రభుత్వంలో భార్యాభర్తలు ఫోన్‌లో మాట్లాడుకుంటే ట్యాప్ చేసి విన్నారని, అలా చేయడం దుర్మార్గమని, చివరికి జడ్జిలు, ప్రతిపక్ష నేతలు, సినీతారలను కూడా వదల్లేదని సిఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కెసిఆర్‌కు సిట్ నోటీసులిస్తే జాతిపితకు నోటీసు ఇస్తారా? అని ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మీ జాతికి పిత కావచ్చన్న ఆయన మీ జాతితో ప్రజలకు ఏం పని? అని విమర్శించారు. హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలు మీ జాతి కావచ్చని నిప్పులు చెరిగారు. ఘోర నేరాలు చేస్తే పోలీసులు ముసుగు తొడిగి పట్టుకుని వస్తారని, హరీశ్‌రావు, కెటిఆర్‌లను అలాగే పట్టుకుని రావాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అన్నీ మీ కుటుంబమే తీసుకుంది :** మీకు నోటీసులు ఇస్తే అందరికీ ఇచ్చినట్లయితే ఎర్రవల్లి, జన్వాడ ఫాంహౌస్‌లు మా ప్రజలకు ఇస్తారా? అని రేవంత్ ప్రశ్నించారు. మొయినాబాద్‌లోని హరీశ్‌రావు ఫాంహౌస్‌లో అందరినీ రానిస్తారా?, రూ.వేల కోట్లు కొల్లగొట్టిన దాంట్లో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా? అని పెదవి విరిచారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభలు, మంత్రి పదవులు అన్నీ మీ కుటుంబమే తీసుకుందని బిఆర్ఎస్‌ను నిలదీశారు. తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా?, చివరికి తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసుకున్న శ్రీకాంతాచారి తల్లికి కూడా ఏమీ ఇవ్వలేదని మండిపడ్డారు.

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై నిప్పులు :**
'నక్క జిత్తుల భాస్కర్‌రావు నీ వీపు చింతపండు చేస్తా... నామినేషన్ వేసిన మనోళ్లను వాపసు తీసుకోమని బెదిరిస్తున్నరట...నువ్వు అనుకుంటున్నవ్ భాస్కర్ రావు వీపు చింతపండు అయితది ఈ వేదిక మీద ఉన్నోళ్లు అంతా జానారెడ్డి లెక్క పెద్ద మనసు ఉన్నోళ్లం కాదు... నీ తెలివి తేటలు అన్నీ కట్టి పెట్టు...లేదంటే మళ్లీ ఖమ్మం పోతవ్ బిడ్డ అని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు పైన సిఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అంతకంటే ముందు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడలో భాస్కర్ రావు పెడుతున్న ఇబ్బందుల గురించి వేదిక పైన వివరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. దీని పైన తీవ్రంగా స్పందించిన సిఎం భాస్కర్ రావుకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. సభకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్, వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి,మందుల సామెల్,పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,డిసిసి అధ్యక్షలు పున్న కైలాష్ నేత తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
(మొదటి పేజీ తరువాయి)

భర్తీ చేయడానికి ధర్మాసనం అనుమతించింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి ఎక్కడా న్యాయం జరగడం లేదని, ఇప్పటికే ఎన్నికల సంఘానికి 6 సార్లు లేఖలు రాసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ధర్మాసనం నుం చి న్యాయం జరగాలని మమతాబెనర్జీ కోరారు. విచారణ చివరిలో బెనర్జీ వాదించడానికి అవకాశం కోసం ధర్మాసనానికి తన అధికారాన్ని తెలియజేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అభ్యర్థించారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఓటర్ల జాబితాకు సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఆమె సవాల్ చేశారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తరపున హాజరైన న్యాయవాది దివన్ తన వాదనలు వినిపిస్తూ పశ్చిమబెంగాల్‌లో భారీయెత్తున మ్యాప్ చేయబడని ఓటర్ల గురించి ప్రస్తావించి ఫిబ్రవరి 14న ముగియనున్న తరుణంలో పరిష్కార చర్యలకు ఇక సమయం లేదని, ఈ విషయంలో అత్యున్నత నాయస్థానం స్పందించాలని కోరారు. ఇప్పటివరకూ 1.36 కోట్లమంది ఓటర్లు 'తార్కిక వ్యత్యాసాలలో' ఉన్నదని తేలిన కారణంగా వారికి నోటీసులు జారీచేయబడినట్లు న్యాయవాది దివన్ చెప్పారు. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ఈ సందర్భంగా బెంగాలీ మాండలీకాన్ని ప్రస్తావిస్తూ కొన్నిసార్లు పేర్లు తప్పుగా రాయబడుతున్నాయని చెప్పారు. ఎన్నికల సంఘం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ మాట్లాడుతూ ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌డిఎంల వంటి 80మంది గ్రేడ్2 అధికారుల సేవలను మాత్రమే అందించిందని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కేవలం దిగువ ర్యాంక్ ప్రభుత్వ ఉద్యోగులైన అంగన్‌వాడీ వర్కర్ల మాత్రమే ఈ ప్రక్రియ కోసం ఏర్పాటుచేసిందని రాకేశ్ ద్వివేది అన్నారు. కాగా ఎన్నికల సంఘం ఆరోపణలను మమతా బెనర్జీ తిప్పికొడుతూ ఎన్నికల సంఘం కోరిన ప్రతీదానిని రాష్ట్ర ప్రభుత్వం అందించిందని తెలియజేశారు. పశ్చిమబెంగాల్‌లో 'సర్' ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని, అసౌకర్యానికి గురిచేయకూడదని జనవరి 19న సుప్రీంకోర్టు అనేక ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే.

## దారుణ హత్య
(మొదటి పేజీ తరువాయి)

ఆమె సోదరుడే దారుణంగా హత్య చేశాడు. కుమార్తె మరణాన్ని కల్లార చూసిన తల్లి విలపిస్తున్న దృష్యాలు పలువురిని కలచివేశాయి. చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తోన్న స్వప్నకు తన అన్నతో 10 ఎకరాల భూమికి సంబంధించి వివాదం నడుస్తోంది. గత కొంతకాలంగా ఆ భూమి తనకు ఇవ్వాలంటూ ఆమెను సోదరుడు రాజు బెదిరించాడు. అలాగే రెండుసార్లు తనపై హత్యాయత్నం కూడా చేశాడు. ఈ క్రమంలో తనకు కేటాయించిన భూమిలో స్వప్న సర్వే చేయిస్తుండగా కారులో వచ్చిన కొందరు ఆమెని కిరాతకంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

**రెండు సార్లు చంపేందుకు ప్రయత్నించాడు :** మృతురాలు స్వప్న తల్లి వెంకటమ్మ పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. స్వప్న అన్న రాజు దారుణానికి ఒడిగట్టాడని కన్నీటి పర్యంతమయ్యారు. గత మూడేళ్లుగా స్వప్నను చంపాలని రాజు పథకం పన్నాడని, ఇప్పటికే రెండు సార్లు చంపేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు. భూమి సర్వే చేసిన తర్వాత తిరిగి వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు తన కుమార్తెపై దాడి చేశారని తెలిపారు. కర్రలతో కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారని వాపోయింది. నిందితుడు రాజుని కఠినంగా శిక్షించాలని ఆమె కోరారు.

**నిందితున్ని కఠినంగా శిక్షించాలి :** స్వప్న హత్యపై చేవెళ్ల కోర్టు న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి విధులను బహిష్కరించి మొయినాబాద్ పిఎస్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ విషయంలో స్వప్న కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితున్ని కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.

**పథకం ప్రకారమే స్వప్నను రాజు హత్య చేశాడు :** న్యాయవాది స్వప్న హత్య కేసులో ఆమె సోదరుడు రాజుతో పాటు అతని డ్రైవర్ వీరేశ్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు చేవెళ్ల డిసిపి యోగేశ్ గౌతమ్ తెలిపారు. హత్య కేసులో మిగతా నిందితుల కోసం గాలిస్తున్నట్టు వెల్లడించారు. భూ వివాదమే ఈ హత్యకు ప్రధాన కారణమన్న ఆయన పథకం ప్రకారమే స్వప్నను రాజు హత్య చేశాడని యోగేశ్ గౌతమ్ పేర్కొన్నారు.

## మోదీ తప్పించుకున్నారు
(మొదటి పేజీ తరువాయి)

ఏమి జరిగిందో నరవణే పూర్తి వివరాలను రాశారని ఆయన చెప్పారు. అయితే ఈ ఆత్మకథను లోక్‌సభలో ఉటకించకూడదని తనకు చెబుతున్నారని రాహుల్ పేరొన్నారు. 'మోదీ చెప్పిన ప్రధాన విషయం ఏమంటే... 'ఏది సరైనదని భావిస్తారో అది చేయండి'. ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాజ్‌నాథ్ సింగ్‌కు ఫోన్ చేసి, 'చైనీస్ ట్యాంకులు కైలాష్ రిడ్జ్‌పైకి వచ్చాయి, మనం ఏమి చేయాలి?' అని అడిగారు. రాజ్‌నాథ్ సింగ్ మొదట అతనికి సమాధానం ఇవ్వలేదు. అతను (నరవణే) ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ (అజిత్ దోవల్) రాజ్‌నాథ్ సింగ్ జీని అడిగారు, కానీ సమాధానం రాలేదు' అని రాహుల్ ఆ 'ఆత్మకథ'ను ఉటంకిస్తూ అన్నారు. 'అతను (నరవణే) మళ్ళీ రాజ్‌నాథ్ సింగ్ జీకి ఫోన్ చేయగా, ఆయన 'నేను పైవారిని అడుగుతాను' అని అన్నారు. 'చైనీస్ దళాలు వస్తే, మమ్మల్ని అడగకుండా వారిపై కాల్పులు జరపవద్దు' అని పైనుండి ఒక స్థిరమైన ఆదేశం ఉంది. నరవణే జీ, మన సైన్యం ఆ ట్యాంకులపై కాల్పులు జరపాలనుకున్నారు, ఎందుకంటే అవి మన భూభాగంలోకి ప్రవేశించాయి'అని ఆయన అన్నారు. 'నరేంద్ర మోదీ 'ఏది సరైనదని భావిస్తారో అది చేయండి' అనే సందేశం ఇచ్చారు. అంటే ఆయన బాధ్యత నుండి తప్పించుకున్నారు. ఆయన ఆర్మీ చీఫ్‌తో మీకు నచ్చింది చేయండి, ఇది నా వల్ల కాదు అని చెప్పారు' అని గాంధీ ఆ ఆత్మకథను ఉటంకిస్తూ అన్నారు. ఈ నేపథ్యంలో తాను ఒంటరిగా ఉన్నట్లు భావించానని, మొత్తం వ్యవస్థ తనను వదిలేసిందని ఆర్మీ చీఫ్ రాశారని మాజీ కాంగ్రెస్ అధినేత వెల్లడించారు. పార్లమెంట్‌లో ఈ విషయం చెప్పేందుకు ప్రయత్నిస్తుంటే వారు భయపడుతున్నారని విమర్శించారు. 'ఈ రోజు లోక్‌సభకు రావడానికి ప్రధానికి ధైర్యం ఉంటుందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ ఆయన వస్తే, నేను ఆయనకు ఈ పుస్తకాన్ని ఇవ్వబోతున్నాను' అని ఆయన అన్నారు. ఈ పుస్తకం ఏ విదేశీ రచయితది కాదని, దేశ మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిందని రాహుల్ స్పష్టం చేశారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే క్యాబినెట్ మంత్రుల ఆదేశానుసారం ఈ పుస్తకం ఉనికిలో లేకుండా పోయిందని మండిపడ్డారు. 'మన సరిహద్దుల్లోకి చైనా సైన్యం ప్రవేశించినప్పుడు, అటువంటి క్లిష్ట సమయంలో ఆర్మీ చీఫ్‌ను వేచి ఉండేలా చేశారని ఈ పుస్తకంలో స్పష్టంగా పేర్కొనబడింది. నిర్ణయం తీసుకునే సమయం వచ్చినప్పుడు, ప్రధానమంత్రి కేవలం 'మీకు ఏది సరైనదనిపిస్తే అది చేయండి' అని తప్పించుకున్నారని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. మరో మాటలో చెప్పాలంటే, దేశ భద్రతకు సంబంధించిన అత్యంత తీవ్రమైన సంక్షోభ సమయంలో మోదీ జీ రాజకీయ బాధ్యత నుండి తప్పించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం ప్రశ్నలు అడుగుతుంటే, ప్రభుత్వం ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పారిపోతోందన్నారు.

**చర్చకు భయం ఎందుకు? : ప్రియాంక**

పార్లమెంట్ సమావేశాల వేళ అధికార పక్షం తీరుపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాల సమయంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. ప్రభుత్వం భయపడుతుంది కాబట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని సభలో మాట్లాడనివ్వడం లేదన్నారు. పార్లమెంటు అనేది ప్రజాస్వామ్య దేవాలయమని, అక్కడ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తే అభ్యంతరం ఏంటని ఆమె ప్రశ్నించారు. పార్లమెంట్ ప్రాంగణంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎంపిల సస్పెన్షన్ గురించి కూడా ప్రియాంక ప్రస్తావించారు. 'కొత్తగా ఏం జరిగింది? ఈ విధంగా జరగడం ప్రతి సమావేశంలోనూ మీరు చూస్తున్నారు. ఈ సమస్య కేవలం ప్రతిపక్ష నాయకులను మాట్లాడనివ్వకపోడం మాత్రమే కాదు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి సంబంధించిన ప్రాథమిక సమస్య. పార్లమెంట్ ఒక దేవాలయం. ఇక్కడ ఎవరైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరచవచ్చు' అని ప్రియాంక పేర్కొన్నారు. మరోవైపు, మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకం గురించి కూడా ఆమె మాట్లాడారు. అందులో జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించిన కీలక అంశాలు ఉన్నాయని ఆరోపించారు. 'నాకు తెలిసినంత వరకు ఆ పుస్తకంలో, చైనా దళాలు మన దేశంపై దాడి చేసినప్పుడు మన అగ్రనాయకత్వం ఎలా స్పందించిందో తెలియజెప్పే అంశాలు అందులో ఉన్నాయి' అని ప్రియాంక పేర్కొన్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి కూడా ప్రియాంక ప్రశ్నలను లెవనెత్తారు. ఈ విషయం గురించి పార్లమెంట్‌లో కాకుండా మరెక్కడ ప్రస్తావించాలని ప్రియాంక ప్రశ్నించారు. ఈ విషయంపై రాహుల్ గాంధీని సమర్థిస్తూ ఆమె ప్రియాంక మాట్లాడారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో మాట్లాడకుండా ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.

## కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలను

# అడ్డుకోవడం ఎవరితరం కాదు

**సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించండి**
**ఆరునూరైనా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతా**
**కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొందరు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పాతికేళ్లుగా పాల్వంచలో స్థానిక ఎన్నికలు లేకుండా చేశారు. కార్పొరేషన్ చేసుకున్న తర్వాత కూడా ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికలను ఆపడం ఎవరి తరం కాదని, ఈ ఎన్నికల వాతావరణంతో పాల్వంచకు పండుగొచ్చినట్లుగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఆయన పాల్వంచ పరిధిలోని 35, 39, 42, 46, 47 డివిజన్లతో పాటు 02,08,09,41డివిజన్లలో విస్తృత ప్రచారం చేశారు. తొలుత 42వ డివిజన్‌లో టిడిపి అభ్యర్థి గుత్తా వెంకట కృష్ణారావు ఎన్నికల కార్యాలయం, 46, 47 డివిజన్ల సిపిఐ అభ్యర్థులు గుర్రం వెంకటేశ్వర్లు, మహ్మద్ జిలానీ బేగంలతో కలిసి పాత పాల్వంచ సెంటర్‌లో ఎన్నికల కార్యాలయాన్ని కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టడంతో పాటు మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ఎంతో కాలం తర్వాత పాల్వంచ ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని, సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు వచ్చిన ప్రజలను చూస్తుంటే సమ్మక్క సారలమ్మ జాతరను తలపిస్తోందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని, కానీ కార్పొరేషన్ ఎన్నికలను అడ్డుకోవడం ఎవరితరం కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాటిచ్చిన ప్రకారం కొత్తగూడెం కార్పొరేషన్ తీసుకొచ్చానని, ఈ కార్పొరేషన్ ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి శరవేగంగా సాగనుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటి వరకు కోట్లాది రూపాయల నిధులను తీసుకొచ్చి మౌలిక సదుపాయల కల్పనకు పూనుకున్నామని, మారుమూల ప్రాంతాల్లో సహా డ్రైనేజీలు, సిసి రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే అత్యున్నత విద్యాలయం ఎర్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, 800 మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుకు పూనుకున్నామని, తద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. అంతే కాకుండా రూ.500 కోట్లతో పాల్వంచ మీదుగా రెండు బైపాస్ రోడ్లు త్వరలో వేయబోతున్నట్లు చెప్పారు. కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల ఎన్నికల గుర్తు కంకి కొడవలి అని, అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారి గెలుపుతోనే ఈ ప్రాంతాభివృద్ధి పరుగులు పెట్టనుందన్నారు. పేదలకు అండగా ఉండేది ఎర్రజెండానే అని చెప్పారు. ఈ ఎన్నికల్లో కొందరు డబ్బులు వెదజల్లి వ్యవస్థను చిన్నాభిన్నం చేసేందుకు చూస్తున్నారని, ప్రలోబాలకు గురిచేసిందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని, దీనిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 45వ డివిజన్ ప్రచారంలో భాగంగా గొల్లగూడెంలోని ఆయిల్ మిల్లులో సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఈ డివిజన్‌లో సౌమ్యుడైన అభ్యర్థి గౌతమి కృష్ణ(శివారమకృష్ణ)ని పోటీకి పెట్టామని, ఈ డివిజన్ ప్రజలంతా ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రాంతాలు, కూలాలు, మతాల పేరుతో వైషమ్యాలు సృష్టించేందుకు కొందరు కుట్రలు మొదలేసారని, వారి ఉచ్చులో పడకుండా సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన విద్యావంతుడు గౌతమి కృష్ణను గెలిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం 39వ వార్డు అభ్యర్థి మహ్మద్ అస్లామ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. తొలుత అంబేద్కర్ సెంటర్‌లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథంతో కలిసి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం సబ్ స్టేషన్ రోడ్, చాకలి బజార్, టీచర్స్ కాలనీ, గాంధీ నగర్ తదితర కాలనీల్లో ప్రచారం సాగించారు. పాల్వంచలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పసుపు, ఎర్రజెండాలు రెపరెపలాడాయి. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు ఆయా డివిజన్ల అభ్యర్థుల గెలుపుకోసం కదలివచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, వైఎస్ గిరి, శనగారపు శ్రీనివాసరావు, వైవి వెంకట రామయ్య, పెద్ద వెంకట రామయ్య, మన్యం వెంకన్న, అన్నారపు వెంకటేశ్వర్లు, గౌస్, రెహమాన్, ఖరీమ్, మస్తాన్, అల్లి వెంకటేశ్వర్లు, సర్వయ్య, ఆదినారాయణ, కోరే కృష్ణ, టిడిపి నాయకులు కాపా కృష్ణ మోహన్, కళ్యాణం లక్ష్మీపతి, రత్నాకర్, నల్లమల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని భాషల చిత్ర పరిశ్రమలకు

# కేంద్రంగా హైదరాబాద్

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా అన్ని భాషాల చిత్ర పరిశ్రమలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చే దిశగా ప్రభుత్వం బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం సచివాలయంలో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యుల సమావేశంతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం మాట్లాడుతూ మార్చి 19వ తేదీ ఉగాది పండగ రోజున గద్దర్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుందన్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ ప్రారంభమవుతుందని వెల్లడించారు. ముంబాయి, కోల్‌కత్తా, చెన్నై వంటి పట్టణాల్లో చిత్ర పరిశ్రమ విస్తరణకు అంతగా అవకాశాలు లేవని, హైదరాబాద్ పూర్తి సానుకులంగా ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిత్ర పరిశ్రమహైదరాబాద్ కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభించడంతో పాటు సినీ ప్రపంచ మార్కెట్ కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని తెలిపారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో పూర్తిగానిర్లక్ష్యం చేసిందని, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించింది అని వివరించారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని తెలిపారు. అందుకే వారి పేరు మీద గత ఏడాది నుండి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత లే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత ఏడాది జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సిఎం గుర్తు చేశారు. ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్ర త్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకా శం ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అదే రీతిలో పెద్ద ఎత్తున గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఐ అండ్ పిఆర్ శాఖలకు పూర్తి స్వాతంత్రం, అవసరమైన సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఐ అండ్ పిఆర్ కమిషనర్ ప్రియాంక, ఎఫ్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబుతో పాటు సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి, కె.ఎస్. రామారావు, రోజా రమణి, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## అమెరికాతో మోదీ వాణిజ్య ఒప్పందం హానికరం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అమెరికా దేశంతో మోదీ ప్రభుత్వం తాజాగా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం దేశ ప్రయోజనాలకు హానికరమని, ఇది దేశానికి తీవ్ర నష్టమని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా వ్యవసాయోత్పత్తులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలనే ఒప్పందం దేశంలోని చిన్న పరిశ్రమలకు వ్యవసాయ, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులకు మరణశాసనమని విమర్శించారు. అదానీ పైన అమెరికాలో నమోదు చేసిన కేసును రద్దు చేసుకునేందుకు ట్రంప్‌కు మోదీ లొంగిపోయాయి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.

# అర్హత లేకున్నా కాంట్రాక్టులు


**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ఆరోపణ**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కె.ఎల్.ఎస్.ఆర్ అనే కంపెనీకి సిఎం రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయాలను దోచిపెట్టారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు. ఈ కంపెనీని వెంటనే బ్లాక్ లిస్ట్‌లో పెట్టి, ఆ కంపెనీ దక్కించుకున్న కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ కె ఎల్ ఎస్ ఆర్ ఆర్థిక అవకతవకలు, బినామీ కార్యకలాపాలు, అర్హత లేకుండా కాంట్రాక్టులు సాధించిందని, ఈ కంపెనీ వ్యవహారాలపైన సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి వారం రోజుల క్రితమే నోటీసులను జారీ చేసిందని, మరో వైపు సిబిఐ, ఇడి, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్ ఏజెన్సీలతో విచారణ చేయించాలని కేంద్రానికి సూచించిందన్నారు. బినామీ కంపెనీకి నోటీసుల అంశాన్ని దాచి పెట్టడానికే సిఎం రేవంత్ రెడ్డి 'సిట్' పేరుతో దావోస్ నుంచి డ్రామాలను నడిపించారని ఆరోపించారు. కె.ఎల్.ఎస్.ఆర్ అనే కంపెనీ 23 జూలై, 2023న ఎ.ఎస్.ఎం.ఇ.టి (ఎఎస్ఎంఇటి) అనే కంపెనీ మధ్య గొడవ జరిగిందని, వారిద్దరూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారని, ఆ తర్వాత కేసు నడుస్తున్నదని కెటిఆర్ తెలిపారు. కె.ఎల్.ఎస్.ఆర్ కంపెనీకి సిఎం రేవంత్ రెడ్డి హయాంలో అమృత్ స్కీమ్, జల్ జీవన్ మిషన్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ సాగునీటి ప్రాజెక్ట్ పనులు, రహదారుల పనులు అన్నీ కలిపి సుమారు రూ6 వేల కోట్ల విలువ చేసే ప్రాజెక్టులు వచ్చాయని ఆరోపించారు. 2023 నుంచే దివాళా తీసిన కంపెనీకి 202426 సంవత్సరాల్లో ఏ విధంగా తెలంగాణ ప్రభుత్వం కాంట్రాక్టులను అప్పగించిందని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి విచారణ జరిపించేలా కేంద్రంపైన ఒత్తిడి తీసుకురావాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల అకాల మృతి బాధాకరం

**తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**
**జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అక్షరమే ఆయుధంగా క్షేత్రస్థాయిలో పని చేసే జర్నలిస్టులు అకాల మృతి చెందడం బాధాకరమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చి, వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ, అకాడమి ప్రచురించిన చిరుపుస్తకాలు (మోనోగ్రాఫ్స్) ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఉదయం హైదరాబాద్ నాంపల్లిలోని అకాడమి ఆడిటోరియంలో జరిగింది. కార్యక్రమానికి అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ మరణించిన జర్నలిస్టుల కోసం ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు మంజూరు చేయడంతోపాటు ఐదేళ్ల పాటు పెన్షన్ సదుపాయం కల్పించడం, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఎంతగానో తోడ్పడుతుందన్నారు. పాత్రికేయ రంగంలో అనేక ఏళ్లు సేవలందించిన ప్రముఖ జర్నలిస్టుల జీవిత విశేషాలు తెలిపే చిరు పుస్తకాలను (మోనోగ్రాఫ్స్) ఆవిష్కరించడం రానున్న తరాలకు స్పూర్తిదాయకమన్నారు. నేటి సమాజంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఎన్ని మార్పులు వచ్చినా తాను మాత్రం పత్రికలు చదివితినే సంతృప్తి చేందుతానని గుత్తా సుఖేందర్ రెడ్డి చెప్పారు. డాక్టర్ కె.కేశవరావు మాట్లాడుతూ ప్రముఖుల చరిత్ర తెలిపే పుస్తకం చదవడం సులభమని, కానీ అదే చరిత్రను మోనోగ్రాఫ్‌గా అందించడం అంత సులభం కాదని, అది అక్షర రూపం దాల్చడంలో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజానికి అద్దం పట్టేది వార్త అయితే, ఆ వార్త వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసిన జర్నలిస్ట్ భవిష్యత్తు తరాలకు దారి చూపిన వారవుతారన్నారు. సోషల్ మీడియాను కంట్రోల్ చేయడం ఎవరి తరం కాదని, కానీ దీనిపై జర్నలిస్టులందరూ ఎకతాటిపైకి వచ్చి చర్చించడం లేదా వర్క్ షాప్‌లు నిర్వహించి కొంత మార్పునకు నాంది పలకాలన్నారు. అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం, ప్రమాదానికి గురైన జర్నలిస్టులకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు చెప్పారు. ప్రముఖ పాత్రికేయులైన అబిద్ అలీఖాన్, డి.సీతారామ్, బేతనబొట్ల నాగేశ్వర రావు, పొత్తూరి వెంకటేశ్వరరావు, ఎం.ఎస్.ఆచార్య, ఎ.బి.కె. ప్రసాద్, జి.ఎస్.వరదాచారి, సి.రాఘవాచారి, వి.హనుమంతరావు, ఆది రాజు వెంకటేశ్వరరావులపై మీడియా అకాడమి ప్రచురించిన 10 చిరు పుస్తకాలను (మోనోగ్రాఫ్స్) ఆవిష్కరణ చేసుకున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



## విద్యార్థుల కుల సమాచార సేకరణ

**బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** విద్యార్థుల కుల సమాచార సేకరణ ద్వారా బిసి విద్యార్థుల్లో ఏ కులానికి, ఏ వర్గానికి చెందినవారు విద్యకు దూరంగా ఉంటున్నారో గుర్తించి, వారిని ప్రోత్సహించే అవకాశం కలుగుతుందని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ అన్నారు. బిసి కమిషన్ కార్యాలయంలో బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఇ. నవీన్ నికోలస్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, కాళోజి నారాయణరావు యూనివర్సిటి ఆఫ్ హెల్త్ సైన్సెస్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. నాగార్జున రెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ కష్ణ ఆదిత్య, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, మెంబర్ సెక్రెటరి బాల మాయా దేవి పాల్గొని, రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సమాచారాన్ని కులాల వారిగా సేకరించే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా జి.నిరంజన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల డేటా సేకరించడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నందున, ఈ విషయం యొక్క ప్రాధాన్యతను గుర్తించి, సమాచారం సేకరించి, కమిషన్‌కు అందజేయాలని కోరారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తూ వెంటనే విద్యార్థుల కుల సమాచారం సేకరించే కార్యక్రమానికి స్వీకారం చుడతామని, ఈ సంవత్సరం మార్చి లోపల వివరాలు అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం నుండే అడ్మిషన్స్‌లోనూ, రాబోయే విద్యా సంవత్సరం నుండి జరిగే ప్రవేశ పరీక్షలలోనూ కుల సంబంధిత సమాచారాన్ని కూడా సేకరించబోతున్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, ప్రత్యేక అధికారి కుమారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ జి. లక్ష్మినారాయణతో పాటు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

**ప్రజాపక్షం/ములుగు :** సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతలు సన్నిధిలో భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మొదటగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం, ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతున్న తరుణంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి, పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.

**తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ**







తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మఖ్దూం మొహియొద్దీన్ జయంతి సందర్భంగా హైదరాబాద్, హిమాయత్‌నగర్ మఖ్దూంభవన్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు చాడా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి. నరసింహ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఛాయాదేవి బుధవారం పూల మాల వేసి నివాళి అర్పించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటేశ్, మారుపాక అనిల్ కుమార్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, శ్రీకాంత్, నరేష్,శ్రీమాన్,అనిల్, ఆరుట్ల రాజ్ కుమార్, కుమార స్వామి, బోయ శ్రీరాములు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## 60 వందే భారత్ స్లీపర్ రైళ్ల తయారీకి ప్రణాళిక

**లోక్‌సభలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటన**



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలో సురక్షిత, సౌకర్యవంతమైన రైలు ప్రయాణానికి కొత్త ప్రమాణాలు నెలకొల్పే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 260 వందే భారత్ స్లీపర్ ట్రైన్‌సెట్ల తయారీకి ప్రణాళిక రూపొందించినట్లు కేంద్ర రైల్వే, సమాచారప్రసార, ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు.వందే భారత్ స్లీపర్ రైళ్ల తయారీ ప్రక్రియను దశలవారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదట ప్రోటోటైప్ అభివృద్ధి, అనంతరం విస్తృత పరీక్షలు, ట్రయల్స్, తదుపరి సిరీస్ ఉత్పత్తి చేపడతామన్నారు. ఈ కార్యక్రమాన్ని బిఇఎంఎల్, ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్), చెన్నైతో పాటు సాంకేతిక భాగస్వాముల సహకారంతో అమలు చేస్తున్నట్లు చెప్పారు.ప్రయాణికుల డిమాండ్ ఆపరేషనల్ సిద్ధత ఆధారంగా వందే భారత్ స్లీపర్ రైళ్లను దశలవారీగా రెగ్యులర్ ప్రయాణికుల సేవల్లోకి ప్రవేశపెడతామని మంత్రి స్పష్టం చేశారు.అత్యాధునిక భద్రతా, సౌకర్యాల ప్రత్యేకతలు వందే భారత్ స్లీపర్ రైళ్లలో ప్రయాణికుల భద్రత, సౌకర్యాల కోసం అత్యాధునిక సాంకేతికతను వినియోగించినట్లు తెలిపారు.

GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ :: డివిజన్-30, జిహెచ్ఎంసి.
NIT No.66/E.E.30/GHMC/2025-26 తేదీ: 04-02-2026
**పని పేరు:** జిహెచ్ఎంసి, కెజెడ్, డివిజన్-30లో వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు. **అంచనా విలువ:** రూ.46.20లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం:** బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 05.02.2026న ఉ.11.00గం.ల నుండి మరియు బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 12.02.2026న ఉ.11.00గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-30, జిహెచ్ఎంసి. 5వ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-30, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 14967-PP/CL/ADVT/1/2025-26 Date: 04-02-2026

# మెట్రో 2వ దశ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

### వీక్షించిన హైకోర్టు ధర్మాసనం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ వరకు జరిగే రెండో దశ మెట్రో రైలు పనుల్లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు చేపట్టిన పనులపై హైకోర్టు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను బుధవారం వీక్షించింది. అలైన్‌మెంట్‌కు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను వీక్షించింది. ఆ తర్వాత రెండో దశ మెట్రో రైలు పనులపై రిపోర్టు ఇవ్వాలని మెట్రో రైలు ఎండీని ఆదేశించింది. రెండవ దశ లోని 7 కిలోమీటర్ల దూరంలోని ఉన్న పురాతన కట్టడాలపై మెట్రో రైలు నిర్మాణ పనుల ప్రభావంపై రిపోర్టులో వివరించాలంది. హైదరాబాద్ ఎంజీ బీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు చేపట్టిన మెట్రో రెండో దశ పనుల గురించి తెలియజేయాలంది. ఇప్పటికే వారసత్వ పరిరక్షణ కమిటీ ఏర్పాటు జరిగి ఉంటే ఆ కమిటీ చేసిన పనులపై కూడా తెలియజేయాలంది. విచారణను మార్చి 3కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఏకే సింగ్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ఆదేశించింది. మెట్రో 2వ దశ నిర్మాణం చేస్తే వారసత్వ కట్టడాలకు నష్టం వాటిల్లుతుందంటూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ మహమ్మద్ రహీంఖాన్ వేసిన పిటిషన్ల విచారణ సందర్భంగా గతంలో ధర్మాసనం ఆదేశాల మేరకు మెట్రో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ఏర్పాటు చేశారు.

# మరో ఎమ్మెల్యేకు క్లీన్ చిట్

### డాక్టర్ సంజయ్ కుమార్ పార్టీ మారారనేందుకు సరైన ఆధారాలు లేవని స్పష్టం చేసిన స్పీకర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగించిన బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎల పార్టీ ఫిరాయింపు కేసులో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరో ఎంఎల్‌ఎకు క్లీన్ చిట్ ఇచ్చారు. జగిత్యాల ఎంఎల్‌ఎ డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పార్టీ మారినట్లుగా బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ జి.జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన స్పీకర్ డాక్టర్ సంజయ్ కుమార్ పార్టీ మారారనేందుకు సరైన ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చారు. ఇదిలా ఉండగా ఎంఎల్‌ఎలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఈ నెల 19వ తేదీకి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు. మొత్తం 10 మంది ఎంఎల్‌ఎలపై పార్టీ ఫిరాయింపుల పిటిషన్లు దాఖలు కాగా ఇప్పటివరకూ ఎంఎల్‌ఎలు తెల్లం వెంకట్రావు (భద్రాచలం), పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ), సంజయ్ కుమార్ (జగిత్యాల), కాలె యాదయ్య (చేవెళ్ల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల్), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి) లతో కలిపి 8 మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. మరో ఇద్దరు ఎంఎల్‌ఎలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

**బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాను : డాక్టర్ సంజయ్ కుమార్**

పార్టీ ఫిరాయింపు కేసులో తనకు క్లీన్ చిట్ రావడంపై ఎంఎల్‌ఎ డాక్టర్ సంజయ్ కుమార్ స్పందిస్తూ తాను బిఆర్‌ఎస్ పార్టీ నుంచే ఎంఎల్‌ఎగా పోటీ చేసి గెలిచానని, ఇప్పటికీ ఆ పార్టీ ఎంఎల్‌ఎగానే ఉన్నానని స్పష్టం చేశారు. ఎంఎల్‌ఎగా తాను అందుకుంటున్న గౌరవ వేతనంలో రూ.5 వేలు బిఆర్‌ఎస్ పార్టీకే వెళ్తున్నాయన్నారు. అసెంబ్లీలో బిఆర్‌ఎస్ బిల్లులు ప్రవేశపెట్టి విప్ జారీ చేస్తే ఆ పార్టీ ఎంఎల్‌ఎగానే మద్దతు ఇస్తానన్నారు.



# ఏప్రిల్ లేదా మేలో కవిత పార్టీ?

### రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం

### ‘జాగృతి అధ్యయన కమిటీ’లతో కవిత వరుస సమావేశాలు ప్రారంభం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రక్రియను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వేగవంతం చేశారు. ఏప్రిల్ లేదా మే మాసం వరకు రాజకీయ పార్టీని ప్రకటించే దిశగా కార్యా చరణను మొదలు పెట్టినట్లు జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే తెలంగాణ ‘జాగృతి అధ్యయన’ కమిటీలతో బుధవారం నుంచి సమావేశాలను ప్రారంభించింది. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీల పనితీరు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ఆయా రంగాల వారిగా సమస్యలు, ఇలా పలు అంశాలపై కవిత చర్చించనున్నారు. వివిధ అంశాలు, ఆయా రంగాల వారిగా ఇది వరకే ఆమె 50 అధ్యయన కమిటీలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆ కమిటీ లు పలు అంశాలపై అధ్యయనం చేసి ఆ నివేదికలను కూడా కవితకు సమర్పించాయి. ప్రస్తుతం ఆయా కమిటీలతో సమావేశాలను ప్రారంభించారు. ఇందులో రాజకీయ పార్టీ ఏర్పాటు ప్రధాన అంశంగా ఉండనుంది . ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష బిఆర్‌ఎస్ కంటే కూడా జాగృతినే పలు సమస్యలపైన స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పర్యటిస్తుందని జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కూడా జాగృతి తరపున పలువురు అభ్యర్థులు బరిలో నిలిచారు. తాజాగా రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ‘సింహం’ గుర్తుపైన జాగృతి తరపున కొందరు పోటీలో ఉన్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ లాంటి కార్పొరేషన్ ఎన్నికల నాటికి రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి, సొంత పార్టీ గుర్తుపైన పోటీ చేయాలని కవిత యోచిస్తున్నట్టు సమాచారం. దీనికి సంబంధించిన ప్రక్రియను ఆమె మరింత వేగవంతం చేశారు.

**‘తెలంగాణ, సామాజిక, జాగృతి’ వచ్చేలా రాజకీయ పార్టీ ..?**

రాజకీయ పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ఇప్పటికే కవిత ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. ‘తెలంగాణ, జాగృతి, సామాజిక,’ అనే మూడు పేర్లు వచ్చే విధంగా మూడు నుంచి నాలుగు రాజకీయ పార్టీల పేర్లతో ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకోగా, ఇందులో ఒకటి, లేదా రెండు పేర్లపైన ఒక స్పష్టత వచ్చినట్టు జాగృతిలో ప్రచారం జరుగుతోంది.

# రెండేళ్లుగా రైతుల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి చర్యలు

### డాక్టర్ జి. చిన్నారెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో మునిగిందని, తద్వారా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయాన్ని పార్లమెంటు వేదికగా ‘సిచువేషన్ అసెస్‌మెంట్ సర్వే 2018–19’ ను కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాగూర్ వెల్లడించారని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఒక్కొక్క రైతు కుటుంబంపై తలసరి అప్పు ఒక లక్ష 53 వేల 113 ఉందని, నెల వారి రైతు కుటుంబం ఆదాయం జాతీయ సగటు రూ.10,218 కంటే తెలంగాణ రైతు కుటుంబం తలసరి ఆదాయం రూ 9,403 మాత్రమే ఉన్నదని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెండేళ్లుగా వ్యవసాయ రంగానికి, రైతుల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి అనేక చర్యలు చేపట్టారన్నారు. రెండేళ్ల కాలంలో రైతుల సంక్షేమంపైన సిఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారన్నారు. రాష్ట్రంలో రైతు కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొని ఆదాయం పొందేందుకు కూరగాయల సాగు,డైరీ ఫామ్, కోళ్లు, గొర్రెల పెంపకం, ఆయిల్ ఫామ్, సెరికల్చర్, పప్పు దినుసులు వంటి ప్రత్యామ్నాయ పంటల మార్గాలను అనుసరించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ప్రోత్సహించాలని, ఈ మేరకు ప్రణాళిక బద్ధంగా కార్యాచరణను రూపొందించి అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో 91శాతం మంది రైతులు అప్పుల ఊబిలో ఉండడం ఆందోళన కలిగించే విషయమన్నారు. రాష్ట్రంలో 95 శాతం మంది సన్న,చిన్నకారు మధ్యతర రైతులు ఉన్నారని, సరైన ఆదాయం లేక పంటలు గిట్టుబాటుగాక, పండక అప్పుల పాలై రైతులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

### అనర్హత పిటిషన్లను వరుసగా కొట్టివేయడం

# రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫిరాయింపు ఎమ్మెల్యేలపైన అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేయడం రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు అని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నప్పటికీ ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని కెటిఆర్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును, ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎంఎల్‌ఎలపైన రాజ్యాంగబద్ధంగా చర్యలు తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆయన అన్నారు. పట్టపగలే పది మంది బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు పార్టీ ఫిరాయించినప్పటికీ ఒక్కరిపైన కూడా చర్యలు తీసుకోకుండా సిఎం నడిపిస్తున్న వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కెటిఆర్ తెలిపారు.

# బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం

### మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాహుల్ గాంధీ నాయకత్వంలో బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరి 4 ఎస్‌సి వర్గీకరణ, బిసి కుల గణనకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకొని ఆమోదించుకోవడంతో పాటు ఆయా వర్గాలకు న్యాయం జరగాలని నిర్ణయం తీసుకున్న రోజు అని వివరించారు. కావున ఈరోజును తెలంగాణ ప్రభుత్వం సోషల్ జస్టిస్ డే గా నిర్వహిస్తుందనీ, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కోర్టుల వల్ల కొన్ని నిర్ణయాల అమలు ఆగి ఉండవచ్చని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఆయా వర్గాల హక్కులను అందరం కలిసి సాధించుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# వికలాంగుల నుంచి దరఖాస్తులు

### ఉచిత బ్యాటరీ ట్రై సైకిల్, ల్యాప్ టాప్‌లు, బ్యాటరీ వీల్ చైర్లు, ట్యాబ్‌లు, 5జి స్మార్ట్ ఫోన్లు పంపిణీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు తెలంగాణ వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్, ల్యాప్ టాప్ లు, బ్యాటరీ వీల్ చైర్లు, ట్యాబ్‌లు, 5జి స్మార్ట్ ఫోన్లు ఉచితంగా అందించనుంది. ఇందుకు సంబంధించి ఒబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 10 తేదీ వరకు దరాఖాస్తు చేసుకోవాలని కోరింది. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్నా అవకాశం రాని వారు కుడా ఇప్పుడు మళ్లీ అప్లై చేసుకోవచ్చాని వెల్లడించింది.బ్యాటరీ వీల్ చైర్‌కు సంబంధించి మస్కూలరీ డిస్ట్రోఫీ కలిగిన వ్యక్తులు 40 శాతం వైక ల్యం, శారీరక వికలాంగులు అయితే 80శాతం అంతకంటే ఎక్కువ ఉన్నవారు 12 ఏళ్లనుండి 55 ఏళ్ల వయస్సు గల వ్యక్తులు అర్హులని తెలిపారు. మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్ చదువుతో నిమిత్తం లేకుండా చదువుకొని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చాని వెల్లడించింది. హైబ్రిడ్ వీల్ చైర్, అటాచ్మెంట్ వీల్ చైర్‌కు సంబంధించి ఇంటర్మీడియట్ పై చదువుకున్న 40 శాతం, అంతకంటే ఎక్కువ కలిగిన వైకల్యం కలిగిన 18 నుంచి 55 సంవత్సరాల వయసు కలిగినశారీరక వికలాంగులు దరఖాస్తు చేసుకోవాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలని వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. ల్యాప్‌ట్యాప్‌లను సంబంధించి శారీరక వైఖల్యం , వినికిడి లోపం, దృష్టి లోపం 40 శాతం వైకల్యం కలిగి పిజి దానికి సమానమైన కోర్సులు చదువుతున్న అర్హులని వెల్లడించారు. ట్యాబ్‌కు సంబంధించి వినికిడి లోపం, దృష్టి లోపం ఉండి ఇంటర్మీడియట్ కోర్సు చదువుతున్న వ్యక్తులు అర్హులన్నారు. 5జి స్మార్ట్ ఫోన్లుకు గాను పదవ తరగతికి సమాధానం చదువుపూర్తి చేసి ఉన్న కానీ చదువుతున్న వ్యక్తులు, రెండు సంవత్సరాలు వ్యవధి వరకు ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి 16 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు దరఖాస్తుకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు చైర్మన్ కార్యాలయం ఇం ఛార్జీ రజిని సెల్ నంబర్ 9959583502 ద్వారా ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం 6గంటల వరకు సంప్రదించవచ్చాని సూచించారు.

# 6న ‘పరీక్షా పే చర్చా–2026’

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కార్యక్రమం ‘పరీక్షా పే చర్చా 2026’ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా సంస్థలు ఈ లైవ్ ప్రసారాన్ని వీక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాఠశాల విద్యాశాఖ పిలుపునిచ్చింది. ఈ నెల6న ఉదయం10 గంటలకు న్యూఢిల్లీ నుంచి ప్రత్యేక్ష ప్రసారం కానున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని పరీక్షలు, పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అవసరమైన సూచనలు, ఒత్తిడిని అధిగమించే మార్గాలపై సలహాలు సూచనలు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమాన్ని యూట్యూబ్, ఫేస్‌బుక్ లైవ్, దూరదర్శన్, పిఎం ఈవిద్య టీవీ, రేడియో ఛానల్లతో పాటు నెట్‌ఫ్లిక్స్, జియో హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియో వంటి ఓటిటి వేదికలద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరూ వీక్షించేందుకు పాఠశాలల్లో ప్రత్యేక స్క్రీన్స్ ఏర్పాట్లు చేయాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది.

# మహిళా డ్రైవర్లకు చారుసిన్హా భరోసా

### వివిసి మోటర్స్‌తో ఎంఒయు కుదుర్చుకున్న డబ్ల్యూఎస్‌డబ్ల్యూ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంపొందించడంతో పాటు రవాణా రంగంలో వారి భాగస్వామ్యాన్ని పెంచే దిశగా తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం (డబ్ల్యూఎస్‌డబ్ల్యూ) మరో ముందడుగు వేసింది. మహిళల నేతృత్వంలో పర్యావరణన రహిత రవాణా ఉపాధి మార్గాలను ప్రోత్సహించేందుకు ప్రముఖ వాహన డీలర్‌షిప్ సంస్థ ‘వివిసి మోటార్స్’తో బుధవారం డబ్ల్యూఎస్‌డబ్ల్యూ అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకుంది. మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ అధికారిక భాగస్వామి అయిన వివిసి మోటార్స్ సహకారంతో నగరంలో ‘మహిళా ఆధారిత ఎలక్ట్రిక్ మొబిలిటీ’ పైలట్ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ మేరకు మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి చారుసిన్హా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇరు విభాగాల ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఈ వినూత్న పథకం ద్వారా హైదరాబాద్ పరిధిలోని నాలుగు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో సుమారు 500 మంది మహిళలను ఎంపిక చేసి, వారిని ఎలక్ట్రిక్ ఆటో డ్రైవర్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏడాది పాటు సాగే ఈ పైలట్ ప్రాజెక్టు ద్వారా మహిళలకు స్వయం ఉపాధి లభించడమే కాకుండా, బహిరంగ ప్రదేశాల్లో వారి ఉనికి పెరగడం వల్ల ప్రయాణికులకు మరింత సురక్షితమైన రవాణా వాతావరణం ఏర్పడుతుందని అడిషనల్ డిజిపి చారుసిన్హా వెల్లడించారు. ఈ ఒప్పందంలో భాగంగా మహిళా భద్రతా విభాగం క్షేత్రస్థాయిలో మహిళా డ్రైవర్ల సమీకరణ, సంస్థాగత సమన్వయ బాధ్యతలను పర్యవేక్షిస్తుండగా, ఎంపికైన మహిళలకు వీవీసీ మోటార్స్ సంస్థ వాహనాల లభ్యతను కల్పిస్తుంది. మహిళా సాధికారత, సుస్థిర రవాణా వ్యవస్థల పట్ల తమకున్న నిబద్ధతకు ఈ భాగస్వామ్యం నిదర్శనమని, ఇది నగర రవాణా ముఖచిత్రాన్ని మార్చడమే కాకుండా మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందని భరోసా సొసైటీ మెంబర్ సెక్రటరీ, మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి చారు సిన్హా ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# సైబర్ నేరగాళ్ల వేధింపులకు యువకుడి బలి

### అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

**ప్రజాపక్షం/హైదరాబాద్:** న్యూడ్ ఫోటో మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేయడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. రాంనగర్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ కుమార్ (36) ఈ దుర్ఘటనకు బలయ్యాడు. గుర్తుతెలియని సైబర్ నేరగాళ్లు ప్రేమ్ కుమార్ ఫోటోలను మార్ఫింగ్ చేసి న్యూడ చిత్రాలుగా తయారు చేసి అతనికి పంపినట్లు సమాచారం. వెంటనే రూ.3 వేల రూపాయలు చెల్లించకపోతే అతని కుటుంబ సభ్యుల న్యూడ్ ఫోటోలు, వీడియోలు పంపిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన బాధితుడి భార్య, కుటుంబ సభ్యులు అతనికి ధైర్యం చెబుతూ, డబ్బులు చెల్లిస్తే మోసగాళ్ల డిమాండ్లు మరింత పెరుగుతాయని, భయపడకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అయినప్పటికీ, నిరంతర బెదిరింపులు, పరువు పోతుందనే భయంతో తీవ్ర మనస్తాపానికి లోనైన ప్రేమ్ కుమార్ బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల కోసం దర్యాప్తు చేపట్టారు. సైబర్ నేరగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అప్రమత్తత అవసరం సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేస్తే భయపడాల్సిన అవసరం లేదని పోలీసులు సూచిస్తున్నారు. ఒక్కసారి డబ్బులు చెల్లిస్తే సమస్య తీరదని, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.

# పుతిన్‌తో మాట్లాడిన కొద్ది గంటలకే...

### ట్రంప్‌తో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఫోన్ భేటీ - అరుదైన కీలక ఖనిజాల అంశం గురించేనా?

**బీజింగ్:** చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ బుధవారంరాత్రి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఫోన్‌చేసి మాట్లాడారు.రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో దృశ్యమాధ్యమ విధానంలో సంభాషణల అనంతరం కొద్ది గంటలకే ట్రంప్‌తో జిన్‌పింగ్ ఫోన్ సంభాషణ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత ఏడాది నవంబరునెలలో ఫోన్‌లో నాయకులు ఇద్దరూ సంభాషణ చేసిన తర్వాత మళ్ళీ మాట్లాడుకోవడం ఇదే. రెండు అగ్రదేశాలకు చెందిన అధ్యక్షులు (ట్రంప్–పుతిన్) ఇద్దరూ మరో అగ్రదేశ నాయకుడు జిన్‌పింగ్‌తో ఒకేరోజు ఫోన్ సంభాషణ చేయడం ఇదే ప్రథమం. ఆకస్మికంగా సంభవించిన ఈ పరిణామం అత్యంత అరుదైనది. ఐతే అమెరికాలో నిర్ణీత ప్రకారం గురువారం ఉదయం 50 దేశాలతో అత్యంత కీలకమైన సదస్సు ఒకటి జరగబోతోంది. దీనికి ముందుగానే జిన్‌పింగ్ ట్రంప్‌తో సంభాషించడం వాణిజ్య వ్యవహారంగా భావించాలి. వాషింగ్టన్‌లో జరిగే ఈ సదస్సులో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఒక బృహత్తర ప్రణాళిక ఆవిష్కరించబోతున్నారు. అరుదైన, కీలకమైన సాంకేతిక పరిజ్ఞానానికి అవసరమైన ఖనిజ వనరులను ప్రపంచదేశాలకు సరఫరా చేయడంలో చైనాదే ఈనాటి వరకూ అగ్రాధిపత్యం. ప్రపంచానికి సరఫరా అయ్యే 70 శాతం అరుదైన,కీలక ఖనిజాల సరఫరాలో చైనాదే పాత్ర ముఖ్యమైనది. దాదాపు 90 శాతం ఈ వనరుల శుద్ధి ప్రక్రియ చైనాలోనే జరుగుతుంది. ఈ ఆధిపత్యాన్ని దెబ్బతీయడం కోసం అమెరికా కొద్ది రోజులుగా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. గత ఏడాది ఆరంభంలో చైనాపై అమెరికా టారిఫ్‌లు భారీగా పెంచినప్పుడు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సమయంలో అరుదైన ఖనిజాలను సరఫరా చేయడంపై చైనా ఆంక్షలు విధించింది. దేశీయ ప్రయోజనాల రీత్యా ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికాకు చైనా స్పష్టం చేసింది. అంతరిక్షం, ఆటోమొబైల్స్ పరికరాల తయారీ, ఎలక్ట్రానిక్స్, పవన విద్యుత్ పరికరాలు, రక్షణ పరికరాల తయారీ, అత్యంత ఆధునిక సాంకేతిక పరికాల తయారీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, జెట్ ఇంజన్ల తయారీ,సెల్‌ఫోన్‌ల తయారీ, ఇతర అవసరాల నిమిత్తం ఉపయోగించే ఖనిజాల కొరత రాకుండా ఉండటంకోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా గురువారం సదస్సులో 12 బిలియన్ డాలర్ల విలువైన ఒక వ్యూహాత్మక రిజర్వును సృష్టించే ప్రణాళిక ఆవిష్కృతం కానున్నది. భాగస్వామ్య దేశాలతో ఈ సదస్సులో అమెరికా కొనుగోళ్ళ ఒప్పందాలు చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో ట్రంప్‌కు జిన్‌పింగ్ ఫోన్ కాల్ చేయడం అత్యంత ప్రాముఖ్యతగల అంశంగా భావిస్తున్నారు. అదేవిధంగా ఒక కొత్త ఒప్పందంలో చైనా కూడా చేరాలని ట్రంప్ కోరుకుంటున్నారు. చైనా దీనిని చైనా తిరస్కరించింది. రష్యా, అమెరికా దేశాలవద్ద కుప్పలుగా పేరుకుపోయినట్టు తమ దేశం వద్ద అంత భారీస్థాయిలో అణ్వాయుధాలు ఏమీ లేవని చెబుతూ ఈ కొత్త ఒప్పందంలో చేరేందుకు చైనా తిరస్కరించింది. మరోవైపు అబుధాబిలో రెండో విడత ఉక్రేన్–అమెరికా–రష్యా మధ్య త్రైపాక్షిక చర్చలు ప్రారంభమైన తర్వాత పుతిన్,జిన్‌పింగ్ మధ్య సంభాషణ జరిగింది.వారిమధ్య అంతర్జాతీయ అంశాలపైన, ఇరుదేశాలమధ్య వ్యూహాత్మక సహకారాభివృద్ధి గురించి సంభాషణ జరిగింది. రెండు దేశాలమధ్య భవిష్యత్ సహకారాభివృద్ధికి ఒక మెగా ప్రణాళిక గురించి పుతిన్ ప్రస్తావించారు. అంతర్జాతీయంగా కూడా చైనా,రష్యాలు ఐక్యరాజ్యసమితి విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాయి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.
PUB/1868
నం: C/E-Auctions Catalogue/SC/2025-26. తేదీ: 02.02.2026
భారత రాష్ట్రపతి తరపున, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, కమర్షియల్ ఎర్నింగ్ మరియు NFR (నాన్-ఫేర్ రెవెన్యూ) కాంట్రాక్టుల కోసం ఇ-వేలాన్ని ఆహ్వానిస్తున్నారు. దీని ప్రకారం, SC డివిజన్ ఈ క్రింది వర్గాల కోసం ఇ-వేలాన్ని నిర్వహించింది, వీటి వివరాలు https://www.ireps.gov.in వెబ్‌సైట్‌లో తెలియజేయబడ్డాయి.
క్రమ సంఖ్య: 1 వర్గం: PAY AND USE కేటలాగ్ నెం.: PnU-ACW H-26 వేలం ప్రారంభ తేదీ & సమయం: 04-ఫిబ్రవరి-26 13:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): MABD, RDM, SC వేలం వివరాలు: మహబూబాబాద్, రామగుండం మరియు సికింద్రాబాద్ ప్లాట్‌ఫారమ్-10 స్టేషన్లలోని ఏసీ వెయిటింగ్ హాల్ కోసం ప్రత్యేక కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 2 వర్గం: MISC-STATIC కేటలాగ్ నెం.: MSS-Mix-2026-2 వేలం ప్రారంభ తేదీ & సమయం: 04-ఫిబ్రవరి-26 15:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): HFZ, KZJ, JET, BDCR వేలం వివరాలు: 1. హఫీజ్‌పేట రైల్వే స్టేషన్‌లో ఎలక్ట్రికల్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ కోసం కాంట్రాక్టు. 2. కాజీపేట, జేమ్స్ స్ట్రీట్ మరియు భద్రాచలం రోడ్ స్టేషన్లలో ఫుడ్ ట్రక్కులు / జ్యూస్ బార్‌తో పాటు చాట్ స్టాల్ ఏర్పాటు మరియు నిర్వహణ కోసం కాంట్రాక్టు.
క్రమ సంఖ్య: 3 వర్గం: ప్రకటనలు కేటలాగ్ నెం.: Advt-Mix -26-3 వేలం ప్రారంభ తేదీ & సమయం: 04-ఫిబ్రవరి-26 15:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): 12759/60 & 17319/20, KZJ, MABD, YADD, RDM, BPA, SKZR, JMKT, CHZ వేలం వివరాలు: 1. రైలు నెం. 12759/60 & 17319/17320 యొక్క వెలుపలి భాగంలో వినైల్ ర్యాపింగ్ కోసం కాంట్రాక్ట్, 2. కాజీపేట రైల్వే స్టేషన్ యొక్క సర్క్యులేటింగ్ ఏరియాలో డిజిటల్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం కాంట్రాక్ట్, 3. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో అవుట్ ఆఫ్ హోమ్ (OOH) [స్టాటిక్ హోర్డింగ్, డిజిటల్ LED బోర్డులు, వాల్ పెయింటింగ్ మొదలైనవి] ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం కాంట్రాక్ట్, 4. యాదాద్రి రైల్వే స్టేషన్‌లో యూనిపోల్ ఏర్పాటు కోసం కాంట్రాక్ట్, 5. రామగుండం, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ మరియు జమ్మికుంట రైల్వే స్టేషన్ల సర్క్యులేటింగ్ ఏరియాలో స్టాటిక్ హోర్డింగ్‌ల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం కాంట్రాక్ట్, 6. చర్లపల్లి రైల్వే టెర్మినల్ లోపల స్టాటిక్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల ప్రదర్శన కోసం కాంట్రాక్ట్.
క్రమ సంఖ్య: 4 వర్గం: ప్రకటనలు కేటలాగ్ నెం.: ADVT-BMT-HTCY-3 వేలం ప్రారంభ తేదీ & సమయం: 05-ఫిబ్రవరి-26 14:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): BMT, HTCY వేలం వివరాలు: బేగంపేట్ మరియు హైటెక్ సిటీ రైల్వే స్టేషన్లలో యూనిపోల్ / బైపోల్ ద్వారా ప్రకటనల ప్రదర్శన కోసం ప్రత్యేక కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 5 వర్గం: MISC-STATIC కేటలాగ్ నెం.: MSS-MIX-26-3 వేలం ప్రారంభ తేదీ & సమయం: 05-ఫిబ్రవరి-26 15:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): SC, WL, CHZ, BIDR, BMT వేలం వివరాలు: 1. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో హెల్త్ కియోస్క్‌ల ఏర్పాటు, నిర్వహణ మరియు ఆపరేషన్, 2. వరంగల్ రైల్వే స్టేషన్‌లో మొబైల్ స్టోర్ మరియు యాక్సెసరీల ఏర్పాటు మరియు ఆపరేషన్ కోసం కాంట్రాక్ట్, 3. చర్లపల్లి, బీదర్ మరియు బేగంపేట్ రైల్వే స్టేషన్లలో ఫుడ్ ట్రక్కులు / జ్యూస్ బార్‌తో కూడిన చాట్ స్టాల్ ఏర్పాటు మరియు నిర్వహణ కోసం ప్రత్యేక కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 6 వర్గం: MISC-STATIC కేటలాగ్ నెం.: SC-packing-26-2 వేలం ప్రారంభ తేదీ & సమయం: 06-ఫిబ్రవరి-26 13:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): SC, CHZ వేలం వివరాలు: సికింద్రాబాద్ మరియు చర్లపల్లి రైల్వే స్టేషన్లలోని పార్శిల్ కార్యాలయంలో ద్విచక్ర వాహనాలు మరియు ఇతర పార్శిళ్ల ప్యాకింగ్ మరియు ఇతర అనుబంధ పనులు.
క్రమ సంఖ్య: 7 వర్గం: MISC-STATIC కేటలాగ్ నెం.: MSS-GZ-26-2 వేలం ప్రారంభ తేదీ & సమయం: 09-ఫిబ్రవరి-26 13:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): BPA, KZJ వేలం వివరాలు: కాజీపేట రైల్వే స్టేషన్ మరియు బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లోని పాత రైల్వే క్వార్టర్స్ వద్ద అందుబాటులో ఉన్న ప్రదేశంలో ఫన్‌జోన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 8 వర్గం: చెల్లించి ఉపయోగించుకునేవి కేటలాగ్ నెం.: PnU-SC-Toi-26-3 వేలం ప్రారంభ తేదీ & సమయం: 09-ఫిబ్రవరి-26 14:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): ZN, LTRR, SC, BDCR వేలం వివరాలు: జనగాం, లాతూర్ రోడ్, భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ మరియు సికింద్రాబాద్ స్టేషన్ సర్క్యులేటింగ్ ఏరియా PF-1 వైపు గేట్-2 A వద్ద ప్రత్యేక చెల్లించి ఉపయోగించుకునే మరుగుదొడ్ల కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 9 వర్గం: MPS కేటలాగ్ నెం.: SC-MPS-MUL-0526 వేలం ప్రారంభ తేదీ & సమయం: 11-ఫిబ్రవరి-26 14:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): KZJ, BPA, MDR వేలం వివరాలు: కాజీపేట, బెల్లంపల్లి మరియు మధిర స్టేషన్లలో ప్రత్యేక బహుళ ప్రయోజన స్టాల్స్ కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 10 వర్గం: పార్కింగ్ కేటలాగ్ నెం.: SC-PARK-RT-0325 వేలం ప్రారంభ తేదీ & సమయం: 11-ఫిబ్రవరి-26 14:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): HTCY, BTNR వేలం వివరాలు: హైటెక్ సిటీ మరియు భరత్‌నగర్ స్టేషన్లలో ప్రత్యేక రేడియో టాక్సీ కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 11 వర్గం: పార్కింగ్ కేటలాగ్ నెం.: SC-PARKING-0426 వేలం ప్రారంభ తేదీ & సమయం: 12-ఫిబ్రవరి-26 14:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): UDGR, BHLK, RDM, PRLI వేలం వివరాలు: ఉద్గీర్, భాల్కి, రామగుండం మరియు పర్లి రైల్వే స్టేషన్లలో ప్రత్యేక పార్కింగ్ కాంట్రాక్టులు.
క్రమ సంఖ్య: 12 వర్గం: ప్రకటనలు కేటలాగ్ నెం.: ప్రకటన-m వేలం ప్రారంభ తేదీ & సమయం: 16-ఫిబ్రవరి-26 13:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): 12723/24, 12791/92, 12704/03, 12757/58, CHZ, SC, MCI, RDM BPA, SKZR, JMKT, ZB, BIDR, BHLK వేలం వివరాలు: 1. 12723/24 (తెలంగాణ ఎక్స్‌ప్రెస్ HYB-NDLS), 12791-92 (దానాపూర్ ఎక్స్‌ప్రెస్ SC-DNR), 12704/03 (SC-HWH ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్) రైళ్ల ప్రయాణికుల కోసం ఇన్ఫోటైన్‌మెంట్ బుక్లెట్ల పంపిణీకి కాంట్రాక్ట్. 2. రైలు నెం. 12791/92 సికింద్రాబాద్ దానాపూర్ ఎక్స్‌ప్రెస్‌లో (పూర్తి ముఖభాగం) వినైల్ ర్యాపింగ్ ప్రకటనల కోసం కాంట్రాక్ట్. 3. రైలు నెం. 12757/58: సికింద్రాబాద్ SKZR - సికింద్రాబాద్ రైలు కోచ్‌ల పక్కల వినైల్ ర్యాపింగ్ ద్వారా ప్రకటనలు. 4. రైలు నెం. 12721 హైదరాబాద్-హజ్రత్ నిజాముద్దీన్ ఎక్స్‌ప్రెస్‌లో వినైల్ ర్యాపింగ్ ప్రకటనల కోసం కాంట్రాక్ట్. 5. రైలు నెం. 12723/24 తెలంగాణ ఎక్స్‌ప్రెస్ కోసం రైలు బాహ్య భాగానికి (పూర్తి ముఖభాగం) వినైల్ ర్యాపింగ్ కోసం కాంట్రాక్ట్. 6. చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో టీవీ స్క్రీన్లు, యూనిపోల్స్ మరియు హోర్డింగ్‌లతో సహా స్టాటిక్/డిజిటల్ మీడియా ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం కాంట్రాక్ట్. 7. సికింద్రాబాద్ స్టేషన్‌లో డిజిటల్ ప్రకటనలతో కూడిన మొబైల్ ఛార్జింగ్ కియోస్క్ ఏర్పాటు, నిర్వహణ మరియు పర్యవేక్షణ. 8. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో డిజిటల్ కాంట్రాక్ట్. 9. మంచిర్యాల రైల్వే స్టేషన్ లోపల డిజిటల్ కాంట్రాక్ట్. 10. చర్లపల్లి రైల్వే స్టేషన్ లోపల డిజిటల్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం కాంట్రాక్ట్. 11. రామగుండం, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ మరియు జమ్మికుంట రైల్వే స్టేషన్ల లోపల స్టాటిక్ బోర్డుల ద్వారా వాణిజ్య ప్రకటనల కోసం కాంట్రాక్ట్. 12. క్లస్టర్-IX (జహీరాబాద్ (ZB), బీదర్ (BIDR) మరియు భాల్కి (BHLK) రైల్వే స్టేషన్లలో స్టాటిక్ మీడియా ద్వారా వాణిజ్య ప్రకటనల ప్రదర్శన కోసం కాంట్రాక్ట్.
క్రమ సంఖ్య: 13 వర్గం: MISC-STATIC కేటలాగ్ నెం.: MSS-Mixs-26-3 వేలం ప్రారంభ తేదీ & సమయం: 16-ఫిబ్రవరి-26 15:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): BDHU, NDMH, CHZ, JET, SC, NLRD వేలం వివరాలు: 1. భూదేవినగర్, నేరేడ్‌మెట్, చర్లపల్లి మరియు జేమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్లలో బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి మరియు నిర్వహించడానికి వ్యక్తిగత కాంట్రాక్టులు. 2. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 10 వైపున ఉన్న VP సైడింగ్‌లో పార్సెల్ స్కానర్‌ను ఏర్పాటు, నిర్వహణ మరియు పర్యవేక్షణ కోసం కాంట్రాక్ట్. 3. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్‌లో ఫుడ్ ట్రక్కులు/జ్యూస్ బార్‌ను చాట్ స్టాల్‌తో పాటు ఏర్పాటు చేయడానికి మరియు నిర్వహించడానికి కాంట్రాక్ట్.
క్రమ సంఖ్య: 14 వర్గం: Pay & Use కేటలాగ్ నెం.: PnU-SCD-MCI-Toi వేలం ప్రారంభ తేదీ & సమయం: 17-ఫిబ్రవరి-26 14:00 సంబంధిత స్టేషన్(లు)/రైలు(లు): MCI వేలం వివరాలు: మంచిర్యాల రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ 1 వద్ద చెల్లించి ఉపయోగించుకునే మరుగుదొడ్లు.
ఆసక్తి గల పార్టీలు మరియు కాంట్రాక్టర్లు ఈ విషయాన్ని గమనించి, ఇ-వేలం నోటీసు గురించిన వివరణాత్మక సమాచారం కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను చూడగలరు. విచారణలు / వివరణల కోసం, దయచేసి క్రింద సంతకం చేసిన వారి కార్యాలయాన్ని సంప్రదించండి.
A2367
సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్/సికింద్రాబాద్.



# మిత్ర ద్రోహి.. దేశ ద్రోహి..

పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ, బిజెపి ఎంపి మధ్య వాగ్వాదం..

**న్యూఢిల్లీ :** బుధవారం పార్లమెంట్ వెలుపల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఒకప్పటి తన సహచరుడు, ప్రస్తుతం బిజెపి ఎంపి అయిన రవ్‌నీత్ సింగ్ బిట్టూను 'మిత్ర ద్రోహి'గా రాహుల్ గాంధీ అభివర్ణించారు. దానికి కౌంటర్‌గా రాహుల్‌ను బిట్టూ 'దేశద్రోహి'గా అభివర్ణించారు. పార్లమెంట్ వెలుపల ద్వారం దగ్గర ఈ ఇద్దరూ ఎదురుపడినపుడు వాతావరణం వేడెక్కింది. కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా కాంగ్రెస్ ఎంపిలు బుధవారం ఉదయం పార్లమెంట్ వెలుపల నిరసన తెలియజేశారు. అదే సమయంలో రవ్‌నీత్ సింగ్ బిట్టూ అక్కడకు వచ్చారు. కాంగ్రెస్ ఎంపిలతో కలిసి ఉన్న రాహుల్ గాంధీ, రవ్‌నీత్‌ను చూసి.. 'ఇదుగో.. ఒక ద్రోహి ఇటువైపు వచ్చారు. అతడి మొహం చూడండి' అని ఎద్దేవా చేశారు. అనంతరం బిట్టూకు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి చేయి ముందుకు చాచి.. 'హలో బ్రదర్.. మిత్ర ద్రోహి. కంగారు పడకు.. నువ్వు మళ్లీ కాంగ్రెస్‌లోకి తిరిగి వస్తావు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కరచాలనం చేయడానికి చేయి ముందుకు చాచినప్పటికీ రవ్‌నీత్ సింగ్ బిట్టూ తిరస్కరించారు. రాహుల్ గాంధీని దేశ ద్రోహిగా బిట్టూ అభివర్ణించారు. 'ఏదో యుద్ధంలో గెలిచినట్టుగా వచ్చి ఇక్కడ కూర్చున్నారు' అంటూ బిట్టూ ముందుకు వెళ్లిపోయారు. ఆ క్రమంలో రాహుల్ గాంధీ, రవ్‌నీత్ బిట్టూ మధ్య కొద్ది సెకెన్ల పాటు మాటల యుద్ధం జరిగింది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను వీడిన రవ్‌నీత్ బిజెపిలో చేరారు. అప్పట్నుంచి రాహుల్, రవ్‌నీత్ మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది.

# అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం

## లోక్‌సభలో కొనసాగిన వాయిదాల పర్వం

బడ్జెట్‌పై రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి మోదీ ప్రసంగానికి ముందే సభ నేటికి వాయిదా



**న్యూఢిల్లీ :** విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారానికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం బడ్జెట్‌పై రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. కాగా, పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. బడ్జెట్‌పై రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో బుధవారం సైతం సభ పలుమార్లు వాయిదా పడింది. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చి జరగాలంటూ విపక్ష పార్టీల సభ్యులు పట్టుబట్టారు. అదే విధంగా ఆర్మీ మాజీ చీఫ్ నరవణే విడుదలకానీ 'ఆత్మకథ' పుస్తకంలోని అంశాలను వారు లేవనెత్తారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. దాంతో మధ్యాహ్నం 12.00 గంటలకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. విపక్ష సభ్యులంతా పార్లమెంట్ మెట్ల మీదకు చేరుకుని.. ప్లకార్డులు పట్టుకుని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి సమావేశమైన వెంటనే, 2020లో చైనాతో ప్రతిష్టంభన అంశంపై ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ స్థానాల నుంచి లేచి నిలబడ్డారు. సభ్యుల నినాదాల మధ్యే స్పీకర్ బిర్లా పార్లమెంటరీ పత్రాలను ఉంచడానికి అనుమతించారు. తరువాత, వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ భారతదేశం–అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రకటన చేశారు. కాంగ్రెస్ సభ్యులు మాజీ ఆర్మీ చీఫ్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కూడిన బ్యానర్లు, పోస్టర్‌లను తీసుకువచ్చారు. రాహుల్ గాంధీ సభలో ఒక పుస్తకాన్ని ఎత్తిచూపుతూ కనిపించారు. నినాదాల నేపథ్యంలో స్పీకర్ సభ్యులను సభ గౌరవాన్ని కాపాడుకోవాలని కోరారు. బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శించినందుకు ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్ష సభ్యులు పట్టు విడవకపోవడంతో, స్పీకర్ కార్యకలాపాలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అంతకు ముందు, ప్రశ్నోత్తరాల సమయంలో కూడా సభ ఇలాంటి నిరసనలను చూసింది. నిరసనల మధ్య, సభ్యులను ప్రశ్నలు అడగడానికి అనుమతించాలని, ప్రతి ఒక్కరూ సభా కార్యకలాపాలను గౌరవించాలని, అలాగే సభలో మర్యాదను పాటించాలని బిర్లా అన్నారు. సుమారు ఐదు నిమిషాల పాటు సాగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్న, దాని అనుబంధ ప్రశ్నలను స్వీకరించారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి సమావేశమైనప్పుడు, టిడిపి ఎంపి హరీష్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై తన ప్రసంగాన్ని తిరిగి ప్రారంభించారు. బాలయోగి తర్వాత, స్పీకర్ స్థానంలో ఉన్న కృష్ణ ప్రసాద్ టెన్నేటి, దూబేను మాట్లాడమని సూచించారు. రాహుల్ గాంధీ ప్రచురించని పుస్తకం గురించి మాట్లాడాలని కోరుకుంటున్నప్పటికీ, గాంధీ కుటుంబాన్ని బహిర్గతం చేయడానికి తాను వరుస పుస్తకాలను తీసుకువచ్చానని దూబే అన్నారు. గాంధీ కుటుంబంలోని వివిధ సభ్యుల గురించి దూబే పుస్తకాలు, వారు చెప్పిన విషయాలను చదువుతూనే ఉన్నారు. స్పీకర్ ఇప్పటికే అలాంటి వ్యాఖ్యలను అనుమతించనందున దీనిని అనుమతించలేనని టెన్నేటి అన్నారు. అటువంటి వ్యాఖ్యలు చేయకూడదని టెన్నేటి నియమం 349ని ఉదహరించారు. ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా నిరసన వ్యక్తం చేయడం, దూబే పట్టు వదలకపోవడంతో టెన్నేటి సభను సాయంత్రం 5 గంటల వరకు వాయిదా వేశారు. సభ వాయిదా పడిన తర్వాత, గాంధీ కుటుంబానికి వ్యతిరేకంగా దూబే మాట్లాడటానికి అనుమతించాలనే స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఎంపిలు స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. పార్లమెంట్ భవనం వెలుపల, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడటానికి అనుమతించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపిలు ప్రదర్శన నిర్వహించారు.

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..
# ఇద్దరు జైషే ఉగ్రవాదుల హతం..




**జమ్ము:** జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో బుధవారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో పాక్‌కు చెందిన ఇద్దరు జైషే మమ్మద్ ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వీరిలో ఒకరిని ఈ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా చురుకుగా పనిచేస్తున్న 'జైషే' టాప్ కమాండర్ అవు మావియాగా, మరొకరిని జబ్బర్ అనే ఉగ్రవాదిగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు. 'కియా' పేరుతో భద్రతా బలగాలు ఈ ఆపరేషన్ చేపట్టారు. అధికారుల సమాచారం ప్రకారం, జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించిన సమాచారం అందడంతో భద్రతా దళాలు, సిఆర్‌పిఎఫ్ బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. మిలిటెంట్లు కాల్పులు జరుపుతూ అక్కడి నుంచి పారిపోయారు. నిఘా డ్రోన్ వారిని ఒక గుహలో దాక్కున్నట్టు గుర్తించడంతో భద్రతా బలగాలు చుట్టుముట్టి కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. గుహ మొదట్లో ఒక ఉగ్రవాది, గుహలోపల మరొక ఉగ్రవాది మృతదేహాలను గుర్తించినట్టు అధికారులు తెలిపారు. వారి నుంచి ఒక ఎం4 కార్బైన్, ఒక ఎకె47 రైఫిల్, మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

# బొగ్గు రవాణాతో పర్యావరణ సమస్యలు

కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపి కావ్య



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లాలో బొగ్గు రవాణా వల్ల కలిగే పర్యావరణ, ప్రజారోగ్య సమస్యలపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బొగ్గు రవాణా, దానికి అనుబంధ లాజిస్టిక్స్ కారణంగా రహదారి, రైలు మార్గాల్లో కాలుష్యం పెరుగుతోందా? వరంగల్ జిల్లాపై దాని ప్రభావం ఏ మేరకు ఉందో అధ్యయనం చేశారా? దుమ్ము కాలుష్యం తగ్గించేందుకు, ప్రజల భద్రత కోసం ఎలాంటి చర్యలు చేపడుతున్నారో వివరాలు ఇవ్వాలని ఎంపీ డా.కడియం కావ్య ,కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్‌కు సమీపంలో ఉన్న బొగ్గు గనులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 4 వేల టన్నుల బొగ్గును భూపాలపల్లి గనుల నుంచి ఉప్పల్ రైల్వే సైడింగ్‌కు రహదారి మార్గంలో టార్పాలిన్ కవర్లు వేసిన లారీల ద్వారా సుమారు 56 కిలోమీటర్ల మేర తరలిస్తున్నట్లు తెలిపారు. బొగ్గు రవాణా ప్రభావాలపై ఈపీటీఆర్ఐ ద్వారా గాలి నాణ్యత, శబ్ద కాలుష్యం, నీటి నాణ్యత, సామాజిక అంశాలపై అధ్యయనాలు నిర్వహించామని, ట్రాఫిక్ ప్రభావ అంచనా నివేదికలు కూడా సిద్ధం చేశామని మంత్రి పేర్కొన్నారు. పర్యావరణ అనుమతుల నిబంధనలు, కేంద్ర పర్యావరణ శాఖ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తున్నామని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పర్యావరణ అనుసరణ నివేదికలు సమర్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై కూడా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈమేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులకు ఇవి సరిపోతాయా? అంటూ ఎంపీ డా.కడియం కావ్య ప్రశ్నించారు. బొగ్గు లారీల వల్ల గ్రామాల గుండా దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతోందని, చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. కేంద్రం చెబుతున్న నివేదికలకు భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని పేర్కొంటూ, కేవలం కాగితాలపై కాకుండా వాస్తవంగా దుమ్ము కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు అమలు చేయాలని కేంద్రాన్ని ఎంపి కోరారు.

## 'అడగ్'...రూ.40,000 కోట్ల భారీ బ్యాంకింగ్, కార్పొరేట్ మోసంపై...
# న్యాయమైన, సత్వర, నిష్పాక్షిక దర్యాప్తు

సిబిఐ, ఇడిలకు 'సుప్రీం' ఆదేశం

దర్యాప్తులో తీవ్రస్థాయి జాప్యం చోటుచేసుకోవడంపై తీవ్ర అసంతృప్తి

**న్యూఢిల్లీ** అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ (అడగ్), అనిల్ అంబానీ & గ్రూప్ కంపెనీలకు సంబంధించిన రూ.40,000 కోట్ల భారీ బ్యాంకింగ్, కార్పొరేట్ మోసంపై దర్యాప్తులో 'తీవ్రస్థాయి జాప్యం' చోటుచేసుకోవడం పట్ల బుధవారం సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసింది. వీటిపై 'న్యాయమైన', 'సత్వర', నిష్పాక్షిక దర్యాప్తును నిర్వహించాలని అత్యున్నత న్యాయస్థానం సిబిఐ, ఇడిలను ఆదేశించింది. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం (పిల్) పిటిషనర్, మాజీ బ్యూరోక్రాట్ ఇఎస్ శర్మ పారిపోవచ్చునని భావించినప్పుడు అనిల్ అంబానీ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ముందస్తు అనుమతి లేకుండా అతడు దేశం విడిచి వెళ్లడని హామీ ఇచ్చారు. అంబానీ, ఎడిఎజి సంస్థలపై జరుగుతున్న దర్యాప్తులో సాధించిన పురోగతిపై 4వారాలలోపు తాజా స్టేటస్ రిపోర్టులను సమర్పించాలని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్‌లు జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచౌలితో కూడిన త్రిసభ్య ధర్మాసనం సిబిఐ, ఇడిని కోరింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ రెండూ ఇప్పటికే తగిన సమయం తీసుకున్నందున రెండు ఏజెన్సీలు వెంటనే చర్యలు తీసుకుంటాయని తాము ఆశిస్తున్నామని బెంచ్ పేర్కొంది. ఎడిఎజి, ఇతరులతో దర్యాప్తును త్వరగా తార్కిక ముగింపునకు తీసుకెళ్లడానికి సీనియర్ అధికారులతో కూడిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)ని కోరింది. సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, శ్యామ్ దివాన్ అనిల్ అంబానీ, ఎడిఎజి హాజరును పరిగణలోనికి తీసుకున్న ధర్మాసనం ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై ప్రతిస్పందనలను దాఖలు చేయడానికి వారికి 4వారాల సమయం ఇచ్చింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నుంచి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2025లో ఏజెన్సీ ఒకే ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, అనేక ఇతర ఆర్థిక సంస్థల నుండి కూడా ఫిర్యాదులు అందాయని ధర్మాసనం సిబిఐ విధానపరమైన విధానంపై ధర్మాసనం మండిపడింది. అనుగుణంగా ఉన్నట్లు కనిపించడంలేదని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రతీ బ్యాంక్ ఫిర్యాదు ప్రత్యేక ట్రాన్సాక్షన్‌ను, వారంట్లను కలిగి ఉంటుందని, స్వతంత్ర విచారణకు హామీ ఇస్తుందని జోడించారు.

## ఎన్‌సిపి విలీనంపై
# మాట్లాడే హక్కు ఫడ్నవీస్‌కు లేదు

శరద్ పవార్ ఘాటు వ్యాఖ్యలు

**బారామతి:** ఎన్‌సిపి రెండు వర్గాల విలీనంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు మాట్లాడే హక్కు లేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎస్‌పి) అధినేత శరద్ పవార్ అన్నారు. విలీన చర్చలు అజిత్ పవార్, జయంత్ పాటిల్ మధ్యే జరిగాయని, అందులో ఫడ్నవీస్ పాత్ర లేదని చెప్పారు. బుధవారం బారామతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'సునేత్రా పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం నాకు సంతోషంగా ఉంది. అయితే విలీన చర్చలు అజిత్ పవార్, జయంత్ పాటిల్ మధ్యే జరిగాయి. ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆ చర్చల్లో లేరు.ప్రస్తుతం కుటుంబ విషాద పరిస్థితుల దృష్ట్యా రాజకీయ నిర్ణయాలపై ఎలాంటి చర్చలు లేవని ఆయన స్పష్టం చేశారు. 58 ఏళ్లలో తొలిసారి బడ్జెట్ రోజున గైర్హాజరు ఈసారి బడ్జెట్ రోజున పార్లమెంట్‌కు హాజరు కాలేకపోయినట్లు శరద్ పవార్ తెలిపారు. 'గత 58 ఏళ్లుగా నేను బడ్జెట్ రోజున పార్లమెంట్‌కు తప్పనిసరిగా హాజరయ్యాను. కానీ ఈసారి కుటుంబంలో జరిగిన ఘటన కారణంగా వెళ్లలేకపోయా. అయితే బడ్జెట్‌ను చదివిన తర్వాత నాకు కొన్ని సమస్యలు కనిపిస్తున్నాయి. ఈసారి కొత్త తరహా పన్ను ప్రవేశపెట్టారు. ఇది సామాన్య ప్రజలకు భారంగా మారే అవకాశం ఉంది. అభివృద్ధి పనులను వేగవంతం చేసే స్పష్టమైన చర్యలు ఉండాల్సింది' అని శరద్ పవార్ అన్నారు.

**భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనుమానాలు**

ఇక ఇటీవల జరిగిన భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందంపై శరద్ పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మన రైతులకు హాని కలిగించవచ్చని అన్నారు. ఏదైనా డీల్ ముగించే ముందు ఒప్పందం గురించి మరిన్ని వివరాలు అవసరమని తెలిపారు. 'ఈ ఒప్పందం పూర్తి వివరాలు రెండు మూడు రోజుల్లో బయటకు రావాలి. అప్పుడే లోతైన చర్చ జరగాలి. ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం అమెరికా వ్యవసాయ ఎగుమతులకు మార్గం సుగమం చేస్తున్నట్లు కనిపిస్తోంది, ఇది ఆందోళనకరం.అమెరికా ఇప్పటి వరకు వెల్లడించిన వివరాలు ప్రకారం చూస్తే భారత వ్యవసాయ రంగంలోకి ఎగుమతులు పెంచితే రైతులకు నష్టం జరిగే అవకాశం ఉంది.

## కొరియన్ లవ్ గేమ్‌కు బానిసలైన
# అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య

9వ అంతస్తు నుంచి దూకి ముగ్గురు తోబుట్టువులు బలవన్మరణం


**గజియాబాద్:** కొరియన్ లవ్ గేమ్‌కు బానిసలై న ముగ్గురు మైనర్ అక్కాచెల్లెళ్లు చివరికి తమ ప్రాణాలు తీసుకున్నారు. కొరియా మీద పి చ్చితో ఏకంగా తమ పేర్లను కూడా మార్చుకున్నారు. పాఠశాలకు వెళ్లకుండా, ఎవరితో మా ట్లాడకుండా ఫోన్ స్క్రీన్‌లకు అతుక్కుపోయా రు. ఇలా చేయొద్దన్న తల్లిదండ్రుల మాటలను పెడచెవిన పెట్టారు. కానీ చివరకు తమను క్ష మించండంటూ అపార్ట్‌మెంట్ తొమ్మిదో అంతస్తు నుంచి దూకి ప్రాణాలు తీసుకున్నారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, గాజియాబాద్‌కు చెందిన చేతన్ కుమార్ దంపతులకు 16, 14, 12 ఏళ్ల నిషిక, ప్రచి, పఖి అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఈ ముగ్గురు బాలికలు రెండున్నరేళ్లుగా ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలయ్యారు. కొరియన్ సంస్కృతిపై పిచ్చిఇష్టంతో తమ పేర్లను కూడా కొరియా పేర్లకు తగ్గట్లు మార్చుకున్నారు. మధ్య బాలిక ప్రచీ మిగిలిన ఇద్దరికి ఈ గేమ్ ఎలా ఆడాలో, టాస్క్‌లు ఎలా పూర్తి చేయాలో తెలిపేది. గేమ్‌లో పడి ఏడాదిగా పిల్లలు పాఠశాలకు కూడా వెళ్లడం లేదు. ఎవరితో మాట్లాడట్లేదు. తీవ్ర ఆందోళన చెందిన తల్లిదండ్రులు గతకొన్నిరోజులుగా గేమ్‌ను ఆడొద్దంటూ ఒత్తిడిని పెంచారు. అయితే బుధవారం రాత్రి రెండున్నర గంటల సమయంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు తమ అపార్ట్‌మెంటు 9వ అంతస్తు నుంచి దూకి బలవన్మరానికి పాల్పడ్డారు. అందరూ నిద్రపోయేదాకా చూసి రాత్రి 2 గంటల సమయంలో అపార్ట్‌మెంట్ పైనుంచి దూకారు. శబ్దం విని బయటకు వచ్చిన చుట్టుపక్కలవారు రక్తపుమడుగులో పడి ఉన్న చిన్నారులను చూసి నిర్ఘాంతపోయారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లోనే ఉన్నప్పటికీ, నిద్రలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాలికలు వినియోగించిన ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకుని సైబర్ నిపుణుల సాయంతో విశ్లేషిస్తున్నట్లు వివరించారు.

**క్షమించండి అంటూ నోట్**

ఇంట్లో ఒక నోట్ లభించిందని డిసిబి నిమిశ్ పాటిల్ తెలిపారు. అందులో వారు కొరియన్ సంస్కృతి ప్రభావితమయ్యారని స్పష్టం అయ్యంది అయితే ఏ గేమ్ యాప్ పేరు నోట్‌లో ప్రస్తావించలేదని అన్నారు. బాలికలు ఆన్‌లైన్ టాస్క్‌బేస్డ్ గేమ్ ఆడేవారని ప్రాథమిక విచారణలో తెలిసింది. అయితే మిగిలిన నిజాలను తమ డైరీలో రాసిపెట్టామని, కచ్చితంగా దాన్ని చదవాలని ఆ నోట్‌లో రాశారు. బాలికలు భవనం నుంచి కిందకు దూకడం చూసినట్లు ప్రత్యక్ష సాక్షి అరుణ్ కుమార్ తెలిపాడు. అది చాలా అకస్మాత్తుగా జరిగింది. వాళ్లు బాల్కనీ గ్లాస్‌పై కూర్చుని ఉన్నారు. వారిలో ఒకరు దూకాలని నిర్ణయించుకున్నట్లు అనిపించింది. మిగతా ఇద్దరు ఆమెను రక్షించే ప్రయత్నంలో కిందకు పడిపోయి ఉండొచ్చు. వెంటనే నేను పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చాం' అని అరుణ్ కుమార్ చెప్పాడు. అయితే నేను ఒంటరిదాన్ని అంటూ గది గోడపై కూడా రాసి ఉన్నట్లుగా తెలుస్తోంది. డైరీలోని 8 పేజీల్లో తాము కొరియాను ఎంత ఇష్టపడుతున్నామో వివరించినట్లు సమాచారం. కొరియాను విడిచి ఉండలేమని, కొరియానే తమ ప్రాణమని, అందుకే ప్రాణాలను తీసుకుంటున్నామని రాసుకొచ్చారు. గేమ్‌లో ఆత్మహత్య టాస్క్ ఉంటుందని తనకు తెలియదని, తెలిస్తే ఇలా జరిగి ఉండేది కాదని రోదించారు.

## ఇసిసి జ్ఞానేష్‌కుమార్‌పై అభిశంసనకు ప్రతిపక్షాలు
# సామూహిక నిర్ణయం తీసుకుంటాయ్

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్




**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)పై ప్రతిపక్షాలు కొంత కాలం నుంచి విమర్శలు చేస్తున్నారు. సిఇసి జ్ఞానేశ్ కుమార్ ఎన్‌డిఎ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడంపై యావత్ ప్రతిపక్షం సామూహికంగా నిర్ణయం తీసుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు కెసి వేణుగోపాల్ బుధవారం అన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభిశంసన చర్యకు పిలుపునిచ్చిన విషయం విదితమే. కాగా, బుధవారం పార్లమెంట్ భవన సముదాయంలో కెసి వేణుగోపాల్ విలేకరులతో మాట్లాడుతూ తాము ఈ సూచనను సానుకూలంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. 'తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటికే కాంగ్రెస్‌ను సంప్రదించింది... తృణమూల్ లేవనెత్తిన అత్యంత ముఖ్యమైన సమస్యలలో ఇది ఒకటి కాబట్టి, ఈ విషయంపై యావత్ ప్రతిపక్షం ఒక నిర్ణయం తీసుకుంటుందని నేను భావిస్తున్నాను. మేము దీనిని సానుకూలంగా పరిశీలిస్తున్నాము' అని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)కు వ్యతిరేకంగా తన ప్రచారంలో భాగంగా ఢిల్లీలో ఉన్న బెనర్జీ, మంగళవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ (ఇసిసి)పై అభిశంసన కోరారు. ఈ విషయంపై ఇతర ప్రతిపక్ష పార్టీల మద్దతును కూడగట్టడానికి ప్రయత్నించారు. సర్ సమస్యపై సిఇసి కుమార్, ఇతర ఎన్నికల కమిషనర్లతో జరిగిన సమావేశం నుండి ఆమె తన ప్రతినిధి బృందంతో కలిసి వాకౌట్ చేసిన ఒక రోజు తర్వాత తృణమూల్ అధినేత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం అధిపతి అహంకారం ప్రదర్శించారని, తమను అవమానించారని ఆమె ఆరోపించారు. సర్ ప్రక్రియ వల్ల ప్రభావితమైన తన రాష్ట్ర ప్రజలతో కలిసి విలేకరుల సమావేశంలో బెనర్జీ మాట్లాడుతూ తొలగించబడుతున్న ఓటర్ల పేర్లు తృణమూల్ మద్దతుదారులవని పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను అభిశంసించే ప్రక్రియ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించే ప్రక్రియ మాదిరిగానే ఉంటుంది.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 725 OF 2024**

Between:-

**M/s.Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SMT. INDHA ASUNTHA & Others**

.....**Opponents**

To,

2. SMT. VISHALA POLEPAKA, D/o. KOMURAIAH, Age:44 years,Occu: Staff Nurse in MGM Hospital, H.No:11-4-227/2, Christian Colony, Narsampet Road, Warangal- 506013.
3. SMT. DURIVEMULA RAVIKUMARI, W/o. ARUN KUMAR, Age:53 years, Occu: Staff Nurse in MGM Hospital, H.No:11-5-220, Gandhinagar Church, Dist: Warangal.
4. SMT. GADIPALLI RAJALAXMI, W/o. SUGUN RAO, Age:46 years,Occu: Staff Nurse at Mulugu,H.No:33-6-88/2/1, Ganesh Nagar, Thimmapur Haveli, Khila Warangal-506005.
5. SMT. PINGILI LALITHA , W/o, HARINATTH, Age: 56 years, Occu: Staff Nurse in MGM Hospital at Warangal, R/o: 11-29-266, Ramanadapuri, Road No. 4, Beside Bank Colony-2, Warangal - 506002.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 726 OF 2024**

Between:-

**M/s.Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SMT. KUNARAPU SANDHYA RANI & Others**

.....**Opponents**

To,

1. SMT. KUNARAPU SANDYARANI, W/o. RAJENDER, Age:47 years, H.No: 5-170, Gandhi Nagar, Kadipikonda, Kazipet, Hanumakonda - 506003.
2. SRI. VADDEBOINA SANTHOSH BABU, S/o. MOGILI, Age:38 years, H.No: 8-2-52, Power House Colony, Godavari Colony, Ramagundam, Pedhapalli - 505209.
3. SRI. KUNARAPU RAJENDER, S/o. BHEEMAIAH, Age:53 years,H.No:58-5-175, Gandhi Nagar, Kadipikonda, Kazipet, Hanumakonda - 506003.
4. SRI. BAIRI SRINIVAS, S/o. NARSAIAH, Age: 46 years, H.No: 16-9-476/2, Shiva Nagar, Warangal - 506002.
5. SRI. BILLA RAJANIKAR REDDY, S/o. VENKAT REDDY, Age: 42 years, H.No: 5-161, Gandhi Nagar, KadipiKonda, Kazipet, Hanumakonda - 506003.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 727 OF 2024**

Between:-

**M/s. Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SRI. MALLEBOINA VENU & Others**

.....**Opponents**

To,

1. SRI. MALLEBOINA VENU, S/o. RAJAIAH, Age:40 years, Occu: RTC Driver, H.No: 31-3-645, Sapthagiri colony, Waddepally, Hanumakonda - 506370.
2. SRI. GHOUSE PASHA, S/o. MOULANA, Age:35 years,Occu: RTC Driver, H.No: 14-6-245, Mandi Bazar, Warangal - 506002.
3. SRI. TAKKULA GOVARDHAN, S/o. KOMURAIAH, Age:43 years, Occu: RTC Driver, H.No:4-52/1, Jangalapally, Mulugu - 506343.
4. SRI. GANGULA BIXAPATHI, S/o. SAMBAIAH, Age:36 years, Occu: RTC Driver, H.No: 2-142, Jangalapally, Mulugu - 506343.
5. SRI. MADDELA KUMARASWAMY, S/o. MALLAIAH, Age:40 years, Occu: RTC Driver, H.No:4-50/1, Jangalapally, Mulugu-506343.
6. SRI. MATHARASI SARANGAM S/o Veera Narsaiah Age: 54 years R/o. 2-5-881, Vinayakanagar Colony, Nakkalagutta, Hanamkonda - 506001.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 728 OF 2024**

Between -

**M/s. Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SRI. SAINI KUMARASWAMY & Others**

.....**Opponents**

To,

1. SRI. SAINI KUMARASWAMY, S/o AGAIAH, Age: 43 Years, R/o. H.No: 1-28, Chennapur, Regonda mandal, Jayashankar Bhupalpally Pincode: 506164.
2. SMT. AKULA ANUSHA, D/o. RAJAIAH Age:33 Years R/o. H.No : 3-236/3,Parkal Hanumakonda, Pincode : 506164. C/o. H.No: 1-28, Chennapur, Regonda mandal, Jayashankar Bhupalpally Pincode: 506164.
3. SMT AKULA SUMATHI, D/o. RAJENDAR, Age:42 years, R/oH.No:18-1-2, Adarshanagar Mahankali Temple, Rangashaipet, Warangal, Pincode : 506002.
4. SRI. VENNAMPALLY PAPAIAH, S/o. CHANDRAMOULI, Age:58 years, R/o H.No : 1-56, Bhagirthipet, Regonda mandal, Jashankar Bhupalpally , Pincode : 506345.
5. SRI. PUTTAPAKA SANDEEP, S/o LACHAIAH Age:28, R/o H.No:1-63 Mulugupally, Bayyaram, Jayashankar Bhupalpally Pincode: 505503.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 722 OF 2024**

Between:-

**M/s. Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SRI. BOLLAPALLY SRIKANTH & Others**

.....**Opponents**

To,

1. Sri. BOLLAPALLY SRIKANTH, S/o. SRINIVAS, Age: 27 years, R/o: H.No: 1-42, Ankushapur, Tekumatla Jayashankar Bhupalpally. Pincode : 506356.
2. SRI. PATEL SRINIVAS REDDY, S/o. VENKAT REDDY Age:45Years H.No: 2-2-155, Naimnagar, Gopalpur, Hanumakonda, Pincode: 506009.
3. SRI.KANDUKURI SRINIVAS, S/o. BRAHMAIAH, Age: 53 years, R/o: H.No: 3-53/9, Venkateshwara colony, Gopalapuram, Hanumakonda, Pincode: 506001.
4. SRI.ANTHANAGIRI ASHOK, S/o. RAJAIAH, Age: 29 years, R/o: H.No: 2-89, Ankushapur, Tekumatla Jayashankar Bhupalpally, Pincode : 506356.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 723 OF 2024**

Between:-

**M/s.Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SRI. DONIKENI PRABHAKAR & Others**

.....**Opponents**

To,

1. Sri. DONIKENI PRABHAKAR, S/o RAGHAVULU, Age: 34 Years, H.No: 1-72/A, Kommulavancha, Narsimhulapet, Mahabubabad - 506324.
2. SRI. NOOTHI SURESH, S/o. POCHAIAH Age: 50 Years H.No: 1-9-394, Julywada, Basithnagar, Subedari, Hanumakonda - 506001.
3. SRI. KANDALA YUGANDHAR, S/o. NIRANJAN, Age:52 years, H.No: 3-14-13/4/1, Yadavanagar, Hanumakonda - 506001.
4. SRI. GUDIKANDULA GOURISHANKAR, S/o. KOMURAIAH, Age: 53 years, H.No : 24-5-272, Afzalnagar, Dargha Kazipet, Hanumakonda - 506004.
5. SRI. GIRRA RAMACHANDER, S/o, UPPALAIAH, Age: 42 Years, H.No:4-82, Nehrunagar, Kadipikonda, Kazipet, Hanumakonda - 506003.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**FILE NO. ABR.NO. 724 OF 2024**

Between -

**M/s. Tamanvi Chit Funds Pvt. Ltd., Hanamkonda Branch**

..... **Disputant**

And

**SMT. GARIGE VANI & Others**

.....**Opponents**

To,

1. SMT. GARIGE VANI, W/o. VARMA KIRAN, Age: 29 years, H.No: 3-1-201/1, Kakatiya Colony, Near Old Alankar Theater, Hanumakonda - 506001.
2. SRI. VONTERU JAMPAIAH, S/o. MOGILI, Age: 49 years, Occu: POLICE CONSTABLE at Hanamkonda, H.No: 15-2-157, Bhadrakali Temple, Warangal-506002.
3. SRI. GANDRA SRINIVAS, S/o. RAMANA , Age: 49 years, Occu: Plant Attendant in Kakatiya Thermal Power Project at Chelpur, H.No: 22-8-30, Doctors Colony, Deshaipet, Warangal - 506002.
4. SRI. MORE PRASHANTH, S/o. VENKATAIAH, Age: 30 years, Occu: Junior Plant Attendant in KTPP at Chelpur, H.No:3-175, Kompally, Bhupalpally, Jayashankar Bhupalpally-506168.
5. SRI BANDARI KIRAN VARMA, S/o. NAMPALLY, Age: 37 years, H.No: 3-81, Nagaram, Parkal, Hanumakonda - 506164.
6. SRI. SARANGAM MATHARASI, S/o. VEERA NARSAIAH, Age:53 years, Occu: Police Constable,H.No: 2-5-881,Vinayaka Nagar Colony, Near Circuit Guest House, Hanumakonda - 506001. C/o. H.No: 20-6-16, Zaffargadh, Jangoan - 506316.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **13-02-2025** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# కార్పొరేట్ నేరాలపై అంతులేని నిర్లక్ష్యం!

చట్టం ముందు అందరూ సమానులేనని భారత రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. ధనికుడైనా, పేదవాడైనా న్యాయం ఒక్కటేనని స్పష్టం చేస్తున్నది. కానీ నేటి భారత వాస్తవ పరిస్థితిని చూస్తే, ఈ రాజ్యాంగ హామీ కాగితాలకే పరిమితమైనట్టు కనిపిస్తున్నది. కార్పొరేట్ దిగ్గజాల పట్ల చట్టాలు ఉదాశీనంగా ఉంటే, సాధారణ ప్రజలకు మాత్రం అవే చట్టాలు ఉక్కుపాదంలా మారుతున్న తీరు అనుమానాలకు తావిస్తున్నది. ఒక బడుగు రైతు బ్యాంకు రుణం చెల్లించలేకపోతే.. నోటీసులు, బెదిరింపులు, ఆస్తుల వేలం. కానీ వేల కోట్ల రూపాయల ప్రజాధనం బ్యాంకుల నుంచి తీసుకుని, సంవత్సరాల తరబడి చెల్లించకుండా, సంస్థలు దివాలా తీసినట్టు ప్రకటించి, ఆస్తులను తక్కువ ధరలకు తమకే అనుకూలంగా బదిలీ చేసుకుంటున్న కార్పొరేట్ పెద్దల విషయంలో మాత్రం, విచారణలు నత్తనడకన సాగుతాయి. ఫైళ్లు దుమ్ముపట్టిపోతాయి. కేసులు న్యాయస్థానాల్లో ఏళ్ల తరబడి చిక్కుల్లో పడతాయి. ఈ అసమానతే నేటి భారత ఆర్థిక వ్యవస్థను తొలిచేస్తున్న చీడపురుగు. దీనికి ఉదాహరణగా అనిల్ అంబానీ కేసును పేర్కొనవచ్చు. సుమారు రూ.40,000 కోట్ల మేర బ్యాంకింగ్, కార్పొరేట్ మోసాలకు సంబంధించిన అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ (ఎడిఎజి) వ్యవహారంలో సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేయడం, కేవలం ఒక వ్యక్తికి లేదా కార్పొరేట్ గ్రూప్‌కు మాత్రమే పరిమితం కాదు. మొత్తం దర్యాప్తు వ్యవస్థపై, పాలనా యంత్రాంగంపై, రాజకీయ–కార్పొరేట్ మధ్య ఉన్న అవాంఛనీయ సంబంధాలపై గురిపెట్టిన ప్రశ్నగా తోస్తుంది. అవకతవకలు, మోసాలు 2007–08 నుంచే సాగుతున్నాయని ఆరోపణలున్న భారీ ఆర్థిక మోసాలపై, సిబిఐ ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి 2025 వరకు ఎదురుచూడాల్సి రావడం ఏం సూచిస్తోంది? అంత పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేసిన బ్యాంకులు, వాటిలో జరిగిన నిధుల మళ్లింపులు, నకిలీ గ్యారంటీలు, దివాళా ప్రక్రియలో ఆస్తుల తక్కువ ధరల విక్రయాలు ఎందుకు కనిపించలేదు? కనిపించినా చూసీచూడనట్టు వ్యవహరించారా? సుప్రీంకోర్టు ఈ అన్యాయమైన ఆలస్యంపై అసహనం వ్యక్తం చేయడం వెనుక ప్రజల ఆవేదన ఉంది. ఎందుకంటే, ఒకవేళ వ్యవస్థ నిజంగా నిష్పక్షపాతంగా పనిచేసుంటే, దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం అవసరమే ఉండేది కాదు. సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఇడి) వంటివి సిద్ధాంతపరంగా స్వతంత్ర దర్యాప్తు సంస్థలు. కానీ వాస్తవంలో అవి రాజకీయ ప్రభావాలకు లోనవుతున్నాయన్న విమర్శలు కొత్తవి కావు. కొన్ని కేసుల్లో అవి మెరుపు వేగంతో పనిచేస్తాయి...మరికొన్నింటిలో సంవత్సరాల తరబడి జాప్యం చేస్తాయి. ఈ వ్యత్యాసం ఎందుకు? అనిల్ అంబానీ వ్యవహారంలో, వివిధ బ్యాంకుల నుంచి వచ్చిన ఫిర్యాదులు అనేకం ఉన్నప్పటికీ, ఇడి ఒకే ఒక్క ఎఫ్ఐఆర్‌కే పరిమితం కావడం సుప్రీంకోర్టును కూడా ఆశ్చర్యపరిచింది. ప్రతి బ్యాంకు ఫిర్యాదునూ ఒక స్వతంత్ర అంశంగా చూడాలని, విడివిడిగా ఎఫ్ఐఆర్ అవసరమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించాల్సిన పరిస్థితిని గమనిస్తే, దర్యాప్తు సంస్థలు ప్రాథమిక న్యాయ ప్రక్రియలను కూడా విస్మరించాయన్న అనుమానం తలెత్తుతుంది. అంతేకాదు, బ్యాంకు అధికారుల పాత్రపై విచారణ జరపాలని కోర్టు ఆదేశించాల్సి రావడం మరింత తీవ్రమైన విషయం. ఎందుకంటే, ఇంత పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు కావడం ఒక్క కార్పొరేట్ నిర్ణయంతో జరగదు. బ్యాంకుల బోర్డులు, ఉన్నతాధికారులు, రిస్క్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ తదితరాలన్నీ ఇందులో భాగమే.

బ్యాంకులు, ప్రత్యేకించి ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రజాధనానికి కాపలా దారులా? లేక కార్పొరేట్ భాగస్వాములా? అనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వరంగ బ్యాంకులు ప్రజాధనంతో నడుస్తాయి. అవి సామాన్య ప్రజల డిపాజిట్లపై ఆధారపడి ఉంటాయి. కానీ గత రెండు దశాబ్దాల్లో చూస్తే, వేల కోట్ల రూపాయల భారీ రుణాల విషయంలో బ్యాంకులు అసాధారణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించాయి. సరైన గ్యారంటీలు లేకుండానే రుణాలు మంజూరు చేయడం, వ్యాపార నమూనాలు విఫలమవుతున్నా అదనపు రుణాలు ఇవ్వడం, హెచ్చరిక సంకేతాలను పట్టించుకోకపోవడం వంటివి వ్యవస్థాగత వైఫల్యాలా? లేక లంచావతారుల గారడీలా? ఈ లొసుగుల ఆధారంగానే, తీసుకున్న రుణాలను అనిల్ అంబానీ వంటి 'పెద్దలు' ఎగవేస్తారు. బ్యాంకులు నష్టాల్లోకి వెళ్తాయి. ఆ మూలధన లోటును ప్రభుత్వం భర్తీ చేస్తుంది. అంటే ప్రజల డబ్బు బ్యాంకులను కాపాడుతుంది. కానీ, ఆ నష్టానికి కారణమైన కార్పొరేట్ పెద్దలపై మాత్రం తగిన చర్యలు ఉండవు. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఐబిసి) బ్యాంకింగ్ వ్యవస్థను శుభ్రం చేస్తుందని, రుణ ఎగవేతలకు అడ్డుకట్ట వేస్తుందని ప్రచారం జరిగింది. కానీ అదే చట్టం, అనేక సందర్భాల్లో ఎగవేతదారులకు ఒక రక్షణ కవచంలా మారుతున్నది.

అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ వంటి సంస్థలు రూ. వేల కోట్ల అప్పులతో ఉన్నప్పటికీ, కేవలం కొన్ని వందల కోట్లకే అమ్ముడుపోవడం వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ఐబిసిని దుర్వినియోగం చేస్తున్నారని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం ఒక హెచ్చరిక. కార్పొరేట్ శక్తి రాజకీయాలను ప్రభావితం చేస్తుందా? లేక రాజకీయాలు కార్పొరేట్‌లకు రక్షణగా నిలుస్తున్నాయా? ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. కానీ పరిస్థితులు చూస్తే, రెండు వ్యవస్థల మధ్య ఒక అప్రకటిత అనుబంధం ఉందన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. ఎన్నికల విరాళాలు, లాబీయింగ్, విధాన నిర్ణయాలపై ప్రభావం తదితరాలు కార్పొరేట్‌లను కాపాడుతున్నాయన్న అనుమానం సహజం.

ఈ నేపథ్యంలోనే, దర్యాప్తు సంస్థల చర్యలు కూడా రాజకీయ సంకేతాలపై ఆధారపడి ఉంటాయన్న విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే ప్రజలు సుప్రీంకోర్టును చివరి ఆశగా చూస్తున్నారు. అనిల్ అంబానీ కేసులో కోర్టు చూపిన చురుకుదనం, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు ఆదేశాలు, స్టేటస్ రిపోర్టులు కోరడం, విదేశాలకు వెళ్లకుండా ఆంక్షలు వంటి చర్యలు కొంత ఊరటనిస్తున్నాయి. అయితే, ప్రతీ పెద్ద కార్పొరేట్ మోసం విషయంలోనూ సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలా? దర్యాప్తు సంస్థలు తమ బాధ్యతను స్వయంగా నిర్వర్తించలేవా? సుప్రీం కోర్టు నుంచి ఈ ప్రశ్నలకు సమాధానం వచ్చేలా, స్పష్టమైన ఆదేశాలు.. మార్గదర్శకాలు వెలువడుతాయని ఆశిద్దాం. ●



## తక్షణమే ఎంపిల సస్పెన్షన్ రద్దు చేయాలి

**జాతీయ భద్రతా విషయాలపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది? మంగళవారం లోక్‌సభలో సస్పెండ్ చేసిన ప్రతిపక్ష ఎంపిల సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేయాలి. జాతీయ ప్రాముఖ్యత ఉన్న అంశాలపై మాట్లాడే సభ్యుల ప్రజాస్వామ్య హక్కును పునరుద్ధరించాలి. ప్రభుత్వం సభకు జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వం సభలోని సభ్యులకు సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి. జాతీయ భద్రత, ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన విషయాలపై స్పష్టత ఇవ్వాలి.**

– తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్




## అమ్మాయిలకు ఆటలు నిషేధమా?

క్రీడలు అంటే కేవలం పోటీ లేదా పతకాలు గెలవడం గురించి కాదు అవి నాయకత్వం, శారీరక మానసిక ఎదుగుదల, అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాన్ని వెలికితీయడం కూడా జరుగుతుంది. నేడు యువతీయువకులు క్రీడల ప్రయోజనాలు బాగా నమోదు చేస్తున్నప్పటికీ, బాలికలు, మహిళలు క్రీడల్లో ముందుకు రావడానికి అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. క్రీడలలో బాలికలు, మహిళలు పాల్గొనడం వల్ల నాయకత్వ నైపుణ్యాలు, క్రీడా స్ఫూర్తి, ఆత్మవిశ్వాసంలో వృద్ధి చెందుతాయి. క్రీడల్లో విజయాలు సాధించడానికి అవసరమైన మద్దతు, ప్రాతినిధ్యం, అవకాశాలు దొరికితేనే వారి సర్వతోముఖాభివృద్ధి సుసాధ్యం అవుతుంది. సమాజంలో ఈ అంతర్గత అంశాలను కొనసాగిస్తూ, అనేక దేశాలలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 05న 'జాతీయ బాలికలు–క్రీడా దినోత్సవం' జరుపుకుంటారు. నేటి డిజిటల్ ప్రపంచంలో విజయాలు, లింగ ఆధారిత సవాళ్లు, వివక్షత, పెంపకంలో అసమానతలు, బాలికలు/మహిళలకు సమగ్ర అవకాశాలను గుర్తించే రోజుగా ఈ వేదిక ఉపకరిస్తున్నది.

**క్రీడలలో మహిళల భాగస్వామ్యం తగ్గడానికి కారణాలు:** కుటుంబ మద్దతు లేకపోవడం, సాంప్రదాయ విలువల వలయాలు, మౌలిక సదుపాయాల కొరత, సామాజిక, ఆర్థిక అడ్డంకులు, పురుషాధిక్య సంస్కృతి, జీవ సంబంధమైన లేదా శారీరక అపోహలు, కెరీర్ అవకాశాలు లేకపోవడం, సామాజిక అంశాలు, పాఠశాల స్థాయిలో ప్రోత్సాహం లేకపోవడం, లింగ అసమానతలు, ఉద్దేశపూర్వక వివక్ష, లైంగిక దోపిడీ, కోచింగ్ సౌకర్యాల కొరత, అనుభవ నాణ్యత తగ్గడం వంటి అనేక కారణాల వల్ల క్రీడలలో బాలికలు, మహిళలు తక్కువగా పాల్గొంటున్నారని తెలుసుకోవాలి.

**క్రీడారంగంలో విజయవంతమైన భారతీయ మహిళలు:**

క్రీడల్లో పురుషుల ఆధిపత్యం ఎక్కువగా ఉన్న దేశంలో, భారతీయ క్రీడా రంగంలో వెలిసిన మహిళా తారలు నేటి బాలికలకు దారి దీపాలుగా పలువురు ఉన్నారు. అత్యంత విజయవంతమైన భారతీయ మహిళలలో సైనా నెహ్వాల్ (బ్యాడ్మింటన్), మేరీ కోమ్ (బాక్సింగ్), పివి సింధు (బ్యాడ్మింటన్), సాక్షి మాలిక్ (రెజ్లింగ్), సానియా మీర్జా (టెన్నిస్), మీరాబాయి చాను (వెయిట్ లిఫ్టింగ్), మను భాకర్ (షూటింగ్), పిటి ఉష (అథ్లెటిక్స్), ద్యుతీ చంద్ (అథ్లెటిక్స్), దీపా కర్మాకర్ (జిమ్నాస్టిక్స్), మిథాలీ రాజ్ (క్రికెట్), హిమా దాస్ (అథ్లెటిక్స్), గొంగడి త్రిష (క్రికెట్), మరియు దీప్తి జీవంజీ (పారాలింపిక్స్ స్ప్రింటర్), పలువురు మహిళా క్రికెటర్లు లాంటి ఎందరో ఉన్నారు.

భారతదేశ క్రీడా రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, అమలు చేయవలసిన ముఖ్యమైన చర్యలుగా మహిళా క్రీడను ఇంటి నుంచే ప్రోత్సహించడం, మీడియా కవరేజీలు, శాస్త్రీయ శిక్షణ, కోచింగ్ సౌకర్యాలు, భద్రతా సమస్యలను అధిగమించడం, మౌలిక సదుపాయాల లభ్యత, పాఠశాల స్థాయి ప్రోత్సాహం, కుటుంబ మద్దతు, సమాజ మద్దతు, సమాన అవకాశాలు, క్రీడా మహిళలకు ఉద్యోగాలు, శిక్షణ సమయంలో నిధులు, సాంస్కృతిక అడ్డంకులను పరిష్కరించడం, మార్గదర్శకత్వం, అనుకూల కార్యక్రమాలు, విద్య, నాణ్యమైన కోచ్‌లు, స్పాన్సర్ చేయబడిన క్రీడలు లాంటి అంశాలను ప్రోత్సహించడం నిరంతరం కొనసాగాలి.

క్రీడలలో సమర్థులైన, ప్రతిభావంతులైన బాలికలు మహిళలను ప్రోత్సహిద్దాం, తద్వారా వారు భారతదేశ ప్రతిష్టను, త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా రెపరెపలాడే విధంగా అడుగులు వేద్దాం. భారతీయ అమ్మాయిల క్రీడా ప్రతిభను ప్రపంచ మహిళలకు పరిచయం చేద్దాం.

**(నేడు 'జాతీయ బాలికలు & క్రీడా మహిళలు దినోత్సవం' సందర్భంగా)**

# గాజాలో కాల్పుల విరమణ ప్రహసనం!

హమాస్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమలవుతున్నట్టు ఘనంగా ప్రకటనలు వెలువడ్డాయి. యావత్ ప్రపంచం ఊపిరి తీసుకుంది. కానీ, కాల్పుల విరమణ ఒక ప్రహసనంలా మారింది. ఇజ్రాయెల్ దాడులు... పాలస్తీనియన్ల మరణాలు ఆగలేదు. బాంబుల మోత కొంత తగ్గినట్టే కనిపించినా, మృత్యువు మాత్రం అక్కడ ప్రతిరోజూ తన పని తాను చేసుకుంటూనే ఉంది. ఇజ్రాయెల్ దాడులు అప్పుడప్పుడూ జరుగుతున్నాయని చెప్పుకునే ఈ కాలంలోనే, వందలమంది పాలస్తీనియన్లు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. యుద్ధం ఆగిందన్న ప్రకటన గాజా ప్రజలకు ఊరటనివ్వలేదు, ఎందుకంటే ఆకలి, వ్యాధులు, గాయాలు, భయం... ఇవన్నీ ఇంకా అదే తీవ్రతతో వారిని వెంటాడుతున్నాయి. చాలాప్రాంతాల్లో ఇళ్లు శిథిలాలయ్యాయి, రోడ్లు మట్టిలో కలిశాయి, తాగడానికి నీరు లేదు, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పిల్లలకు తినిపించడానికి తల్లుల చేతుల్లో ఏమీలేదు. ఆసుపత్రులు ఉన్నా మందులు లేవు, డాక్టర్లు ఉన్నా పరికరాలు లేవు, రోగులేతప్ప చికిత్స లేదు. కేన్సర్‌తో బాధపడేవారు, అవయవాలు కోల్పోయినవారు, యుద్ధంలో గాయపడిన చిన్న పిల్లలు.. అందరిలోనూ ఒకే ప్రశ్నతో... 'మాకు బతికే అవకాశం ఉందా? ఇది సమాధానం లేని ప్రశ్న. వారంతా యుద్ధం ఆగిపోయిందంటే జీవితం తిరిగి వస్తుందనుకున్నారు, కానీ గాజాలో యుద్ధం ఆగినా సమస్యలు, బాధలు మాత్రం తీరలేదు. ఈ నిరాశ మధ్య రఫా సరిహద్దు ఒక ఆశ. ఈజిప్ట్‌తో ఉన్న ఆ చిన్న ద్వారం గాజా ప్రజలకు ఒక ద్వారం అనేకంటే, బతుకు–మరణాల మధ్య నిలిచిన మార్గం అనడమే సమంజసం. సరిహద్దు తెరుచుకుందన్న వార్త విన్న వెంటనే, గాజా వైపున ఆసుపత్రుల దగ్గర రోగులు గుమిగూడారు, అంబులెన్సులు వరుసగా నిలిచాయి, కుటుంబాలు కన్నీళ్లతో ఎదురు చూశాయి. ఈజిప్ట్ వైపున ఇప్పటికే గాజా నుంచి పారిపోయి చికిత్స పొందుతున్నవారు నిలబడ్డారు, గాజా వైపున చికిత్సలేని రోగులు, శస్త్రచికిత్స కోసం ఎదురు చూస్తున్న గాయపడినవారు ఆశగా చూశారు. కానీ పది గంటల నిరీక్షణ తర్వాత రెండు వైపు లా కేవలం కొద్దిమందికి మాత్రమే అనుమతి లభించింది. గాజాకు తిరిగివచ్చిన కొందరు మహిళలు తమను కళ్లకు గంతలు కట్టి, చేతులకు సంకెళ్లు వేసి గంటల తరబడి విచారించిన తీరును వివరించారు. మరికొందరు తమ దగ్గర ఉన్న ప్రతిదీ తీసేసి, శరీరంపై ఉన్న బట్టలు, ఒక్క సంచి మాత్రమే అనుమతించారని వాపోయారు. రఫా ద్వారం తెరుచుకున్నా, ఆహారం, మందులు, మానవతా సహాయం మాత్రం ఇంకా లోపలికి రావడం లేదు. రోజుకు కొన్ని డజన్ల మందికే అనుమతి లభిస్తున్న ఈ పరిస్థితిలో, వేలాది మంది రోగులు చికిత్స కోసం ఎదురుచూస్తూనే చనిపోతారేమో అన్న భయం గాజా అంతా కమ్ముకుంటోంది. గాజాలో బతకటం సాధ్యమా? అనే ప్రశ్న ఇప్పుడు చాలామందిని కలిచివేస్తున్నది. గాజా అభివృద్ధికి ఒక కమిటీ వేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించి, కొన్ని పేర్లను ఖరారు చేసినప్పటికీ, సాయం మాత్రం ఎండమావే. ప్రతిరోజూ నరకం చూస్తున్న ప్రజలకు, భవిష్యత్తులో ఎప్పుడో అందబోయే సాయంపై ఆశలు ఉంటాయా? అందుకే, సరిహద్దు దేశాలకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. వారు తమ నేల వదిలి వెళ్లాలనుకోవడం దేశద్రోహం కాదు, కేవలం జీవించాలనే చివరి ప్రయత్నం. ఈజిప్ట్, జోర్డాన్ తదితర దేశాలవైపు వారి చూపులు మళ్లుతున్నాయి. కానీ అదే సమయంలో గాజాను ఖాళీ చేయాలన్న రాజకీయ ఉద్దేశాలు దాగి ఉన్నాయేమో అన్న భయం కూడా వెంటాడుతున్నది. కాల్పుల విరమణ తరువాత కూడా కాల్పులు ఆగడం లేదు. ఇజ్రాయెల్ దళాల దాడుల్లో తాజాగా చనిపోయిన 19 ఏళ్ల అహ్మద్ లాంటి యువకులు ఎందరో! ఈ పరిస్థితిలో, గాజా ఒక నగరంగా కాక ఒక ఓపెన్ ఎయిర్ జైలు లాగా మారింది. బయటకు వెళ్లే ద్వారం ఇతరుల చేతుల్లో ఉంది. లోపలికి వచ్చే సహాయం నిషేధంలో ఉంది. ప్రపంచం చూస్తోంది. ప్రకటనలు చేస్తోంది, ఆందోళనలు వ్యక్తం చేస్తోంది. కానీ గాజాలో మాత్రం పిల్లల కళ్ళలో ఆకలి..తల్లుల గుండెల్లో భయం.. తండ్రుల మౌనంలో అభద్రతాభావం... వెరసి గాజా ప్రజలకు జీవితాన్ని నరకం చేశాయి. సీజ్‌ఫైర్ అంటే తుపాకులు మౌనంగా ఉండడమేనా, లేక ప్రజలు బతికే హక్కు కూడా దానిలో భాగమా అన్న ప్రశ్నకు సమాధానం కోసం గాజా ఇంకా ఎదురు చూస్తూనే ఉంది. నిరంతరం కలవరిస్తూనే ఉంది, ఆహారం కోసం. మందుల కోసం.. గుక్కెడు నీళ్ల కోసం.. పిడికెడు మానవత్వం కోసం కూడా.

దశాబ్దాల అణచివేత... సంవత్సరాల తరబడి యుద్ధహింస నేపథ్యంలో గాజా ఇప్పుడు ఒక చిన్న భూభాగంకాదు.. ఒక తెగిపోయిన గుండె, రక్తస్రావం అవుతున్న మానవత్వం, ప్రపంచం చూసి కూడా చూడనట్టు వదిలేసిన ఒక సామూహిక వేదనగా మారిపోయింది.

రఫా క్రాసింగ్ వద్ద వేలాదిమంది ప్రాణం కోసం.. చికిత్స కోసం.. కొద్దిపాటి ఊరట కోసం బారులుతీరినా, పదుల సంఖ్యలో కూడా అవకాశాలు లేవు. రఫా వద్ద ఇరువైపులా పాలస్తీనియన్లు గుమిగూడిన దృశ్యం మానవ చరిత్రలోనే ఒక దుఃఖభరిత దృశ్యం. ఒక వైపు ఈజిప్ట్‌లో చికిత్స కోసం వెళ్లినవారు, ఎప్పుడు తిరిగి తమ నేలను తాకగలమో అన్న అనిశ్చితితో నిల్చున్నారు. మరోవైపు గాజాలో, తమ శరీరాల్లో వ్యాధులు పెరిగిపోతున్నా, రక్తం కారుతూనే ఉన్నా, ఈ రోజైనా అనుమతి వస్తుందేమో



నన్న ఒకే ఒక్క ఆశతో వేచి ఉన్నారు. ఆశకు సంకేతంగా మోగాల్సిన అంబులెన్స్ సైరన్లు ఇప్పుడు మరణానికి ముందున్న చివరి పిలుపుల్లా ప్రతిధ్వనిస్తున్నాయి. ఉత్తర సైనాయ్ గవర్నర్ కార్యాలయం ఎంతమంది దాటారో కూడా చెప్పలేని స్థితి. ఈ వ్యవస్థ ఎంత అస్తవ్యస్తం గా, ఎంత అమానవీయంగా ఉందో చెప్పడానికి ఇంతకంటే సజీవ ఉదాహరణ ఏముంటుంది? కాల్పుల విరమణ అనగానే యుద్ధం ముగిసి, శాంతి నెలకొంటుందనే ఆశ వెలిగింది. గాజా అభివృద్ధికి కంకణం కట్టుకున్నట్టు అమెరికా వంటి దేశాలు ప్రకటించడంతో, పాలస్తీనియన్ల కష్టాలు కొంతవరకైనా తీరుతాయన్న భావన మెరిసింది. కానీ, పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం. ఏవో కొన్ని కారణాలు చూపి... లేనిపోని ఆరోపణలు చేసి...రఫా మీదుగా మానవతా సాయాన్ని అడ్డుకోవడం దుర్మార్గం. ఇజ్రాయెలీ సైన్యం కేవలం బాంబుతో మాత్రమేగాక, ఆకలితో, మందుల లేమితో కూడా గాజాలో ప్రజల ప్రాణాలు తీస్తున్నది. మౌలిక సదుపాయాలు కూడా అందకుండా చేస్తున్న ఇజ్రాయెల్, మరోవైపు పక్క దేశాలకు వెళ్లే అవకాశాన్ని ఇచ్చినట్టే ఇచ్చి, అడ్డుకుంటున్నది. సరిహద్దును ఎవరికోసం తెరిచారు? ప్రజల ప్రాణాలతో ఎందుకు ఆటలాడుతున్నారు? పాలస్తీనా అనేది లేకుండా చేయాలని ఇజ్రాయెల్ కంకణం కట్టుకుందనేది నిజమేనా? ఇజ్రాయెల్ జరిపిన మారణహోమా న్ని, ఇప్పటికీ కొనసాగిస్తున్న హింసను చూస్తుంటే, ఇలాంటి ప్రశ్నలు ఎన్నో. కాల్పుల విరమణ పేరుతో ప్రపంచం కళ్లకప్పి.. యుద్ధం జరగడం లేదన్న భ్రమల్లోకి నెట్టి... ఇజ్రాయెల్ సాగిస్తున్న దమనకాండకు ఇప్పుడు రఫా సరిహద్దుల్లో నెలకొన్న పరిస్థితులే నిదర్శనం. రఫా వైపు కదిలిన వేలాది మంది భయంతోనే అడుగులు వేస్తున్నారు. ఎక్కడ ఆపేస్తారో తెలియదు.. ఎవరిని చంపుతారో తెలియదు.. ఎవరిని వెనక్కు పంపిస్తారో తెలియదు. వర్తమానం భయానకం.. భవిష్యత్తు ప్రశ్నార్థకం.. ఇదీ రఫా సరిహద్దులో పాలస్తీనియన్ల దుస్థితి. ఆరోగ్య అధికారులు చెప్పినట్టు, ఇప్పటి వరకు అనుమతించిన సంఖ్య గాజా అవసరాలతో పోలిస్తే, సముద్రంలో ఒక చుక్కంత కూడా లేదు. రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధం గాజాలోని వైద్య వ్యవస్థ ధ్వంసమైంది. ఆసుపత్రులు శిథిలాలుగా మారాయి. కనీస సౌకర్యాలు మృగ్యమయ్యాయి. మరణించిన వారిని పూడ్చడానికి కూడా చోటులేదు. గాయపడినవారికి చికిత్స చేయడానికి సాధనాలు లేవు. ప్రాణాలు కాపాడే ఆసుపత్రులు ఇప్పుడు మరణాన్ని కొన్ని గంటలు లేదా కొన్ని రోజులు ఆలస్యం చేసే స్థలాలుగా మారాయి. రోగులను తరలించనివ్వకపోవడం, మందులను అనుమతించకపోవడం అంటే వారికి నేరుగా మరణశిక్ష విధించినట్టేనని షిఫా ఆసుపత్రి డైరెక్టర్ మొహమ్మద్ అబూ సెల్మియా చెప్పిన మాటలు నిజానికి, గాజా ప్రజల మనసుల నుంచి వచ్చిన కేకలు. ఇది సంక్షోభానికి పరిష్కారం కాదు, కేవలం సంక్షోభ నిర్వహణ మాత్రమే. ఐక్యరాజ్య సమితి ఉంది.. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ఉంది.. రెడ్‌క్రాస్ వంటి అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి.. గాజా ప్రజలకు సాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి. కానీ, ఇజ్రాయెల్ ద్వంద్వనీతి కారణంగా గాజాలో ఏ ఒక్క సంస్థ కూడా పూర్తిస్థాయిలో సాయాన్ని అందించలేకపోతున్నది.

కాల్పుల విరమణ అమల్లోనే ఉందని ప్రకటిస్తున్న ఇజ్రాయెలీ సైన్యం, దాదాపు ప్రతిరోజూ, ఏదో ఒక ప్రాంతంలో కాల్పుల మోత మోగిస్తునే ఉంది. మౌలిక వసతులను.. మానవతా సాయాన్ని అడ్డుకోబోమని అంటూనే, సరిహద్దులు దాటి లోనికి రానివ్వడం లేదు. పొరుగు దేశాల్లో చికిత్స పొందే అవకాశాన్ని కూడా గాజా ప్రజలకు ఇవ్వడం లేదు. సహాయ సరఫరాలను ఆపేయడం వల్ల గాజాలోని విపత్తు మరింత సంక్లిష్టంగా మారుతున్నది. రఫా నిజమైన మానవతా మార్గంగా మారితేనే సహాయం పెద్ద ఎత్తున చేయగలదని ఐక్యరాజ్యసమితి సహాయాధికారి టామ్ ఫ్లెచర్ చెప్పడం, ఈ సమస్యకు పరిష్కారం ఎంత సులభమో చెప్తున్నది. కానీ, రాజకీయ సంకల్పం లేకపోవడం వల్ల అది ఎంత దూరమనే విషయాన్ని కూడా ఆ ప్రకటన సూచిస్తున్నది. తొలి విడత 45 మందిని అనుమతిస్తామని ప్రకటించిన ఇజ్రాయెల్ దళాలు, కేవలం 16 మందినే అనుమతించాయి. మిగతావారు ఇంకా ఎక్కడో ఆశతో నిల్చోవడం, లేదా నిరాశతో తిరిగి వెళ్ళిపోవడం ఒక దుర్మార్గపు ఎత్తుగడలకు నిలువెత్తు సాక్ష్యం. ఇది ఒక గణాంకం కాదు, ఇది 29 కుటుంబాల విరిగిపోయిన ఆశ. ఇమాన్ రష్వాన్ తన తల్లి, సోదరి కోసం గంటల తరబడి ఎదురు చూసిన దృశ్యం గాజాలో వేలసార్లు జరుగుతోంది. ప్రతి ఒక్కరు తమ ప్రియమైన వారిని తిరిగి చూసే రోజు కోసం ఎదురు చూస్తున్నారు. సొంత దేశంలో పరాయివారిగా బతకాల్సిన దుస్థితి పాలస్తీనియన్లది.

మొదటగా అనుమతించిన సంఖ్య కేవలం చిహ్నాత్మకమే. ఇదే రీతిలో అనుమతులు ఉంటే, విదేశాల్లో చికిత్స అవసరమైన సుమారు 20,000మందిలో అత్యధిక శాతం మందికి నిరాశ తప్పదు. వైద్యం.. ఆరోగ్యం వారికి ఒక కలగానే మిగిలిపోతుంది. ఇంత జరుగుతున్నా.. ప్రపంచం ఎక్కడ ఉంది? మానవ హక్కులు, మానవత్వం, అంతర్జాతీయ చట్టాలు అన్న మాటలు గాజా దగ్గరకు వచ్చేసరికి ఎందుకు మౌనంగా మారుతున్నాయి? ఒక దేశం కాదు, ఒక ప్రభుత్వం కాదు, ఒక రాజకీయ వర్గం కాదు... ఇక్కడ బాధపడుతోంది సామాన్య ప్రజలు. పిల్లలు, మహిళలు, వృద్ధులు, రోగులు. వీరికి రాజకీయాలు తెలియవు, వ్యూహాలు తెలియవు, సరిహద్దులు తెలియవు. వారికి తెలిసింది ఆకలి, నొప్పి, భయం, కన్నీళ్లు మాత్రమే. ఈ పరిస్థితిలో ప్రపంచ దేశాల జోక్యం ఒక ఎంపిక కాదు, అది ఒక బాధ్యత. మానవతా మార్గాలను పూర్తిగా తెరవాలి.. రఫా నిజంగా ప్రాణాలు కాపాడే దారిగా మారాలి. వైద్య సరఫరాలు, ఆహారం, నీరు, విద్యుత్ వంటివి ఏవీ రాజకీ య ఒప్పందాల బందీలుగా ఉండకూడదు. గాజాలో ప్రతి ప్రాణం విలువైనదని ప్రపంచం గుర్తించాలి. అదే గాజా సమస్యకు సరైన పరిష్కారం.

**కె.శ్రీనివాస్**

# బలహీనవర్గాలకు వికసిత్ భారత్‌లో చోటుందా?

వికసిత్ భారత్ బడ్జెట్ అని చెప్పబడుతున్న ఈ బడ్జెట్‌లో ఒబిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు ఎలాంటి స్థానం లేదు. ఇది సామాన్య ప్రజల సమస్యలను పూర్తిగా విస్మరించి, కొద్దిమంది పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే రూపొందించబడింది. యువత, రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, చిరు వ్యాపారుల గురించి ఒక్క మాట కూడా లేదు. ఉపాధి గురించి లేదు, వ్యవసాయం గురించి లేదు, చిన్న వ్యాపారాల గురించి లేదు. ఉత్పత్తి కులాల ఊపిరి తీసేదిగా ఉంది. బడ్జెట్ సామాన్య ప్రజలపై భారంగా మారుతుంది. చరిత్రలోనే అత్యంత దారుణమైన బడ్జెట్లలో ఇది ఒకటిగా నిలిచిపోతుంది. ఇది ధనవంతుల కోసం, సంపన్నుల కోసం, భారీ డేటా సెంటర్ల నిర్మాణంకోసం రూపొందించిన బడ్జెట్, సామాన్య భారతీయులకోసం కాదు.

ఉపాధి సృష్టిని ప్రభు త్వం పూర్తిగా పక్కన పెట్టింది. యువత ఆశలేని స్థితిలోకి నెట్టబడుతోంది. ప్రజల జేబులో డబ్బు లేకపోతే, బుల్లెట్ రైళ్లలో వారు ఎలా ప్రయాణిస్తారు? విద్యా బడ్జెట్‌ను కుదించారు. స్కాలర్‌షిప్‌లను తగ్గించారు. యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ నరెగ ద్వారా హామీ ఇచ్చి న ఉపాధి హక్కును ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. రైతుల హక్కులను కూడా క్రమంగా హరింపచేస్తుంది. ఉపాధి హక్కుని దూరం చేసిన ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ గురించి మాట్లాడే అర్హత ఎలా ఉంటుంది? ఉపాధి భద్రతను పునరుద్ధరించకుండా, రైతుల హక్కులు కాపాడకుండా, శ్రమ గౌరవా న్ని నిర్ధారించకుండా ఇలాంటి నినాదాలు ఖాళీ మాటలు గా నే మిగిలిపోతాయి. ఇది సామాన్య ప్రజల బడ్జెట్ కాదు. వికసిత్ భారత్ అనే కథనం వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తున్నదా అనే ప్రశ్న కూడా ఇక్కడ తలెత్తుతుంది. జల్ జీవన్ మిషన్ అమల్లో విస్తృత అవినీతి, దుర్వినియోగం చోటుచేసుకున్నాయి. భారీ గా ఖర్చు చేసినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితులు మారలేదు. ఢిల్లీలో కూర్చున్నవారికి కళ్ళున్నా కనిపించడం లేదు.

బిసి కులాల అభివృద్ధికి పాటు పడుతున్నామని ప్రకటనలు గుప్పిస్తున్న ప్రభుత్వాలు, ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోంది. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు–చేతివృత్తులు తమ ఆస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు.

స్టీల్, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేద రి, కుమ్మరి వృత్తులు మరుగున పడ్డాయి. జెసిబిలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు–సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడం తో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు, హెయిర్ కటింగ్ సెలూన్ల రాక తో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయలరీ షాపులతో విశ్వబ్రాహ్మణ వృత్తులు దెబ్బతిన్నాయి. ఎన్నికల సమయంలో ప్రతి దరఖాస్తుదారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. ఏళ్ళు గడుస్తున్నా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. బిసి కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్న వారు తమకు కావలసిన పథకాలు డిజైన్ చేయగలరు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినా స్పందించడం లేదు.

యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది. కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ రుణా లు ఇవ్వకపోగా, బిసిలకు రూ.లక్ష, రూ.2లక్షల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. కానీ, బడా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు వేలకోట్ల రుణాలు ఇస్తున్నారు. వారు వాటిని కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. ఆకలి, అజ్ఞానం, అమాయకత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలం టే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి. మానవ వనరులు పూర్తి స్థాయిలో వాడుకోవాలి. శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే తమ హక్కుల కోసం ఈ కులాలు ఉద్యమం చేయడం తప్పదు.

వెనుకబడిన తరగతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి, అలాగే బడ్జెట్ కేటాయింపులు లక్ష కోట్లు తక్కువ కాకుండా బడుగుల జీవితాలు మార్చాలి. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన, అధిక ద్రవ్యోల్బణం, గరిష్ట స్థాయికి నిరుద్యోగం, ప్రజాస్వామ్యం అణచివేత, విద్వేష రాజకీయాలు, రూపాయి విలువ భారీగా పతనం కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థ సమాజంలో విభజన దేశ భద్రతలో వైఫల్యం, ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సహనం, అథఃపాతాళానికి ఆర్థిక ప్రగతి అన్ని రంగాల్లో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి. దేశ సంపద సృష్టించడంలో, దేశాన్ని నిర్మించడంలో వెనుకబడిన కులాల పాత్ర శ్లాఘించి తగ్గదు. ఇలాంటి వెన్నెముక కులాల సంక్షేమం విస్మరిస్తే దేశ భవిష్యత్తు అధోగతే.

**డా.ముచ్చుకోట సురేష్ బాబు,**
9989988912



## కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

### టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే మహబూబ్‌నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ ఎంతో ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి హర్ష వర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పార్టీలకు వ్యతిరేకంగా భావాజాలానికి వ్యతిరేకంగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పాలమూరు పట్టణంలో ప్రస్తుతం 3లక్షల జనాభా ఉందని 6లక్షల జనాభాకు సరిపోయేంత వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ విషయం ప్రజలంతా గమనించాలని అన్నారు. పాలమూరు బిడ్డగా సిఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్‌రెడ్డి జిల్లాపై ప్రేమతో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్మార్గాలను సారి చేసుకుంటూ పోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆదరించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలకిషన్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్ చారి, గౌడ్స్ పాల్గొన్నారు.

## సిఎం కప్ మండల స్థాయి క్రీడలు



**ప్రజాపక్షం/మాగనూర్:** మాగనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిఎం కప్ మండలస్థాయి క్రీడలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. మండలంలోని క్రీడాకారులు కబడ్డీ ఖో ఖో వాలీబాల్ క్రీడల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక అయిన క్రీడాకారులను జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొంటారని పిడి రాకేష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు జనార్ధనమ్మ, ఉపసర్పంచు రాజు, ఎమ్మార్వో సురేష్, ఎంపిడిఒ శ్రీనివాస్, ఎఎస్ఐ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద గౌడ్, బాబురెడ్డి, ఇంచార్జి ఎడ్మాస్టర్ టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామితో విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థికి సివి రామన్ అవార్డ్




**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ విద్యార్థి ఆదిత్య దత్త హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏపీ శాసన సభ్యులు ఘంటా శ్రీనివాస రావు, చింతమనేని ప్రభాకర్, సినీ నటులు శ్రీకాంత్, శివాజీ రాజా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ అవార్డ్ ను సూచిరిండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ప్రతిభ పరీక్షలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పదవ తరగతి విభాగంలో జిల్లా ద్వితీయ స్థానం వచ్చినందుకు ప్రదానం చేశారని కరస్పాండెంట్ సాయిలీల తెలిపారు. అవార్డ్ పొందిన విద్యార్థికి ప్రిన్సిపాల్ బాలప్ప, అమీనా, హెచ్. నర్సింహా, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## 6 వారాల్లో ఎన్నికల ఖర్చు నివేదిక ఇవ్వాలి



**ప్రజాపక్షం/మక్తల్ :** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు రోజు వారిగా ఖర్చు చేసిన వివరాలను ఆరు వారాల్లో ఇవ్వకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల ఖర్చుల నివేదిక అధికారి విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో శ్రీరామ్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా ఖర్చుల కోసం బ్యాంకు ఖాతా ఓపెన్ చేశారని. అందులో రోజు వారిగా నిర్వహించిన లావాదేవీలు నమోదు వివరాలు ఉండాలని సూచించారు. వివరాలను మున్సిపల్ కార్యాలయానికి ఆరు వారాల్లో సబ్ మీట్ చేయాలని, ప్రతి అభ్యర్థికి కేటాయించిన లక్ష రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే చర్యలు ఉంటాయని. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏడు రోజుల వరకు నిర్వహించే ఎన్నికల ప్రచారంలో ఖర్చు చేయాలన్నారు. వాటి వివరాలను రిసీప్టులతో సహా మున్సిపల్ ఎన్నికల కమిషన్‌కి సమర్పించాలని మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు అవగాహన కల్పించారు.

## కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంది

### మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**ప్రజాపక్షం/గద్వాల :** కాంగ్రెస్ పార్టీ లైన్‌కు కట్టుబడి నేను పనిచేస్తున్నాను. నేడు రాహుల్ గాంధీ, మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్, దామోదర్ రాజ నర్సింహా, వాకిటి శ్రీహరి, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లను సైతం అవమానించిన ఈ ప్రాంత నాయకులు. రాష్ట్ర మొత్తం ఒకేలా ఉంటే గద్వాల మాత్రం రాజకీయ వ్యభిచారం నడుస్తుందన్న సరిత. నాపై ఆశలు పెట్టుకొన్న అభ్యర్థులను నేను గెలిపించికొంటనాని హామీ ఇచ్చిన సరిత. బహుజన బిడ్డను అనగదొక్కడానికి కుయుక్తులు పన్నిన శక్తుల పై రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేయనున్న సరిత.. ఒక్కొక్కసారి మాట మార్చే ఎమ్మెల్యే ఏ పార్టీ నేటికీ తెలియని పరిస్థితి.. త్వరలో తెస్తోంది.. ఏ పార్టీనీ కష్టకాలంలో ఎవరు కాపాడింర్రో రాష్ట్ర నాయకులకు తెలుసు.. నాకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని నేను కాంగ్రెస్ పార్టీ వీడే ప్రసక్తే లేదన్న సరిత. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**ప్రజాపక్షం/గద్వాల:** నడిగడ్డలో బిఆర్ఎస్ పార్టీకి భారీ దెబ్బ, తెలంగాణ మలిదశ ఉద్యమాకారుడు, బిఆర్ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ పదవికి మాల మల్లికార్జున్ రాజీనామా. 18 సంవత్సరాలు పార్టీ కొరకు పని చేశా.. పార్టీలో ఆత్మగౌరవం చంపుకొని ఉండలేను అని 2009 లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పెట్టిన తట్టుకొని ఉన్న, ఉద్యమకారులకు సముచిత స్థానం ఇవ్వలేదని ఆవేదనతో తన రాజీనామా లేఖను పంపానని మీడియా ముఖంగా వెల్లడించారు.

# నాడు సంక్షోభం.. నేడు సంక్షేమం...

### కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ప్రజాపక్షం/వనపర్తి న్యూటౌన్:** రానున్న మరో ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని నిరుపేదలందరికి సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 33,24 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి 33వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవి ఎస్ఎల్ఎన్ రమేష్ ను, అదేవిధంగా 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న జయమ్మ శ్రీనివాసులు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల, సన్న బియ్యం ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం 23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం రాజభవణ పునరుద్ధరణ గల్లీలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు పది సంవత్సరాల పాలనలో మురికి కూపాలుగా మారిన కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను సుందరంగా మార్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు. మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని వనపర్తిని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు యువకుల, మహిళలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ కీలక అంశాలు



**ప్రజాపక్షం/వనపర్తి:** స్వేచ్ఛాయుత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పార్టీలు సహకరించాలి. కౌంటింగ్ ప్రక్రియ కోసం అభ్యర్థులు 11వ తేదీ లోపు తమ ఏజెంట్ల వివరాలు సమర్పించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీల అభ్యర్థులు ఏజెంట్లను నియామకం చేసుకుని సకాలంలో వారి వివరాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్సు హాల్లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ అంశంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ సునీత రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు లక్ష్మి బాయి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ 11వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓట్ల కౌంటింగ్ 13వ తేదీన చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల పోలింగ్ కోసం అభ్యర్థుల పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ చొప్పున నియామకం చేసుకోవాలని, అదే విధంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం ఒక వార్డుకు ఒక ఏజెంట్ చొప్పున నియామకం చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియను వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి నర్సింగాయపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పెబ్బేరు మున్సిపాలిటీకి సంబంధించి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో, కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఆత్మకూరుకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అమరచింతకు సంబంధించి ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాలలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏమైనా ర్యాలీలు, బహిరంగ సభలు ఉంటే ముందస్తుగా తెలియజేసి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతుల విషయంలో ముందస్తుగా వినతి పెట్టుకున్న వారికి మొదటిగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల పరిశీలకులు లక్ష్మీ బాయి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. కావలసిన అనుమతులను సకాలంలో తీసుకుని సజావుగా ఎన్నికలు నిర్వహించునేలా సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిజి ఐపాస్ ద్వారా పరిశ్రమల అనుమతులు



**ప్రజాపక్షం/నారాయణపేట్ :** టిజి ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ శ్రీను నిర్వహించారు. ఈ సమావేశంలో టిజి ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు, వివిధ శాఖల వద్ద ఉన్న దరఖాస్తులకు అనుమతులను పరిశీలించి సకాలంలో ఆమోదించాలన్నారు. టీప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల కేటగిరి అభ్యర్థులకు 50 పరిశ్రమలకు దరఖాస్తులు చేసుకోగా 36 యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేశామని తెలిపారు. అదేవిధంగా జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు నిరంతరం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పరిశ్రమల, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఐటీఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను డీఈఈటీలో నమోదయ్యే లా చూడాలన్నారు. ఈ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్ గౌడ్, పి. నరసింహ రావు ఐ.పి.ఓ, తెలంగాణ స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ సోసైటీ మేనేజర్ నవీన్ , కుమార్, జిల్లా పంచాయితీ అధికారి సుధాకర్ రెడ్డి, ఆర్డీవో మేఘా గాంధీ, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి తదతరులు పాల్గొన్నారు.

## 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియూసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్ పిలుపునిచ్చారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని లక్ష్మణాచారిభవనం సిపిఐజిల్లా కార్యాలయంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, విద్యుత్‌సవరణ చట్టం 2025, విబిరాంజీ చట్టం, విత్తన సవరణబిల్లు, ఎల్ఐసిలో వందశాతం విదేశీపెట్టుబడి, కార్మిక, ప్రజా, రైతువ్యతిరేక విధానం, కేంద్ర, రాష్ట్రప్రభుత్వరంగసంస్థల ఉద్యోగులు, బ్యాంకు ఇన్సూరెన్స్ డిమాండ్ చేస్తూ ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియూసి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం, చిన్నపాగశ్రీనివాసులు, ఎఐటియూసి జిల్లా కోశాధికారి రవీందర్, ఎండి.కుతుబుద్దీన్, హమాలినాయకులు గొర్లసత్యం, కొత్తరామస్వామి, ఎల్లయ్య పాల్గొన్నారు.

## అన్ని పార్టీలకు ఇదే రూల్ వర్తించాలి

### మున్సిపల్ ఆఫీస్ ముందు బిఆర్ఎస్ నాయకుల నిరసన



**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మాజీ మంత్రి వర్యులు లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలు తొలగించడం వివాదాస్పదమయింది. మంగళవారం ప్రోగ్రామ్ జరిగితే బుధవారం తెల్లవారుజామునే అన్ని ఫ్లెక్సీలు తొలగించడంపై బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఆఫీస్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. గతంలో ఎప్పుడే లేని విధంగా జడ్చర్లలో కొత్త సంప్రదాయానికి అధికారులు తెరతీసారని మండిపడ్డారు. భవిష్యత్తు లో అన్ని పార్టీల పట్ల ఇదే రకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొడంగల్ యాదయ్య, దేవానందకిషోర్ గౌడ్, బాలాజీ రామ్మోహన్ , కరెక్టే శ్రీను, రఘుపతి రెడ్డి, పెద్ది వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, చైతన్య లత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్




**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** 26 జాతీయ స్క్వే ఛాంపియన్ షిప్ 2025–26 గోల్డ్, సిల్వర్ మెడల్ సా ధించిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను మండల విద్యాధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయు లు బుధవారం అభినందించారు. 2025–26 జనవరి 28, 29, 30తేదీలలో నిర్వహించిన స్క్వే క్రీడలలో పదోతరగతి చదువుతున్న పి.భరత్ యు/17 విభాగంలో ప్రతిభకనబర్చి గోల్డ్‌మెడల్, 9వతరగతి చదువుతున్న కె.బాలు యు/14 విభాగంలో ప్రతిభ కనబర్చి సిల్వర్‌మెడల్ సాధించారు.

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి : సిపిఐ



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సిపిఐ కంకికొడవలి గుర్తుపై మీముందుకు వస్తున్నామని ఆశీర్వదిస్తే అభివృద్ధిచేసి చూపిస్తామని మానసగోపిచారి ఓటర్లను కోరారు. బుధవారం నాగర్‌కర్నూల్ 20వవార్డు ఓటరు మహాశయులకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐజిల్లా కౌన్సిల్ సభ్యులు శివశంకర్, పెరుమాలగోపాల్, నాగర్‌కర్నూల్ టౌన్ కార్యదర్శి కపిలవాయిగోపిచారి, నాగర్‌కర్నూల్‌టౌన్ అసిస్టెంట్ సెక్రటరీ కొత్తరామస్వామి, సురేష్, చంద్రకళ, వాడాలబాలపీరు పాల్గొన్నారు.

## అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటును అడ్డుకోవాలి



**ప్రజాపక్షం/ఉట్కూర్ :** రాష్ట్ర సరిహద్దులలో కర్ణాటక ప్రభుత్వం కృష్ణ మండలానికి 34 కిలోమీటర్ల దూరంలో 1300 ఎకరాలలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలని నివేదికలు తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. ఈ అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటును ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ సరిహద్దు ప్రాంతంలో థర్మల్ విద్యుత్ ప్లాంట్, వందల సంఖ్యలో కెమికల్ ఫ్యాక్టరీలు ఉండడం వలన వీటి ద్వారా వెలువడిన కలుషిత వ్యర్థాలు కృష్ణా నదిలో కలవడం వలన కృష్ణ నది జలాలు కాలుష్యం అవుతున్నాయి. ఒక వేళ ఈ అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో పేట జిల్లా ప్రజలు అనేక వింత వింత రోగాల బారిన పడవలసి వస్తుంది. కావున మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, ఎంపీ అరుణమ్మ, ఈ అణువిద్యుత్ కేంద్ర ఏర్పాటు అడ్డుకుని జిల్లా ప్రజలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ప్రైవేట్ విద్యపేరుతో హంగు ఆర్భాటాలకు పోయి అప్పులు చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఎక్సైజ్ టూరిజంశాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటి ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన 17వవార్డు అభ్యర్థి కర్నేశివకుమార్‌ను గెలిపించాలన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మున్సిపాలిటి ఎన్నికలలో కౌన్సిలర్‌గా పోటిచేసి ఓటమిచెందిన ప్రజల పక్షాననే నిలిచిన కర్నే శివకుమార్‌ను గెలిపించాలని, కొల్లాపూర్ మున్సిపాలిటికి అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి అర్హులైన లబ్దిదారులకు వచ్చేలా చేస్తామన్నారు.




## ఎన్‌యస్‌యస్ ఆధ్వర్యంలో సామాజిక అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/రేవల్లి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో ఎడ్యుకేషన్ వనపర్తి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,4 శీతకాల శిబిరం ఆరవ రోజులో భాగంగా గ్రామంలో సామాజిక అవగాహన ర్యాలీనీ ఏదుల గ్రామం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వంశీధర్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లు ప్రజల్లో ప్రధానంగా ఈ అంశాలపై అవగాహన కల్పించారు దేశ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర మూడనమ్మకాలు తగ్గించే ప్రయత్నాలు బాల్య వివాహాలు గురించి అవగాహన బహిరంగా మలవిసర్జన నియంత్రణ సీజన్‌లో వ్యాధుల పట్ల జాగ్రత్తలు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ సమతుల్యత డ్రగ్స్ వినియోగంపై అవగాహన దేశయువత యొక్క బాధ్యథ ఓటర్ యొక్క సామాజిక బాధ్యత వంటి అనేక అంశాలపై అవగాహన కార్యక్రమాలు గ్రామంలో ప్రతి వార్డు యందు ప్రజలకు ర్యాలీగా తిరిగి అవగాహన కల్పించారని ప్రోగ్రాం అధికారి దామ్‌సింగ్ తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర, లెక్చరర్ వెంకటస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటరీస్, ఎక్కువ మొత్తంలో హాజరయ్యారు.



## జోరుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం

### పనులను పర్యవేక్షణ చేస్తున్న ఎపిఒ ధనుంజయ్ రాజ్

**ప్రజాపక్షం/చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిదిలోని పెద్దదగడ గ్రామంలో జోరుగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు ఈ పనులను సోమవారం నుంచి ప్రారంభించడం జరిగింది. గ్రామంలో పీటర్ ఛానల్ కాలువలో పూడికతీత పనులు ప్రారంభించడం జరిగింది. ఈ పనులను ఎపిఒ ధనుంజయ్ రాజ్ దగ్గరుండి పర్యవేక్షణ చేయడం జరిగింది. ఏపీఓ ధనుంజయ్ రాజు మాట్లాడుతూ కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొలతల ప్రకారం పనులు చేయాలని సమయానికి పనికి రావాలని కూలీలకు తెలియజేయడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనిని సద్వినియోగం చేసుకోవాలని కూలీలకు తెలిపారు. అనంతరం కూలీల దగ్గర ఉన్న హాజరు మాస్టర్ను తనిఖీ చేసి కూలీల హాజరు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఒ ధనుంజయ్ రాజ్, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను తనిఖీ చేసిన ప్రత్యేక బృందం

**ప్రజాపక్షం/వీపనగండ్ల:** మండల పరిధిలోని కల్వరాల, తూముకుంట జిల్లా పరిషత్ పాఠశాలలను విద్యాశాఖ ప్రత్యేక అధికారులు సందర్శించి విస్తృత తనిఖీలు చేపట్టింది. జిల్లా స్థాయి తనిఖీ నోడల్ ఆఫీసర్ కృష్ణ నాయక్ పాఠశాలల బోధనా వ్యవస్థ, విద్యార్థులు అభ్యాస స్థాయి, ఉపాధ్యాయుల పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గది పరిశీలన క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ నిర్వహించి, బోధనా పద్ధతులు ఎంతవరకు ఫలితాలు ఇస్తున్నాయనే అంశంపై లోతైన అధ్యయనం చేశారు. విద్యార్థులు విద్యా ప్రగతిని అంచనా వేసి, అభ్యాస ఫలితాలు మరింత మెరుగుపడేలా ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. అదే విధంగా పాఠశాలలకు సంబంధించిన విద్యా, పరిపాలనా రికార్డులను సవివరంగా తనిఖీ చేసి, నిర్వహణ విధానాలపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ స్థాయి తనిఖీ టీమ్‌ల సందర్శనలు పాఠశాలల బలోపేతానికి దోహదపడతాయని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి తనిఖీలు కొనసాగితే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి గణనీయంగా తోడ్పడతాయని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ, టీమ్ సభ్యులు బలరాముడు, వెంకటేశ్, మధుసూదన్, దేవేంద్రం, కురుమన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/వంగూర్ :** మండలంలో ఇటీవల జరుగుతున్న దొంగతనాలను ఆరికట్టేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ పుట్టమహేష్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చైన్‌స్నాచింగ్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్దులు బయటికివెళ్లే ముందు మీవిలువైన వస్తువులను బంగారు నగలను జాగ్రత్త వహించాలన్నారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



## కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించండి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/చిట్యాల :** కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులను ఓటర్లు ఆశీర్వదించి కౌన్సిల్‌కు పంపించాలని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కోరారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బుధవారం పట్టణంలోని 2, 9, 10వ వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తాను పూర్తి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని, పట్టణంలోని వార్డుల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. మున్సిపల్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని వీరేశం అన్నారు.

**మద్యం దుకాణాన్ని తరలించండి:** పట్టణంలోని 9వ వార్డులో ఉన్న మద్యం దుకాణాన్ని ఆ ప్రాంతం నుండి తరలించాలని వార్డు మహిళలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. మద్యం దుకాణం కారణంగా పలు సమస్యలు ఏర్పడుతున్నాయని, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, ఆలయ కమిటి చైర్మన్ మారగోని అంజనేయులు పాల్గొన్నారు.

## చదువు వేళలో..కూలి పనులా?

### కూలీలు చేయాల్సిన పనులు విద్యార్థులతో

### యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం: ఎఇఒ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పాఠశాల సమయంలో జరిగిన ఘటనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్లాసులు జరగాల్సిన వేళ, అదే పాఠశాలకు చెందిన 8వ, 9వ తరగతి విద్యార్థులను పాఠశాల గ్రౌండ్ శుభ్రత పనుల పేరుతో చెట్ల కొమ్మలు, ఎండిన వృక్ష భాగాలను ట్రాక్టర్లకు ఎక్కించే శ్రమపనుల్లోవినియోగించినట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి.లోడింగ్ పూర్తయ్యాక విద్యార్థులను ట్రాక్టర్‌పైనే ప్రయాణింపజేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వారిని ఎక్కడికి, ఏ అవసరానికి తీసుకెళ్లారన్న విషయంపై స్పష్టత లేకపోవడంతో అనుమానాలువ్యక్తమవుతున్నాయి. కొంతమంది విద్యార్థులు హాస్టల్ వంట కోసం కట్టెలు తీసుకువెళ్తున్నామని చెబుతుండగా, మరికొందరు తమకు ఈ విషయంపై ఏమాత్రం సమాచారం లేదని పేర్కొనడం గమనార్హం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం: ఎంఈఓ మేక నాగయ్య**

ఈ ఘటనపై ఎంఈఓ మేక నాగయ్య స్పందిస్తూ, పాఠశాల సమయంలో, విద్యార్థులు యూనిఫామ్ ధరించి ఉన్నప్పుడు వారితో ఇలాంటి పనులు చేయించడం పూర్తిగా తప్పు. ఈ విషయంపై పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం. అలాగే ఈ ఉదంతాన్ని జిల్లా విద్యాశాఖాధికారి దృష్టికి కూడా తీసుకెళ్తాం" అని స్పష్టం చేశారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తాం

### వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులు జోరుగా ప్రచారం





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట మున్సిపాలిటిలోని ఆయా వార్డుల్లో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు బుధవారం నుండి తమ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. తమను ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.

**ఐదేళ్ల పాటు ఉచిత వైద్యం...** 18వ వార్డు నుండి పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ బుధవారం తన వార్డులో జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు ప్రజలు తనకు ఓటువేసి గెలిపిస్తే ఐదేళ్ల పాటు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం అవసరమని నూతనంగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మానాయక్, వెంకట్, మాజీ కౌన్సిలర్ మాలోతు చంద్రునాయక్, రమేష్ పాల్గొన్నారు.

**గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యండి...** గతంలో తన వార్డులో చేసిన అభివృద్ధిని చూసి ఓటువేయాలని 48వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వెలుగు వెంకన్న ప్రజలను కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా తన వార్డు పరిధిలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డు, శంకర్ విలాస్ సెంటర్‌లో జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు సంతోషి, నాయకులు రాపర్తి నాగరాజు, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** త్వరలో జరగబోవు పదవ తరగతి వార్షిక ఫలితాలలో ప్రతి పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని విసి హాల్‌లో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, టిజిఎమ్ఎస్ ప్రిన్సిపాల్స్‌తో వేబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అదనపు క్లాసుల నిర్వహణ, ఎస్ఏ1 ఫలితాలు, పిఎంఎస్‌హెచ్ఆర్ఐ ఫండ్స్, భవిత సివిల్ వర్క్స్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్స్, ఎఫ్ఎల్ఎస్ మోక్ టెస్టులు, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి పాఠశాల నుండి ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో 70 శాతం మార్కులు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఏ1 పరీక్షలలో సబ్జెక్టుల వారీగా ఫలితాలను రివ్యూ చేసి, అతి తక్కువ ఫలితాలు సాధించిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు.

# పుర పోరులో గెలిచేది మనమే

### కార్యకర్తలకు దిశా నిర్దేశం

### అత్యధిక స్థానాల్లో స్పష్టమైన మెజార్టీ

### మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 11న తెలంగాణ రాష్ట్రంలో జరిగే పురపాలక ఎన్నికల పోరులో అత్యధిక మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని భారీ నీటి పారుదలశాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హుజూర్‌నగర్, కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి దిశా నిర్దేశం చేశారు. హుజూర్‌నగర్, కోదాడ, నేరేడుచర్ల మున్సిపాలిటిలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు తెలిపారు. ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలనుపై వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలపై నాయకులు, కార్యకర్తలు కంకణ బద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అహర్నిశలు కృషి చేయాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, రాష్ట్ర నాయకులు ఈదుపుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, దొంతగాని శ్రీనివాస్, తన్నీరు మల్లిఖార్జున్, గూడెపు శ్రీనివాస్, హుజూర్‌నగర్, కోదాడ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ అభ్యర్థులను అశీర్వదించండి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి**



**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తూనం కృష్ణ ఎన్నికల కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డులో తూనం కృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంత బదనాం చేసినా ప్రజాసేవకే నా జీవితం అంకితం

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల కాలంలో తనపై సోషల్ మీడియాలో అనేక విధాలుగా బదనాం చేస్తున్నారని ఎంత బదనాం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకే తన జీవితం అంకితమని ప్రజాసేవతోనే తన జీవితం ఉంటుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నేను నా మిర్యాలగూడ ద్వారా మిర్యాలగూడ మున్సిపాలిటి అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే కాకముందే చేపట్టానని ఎమ్మెల్యే అయిన తరువాత మిర్యాలగూడ మున్సిపాలిటి అభివృద్ధి కోసం అహర్నిషలు పని చేస్తున్నారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో తన కుటుంబ సభ్యులను నిలబెట్టడంలో ప్రధాన ఉద్దేశ్యం బీఆర్‌ఎస్ నాయకులు కొన్ని వార్డులను ప్రభావితం చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తనకు సమాచారం అందడంతో వారికి అండగా నేను ఉంటానని తన కుటుంబ సభ్యులను పణంగా పెట్టి నామినేషన్లను వేయించానే తప్పా ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి సమక్షంలో అందించిన చెక్కు ఫేక్ అని బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాన్ని చేశారని, వారందరికి ఇదే నా సమాధానం అంటూ బ్యాంకు బ్యాలెన్స్ చెక్ చేసుకోండి నా చెక్కు ఒరిజినలా కాదా అని మీరే చెప్పాలని సభాముఖంగా కోరారు. చైతన్యవంతులైన మిర్యాలగూడ ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపాలిటి ఎన్నికల్లో 48 వార్డులకు 48 వార్డులు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడలో నూతనంగా ఆర్టీసీ బస్టాండ్‌తోపాటు ఎన్నో ఏండ్లుగా డంపింగ్‌యార్డుతో ఇబ్బందులు పడుతున్న మిర్యాలగూడ ప్రజలకు ఈ డంపింగ్‌యార్డును మరోచోటికి మార్చేందుకు స్థలంతోపాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. దామరచర్ల మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, వాడపల్లిలోని లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతోపాటు మిర్యాలగూడను జిల్లా ఏర్పాటుకు సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు.

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం... ఎమ్మెల్సీ శంకర్‌నాయక్**

ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలతో రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిలాలలోని 18 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని అన్నారు. ఆనాటి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కోసం ఎన్నో సాహసోపేతమైన పథకాలను తీసుకురావడం జరిగిందని మళ్లీ ఇన్నాళ్లకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అద్భుతమైన పథకాలతో ప్రజాపాల కొనసాగుతుందన్నారు. కేసీఆర్ పాలనతో ఆగమైన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి రేవంత్‌రెడ్డితో గాడిలోకి పడుతుందన్నారు.

## రైతులకు యూరియాను అందించడంలో పాలకులు వైఫల్యం

### రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డా వెంకటయ్య



**ప్రజాపక్షం/కోదాడ:** రైతులకు యూరియాను అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని సిపిఐ నాయకులు, రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డా వెంకటయ్య ఆరోపించారు. రైతులు యూరియాను తీసుకోవడం కోసం ప్రభుత్వాలు ఒక కొత్తగా యాప్‌ను తీసుకవచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ యాప్ ద్వారానే ఆన్‌లైన్‌లో యూరియాను రైతులు బుక్ చేసుకోవడం చాల సమస్యగా మారిందని అన్నారు. ప్రతి రైతుకి అండ్రాయిడ్ మొబైల్ ఉంటేనే ఇది ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడం సాధ్యం అవుతుందని ఈ ఆండ్రాయిడ్ మొబైల్‌పై అవగాహన లేనటువంటి రైతులు ఆర్థికంగా ఖరీదైనటువంటి మొబైల్ ఫోన్లు కోనుగోలు చేయలేనటువంటి రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా మండలాలకు సంబంధించిన రైతులకు వారి మండలానికి సంబంధించిన సోసైటీల ద్వారానే రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కోదాడ హుజూర్‌నగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తుండగా చిలుకూరు మండల వ్యవసాయశాఖ అధికారులు రాస్తారోకో దగ్గరకు వచ్చి సిపిఐ నాయకులతో మాట్లాడి రైతులకు సంబంధించిన యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్‌అలీ, చిలువేరు ఆంజనేయులు, మండవ అచ్చయ్య, కస్తూరి సైదులు, పిల్లుట్ల కనకయ్య, దొంతగాని వీరస్వామి, మాదారపు వెంకటేశ్వర్లు, దొడ్డ నాగేశ్వరరావు, పిల్లుట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని బిజెపి ఖూనీ చేస్తోంది

### ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధ్వజం

**ప్రజాపక్షం/యాదాద్రి :** పార్లమెంటులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, విపక్షాల గొంతు నొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్సభలో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం సస్పెండ్ అయిన తోటి ఎంపీలతో కలిసి పార్లమెంటు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. దేశంలోని వాస్తవ పరిస్థితులు బయటపడకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడే హక్కును కాలరాస్తోందని మండిపడ్డారు.లోక్‌భలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే, కావాలనే అనురాగ్ ఠాగూర్, నిశికాంత్ దూబే వంటి వారు అడ్డుతగిలారని ఆయన ఆరోపించారు. కనీసం ప్రతిపక్ష నేత మైక్ కూడా స్పీకర్ వేరే వారికి ఇవ్వడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని విమర్శించారు. దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన తమను సస్పెండ్ చేయడం ద్వారా 8 మంది ఎంపీల నోరు నొక్కే ప్రయత్నం చేశారని ఆయన ధ్వజమెత్తారు. బీజేపీకి లోక్సభ సమావేశాలను సజావుగా నడపాలనే ఉద్దేశ్యం లేదని, ప్రజా సమస్యలపై చర్చకు వారు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్‌లు పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్అలీ అధ్యక్షతన జరిగిన ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ముందుకు సాగాలన్నారు. టిక్కెట్ రానివారు నిరాశ చెందవద్దని పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. కొన్ని సమీకరణల వల్ల కొంతమందికి టిక్కెట్లు ఇవ్వలేకపోయామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరకక కాంగ్రెస్ పార్టీ నుండి పోయిన వాళ్ళకు టిక్కెట్లు ఇచ్చి ఎన్నికల బరిలో నిలిపారన్నారు. సూర్యాపేట నియోజక వర్గంలో బిఆర్ఎస్ ఎంతో బలహీనపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, రాష్ట్ర నాయకులు చకిలం రాజేశ్వర్‌రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో అంతా అవినీతే

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కాంగ్రెస్ పాలనలో అంతా అవినీతేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటిలోని 39, 41 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించినా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో సూర్యాపేట అభివృద్ధి మసకబారిందన్నారు. గత బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు దాటినా ఎక్కడా అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాధనాన్ని దోచుకోవడం, దాచుకోవడం జరుగుతుందన్నారు. వారి మధ్య పొత్తులు కుదరక గొడవలు పడుతున్నారని అన్నారు. సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకుల భూకబ్జాలు, సెటిల్‌మెంట్‌లు ఎక్కువయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దంతాల సాయిప్రియ సందీప్, 41వ వార్డు అభ్యర్థి ఢిల్లీ పావని ఉపేందర్, మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ పాల్గొన్నారు.



# మున్సిపల్ పోరు: అయిలయ్య 'ఆరు' గురి!

### సిపిఐతో చెక్కుచెదరని బంధం.. ఆలేరులో సరికొత్త 'రాజకీయ కూర్పు'

### మిత్రపక్షానికి సముచిత స్థానం.. యాదగిరిగుట్టలో ఏకగ్రీవంతో మొదలైన విజయయాత్ర

### అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలకే పెద్దపీట





**ప్రజాపక్షం/ యాదాద్రి :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ సారథి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తనదైన శైలిలో వ్యూహరచన చేస్తూ ప్రత్యర్థులకు అందనంత దూరం దూసుకెళ్తున్నారు. పురపోరులో ఆయన వేస్తున్న అడుగులు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆలేరు నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించేందుకు అయిలయ్య 'డబుల్ ఇంజన్' వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కేవలం కాంగ్రెస్ బలం పైనే కాకుండా, మిత్రపక్షమైన సిపిఐని కలుపుకొని వెళ్తూ ప్రత్యర్థులకు దిమ్మతిరిగే షాక్ ఇస్తున్నారు. 'పొత్తు ధర్మం' అంటే కేవలం కాగితాలకే పరిమితం కాదని, అది క్షేత్రస్థాయిలో విజయానికి మార్గమని అయిలయ్య నిరూపిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మిత్రపక్షమైన సిపిఐకి అయిలయ్య అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. యాదగిరిగుట్టలో 'కంకి కొడవలి' గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపును తన గెలుపుగానే భావిస్తూ ప్రచార పర్వంలో వారిని ముందు వరుసలో నిలబెడుతున్నారు. ఓట్ల చీలికకు తావులేకుండా, కాంగ్రెస్ కార్యకర్తలు సిపిఐ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసేలా క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తున్నారు. ఈ ఐక్యత ప్రతిపక్ష బిఆర్ఎస్ శ్రేణుల్లో గుబులు రేపుతోంది.

**వ్యూహాత్మక అడుగు.. ఏకగ్రీవంతో బోణీ**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో అయిలయ్య చాణక్యం అప్పుడే ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టింది. పదో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని పోటీ నుంచి తప్పించడంలో ఆయన విజయవంతం కావడంతో, కాంగ్రెస్ ఖాతాలో తొలి విజయం ఏకగ్రీవం రూపంలో చేరింది. 2020 ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 12 వార్డులకు 12 కైవసం చేసుకోవాలనే పట్టుదలతో అయిలయ్య ఉన్నారు. అప్పట్లో అత్యధిక సీట్లు సాధించినా, సాంకేతిక కారణాలతో మున్సిపల్ పీఠాన్ని కోల్పోయిన చరిత్ర మళ్ళీ పునరావృతం కాకూడదని ఆయన గట్టిగా భావిస్తున్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి అధిష్టానానికి విజయ కానుకగా ఇవ్వాలని ఆయన భావిస్తున్నారు.

**సామాజిక సమీకరణాలే 'గెలుపు మంత్రం'**

టికెట్ల కేటాయింపులో అయిలయ్య అనుసరించిన 'సోషల్ ఇంజనీరింగ్' ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కేవలం గెలుపు గుర్రాలకే కాకుండా, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా అభ్యర్థులను ఎంపిక చేశారు. నియోజకవర్గంలో బలంగా ఉన్న పద్మశాలి, ముదిరాజ్, గౌడ, మున్నూరు కాపు, కటిక, యాదవ, కురుమ కులాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించారు. మాదిగ సామాజిక వర్గంతో పాటు అరుదుగా రాజకీయ ప్రాధాన్యత దక్కే దాసరి, ఎరుకల కులస్తులకు టికెట్లు ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**రెబల్స్ బెడదకు 'నామినేటెడ్' విరుగుడు**

పార్టీలో అసమ్మతి సెగలు రేగకుండా ఉండటానికి అయిలయ్య ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. టికెట్ ఆశించి భంగపడ్డ సీనియర్ నాయకులను స్వయంగా కలిసి, భవిష్యత్తులో వారికి నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. దీంతో అభ్యర్థుల మధ్య సమన్వయం పెరిగి, అందరూ సమిష్టిగా ప్రచారంలో పాల్గొంటున్నారు. మరోవైపు, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ యాదగిరిగుట్టలో వామపక్షాలకు (కంకి కొడవలి) మద్దతు ప్రకటించడం ద్వారా లౌకిక ఓట్లు చీలకుండా జాగ్రత్త పడ్డారు.

**అభివృద్ధి – సంక్షేమమే ప్రచారాస్త్రాలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించిన రూ.1,500 కోట్లు, గోపురానికి స్వర్ణ తాపడం పనులు, ఆరు గ్యారంటీల అమలును ప్రచారంలో ప్రధానంగా వాడుతున్నారు. చెరువులను నింపుతూ భూగర్భ జలాలను పెంచడం, రైతులకు సాగునీటి భరోసా కల్పించడం వంటి స్థానిక అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇప్పటికే యాదగిరిగుట్టలో ప్రచారం పూర్తి చేసి ఆలేరులో జోరు పెంచిన అయిలయ్య, త్వరలోనే డీసీసీ అధ్యక్షుడి హోదాలో మోత్కూరు, భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లోనూ సుడిగాలి పర్యటనలు చేయనున్నారు.

**ఎంపీ, ఎమ్మెల్యేలతో సమన్వయం**

ఒకవైపు జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామెల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిలతో సమన్వయం చేసుకుంటూనే, మరోవైపు తన సొంత నియోజకవర్గంలో పట్టు కోల్పోకుండా 'డ్యూయల్ రోల్' పోషిస్తున్న అయిలయ్య తీరు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' అన్న సూత్రంతో ఆలేరులో క్లీన్ స్వీప్ సాధిస్తే, జిల్లా మొత్తం మీద దాని ప్రభావం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**జిల్లాపై అయిలయ్య మార్క్**

డీసీసీ అధ్యక్షుడిగా కేవలం ఆలేరుకే పరిమితం కాకుండా, జిల్లాలోని భువనగిరి, మోత్కూరు, పోచంపల్లి, చౌటుప్పల్ మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నారు. అభ్యర్థులకు బి ఫారాల పంపిణీ నుంచి సమన్వయకర్తల నియామకం వరకు అంతా తానై వ్యవహరిస్తున్నారు. మిత్రపక్షమైన సిపిఐతో కలిసి అయిలయ్య సాగిస్తున్న ఈ 'విజయ యాత్ర' మున్సిపల్ ఎన్నికల్లో సరికొత్త రికార్డులను సృష్టించే దిశగా సాగుతోంది. అయిలయ్య అనుసరిస్తున్న ఈ 'అగ్రెసివ్ స్ట్రాటజీ', అభ్యర్థుల ఎంపికలో వేగం, ప్రచారంలో జోరు చూస్తుంటే జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ సిపిఐ కూటమి 'క్లీన్ స్వీప్' చేయడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## అండర్–19 వరల్డ్ కప్‌లో
# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్



అండర్ 19 వరల్డ్‌కప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆఫ్ఘనిస్తాన్‌తో బుధవారం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం నమోదు చేసింది. అరోన్ జార్జి సెంచరీతో చెలరేగగా.. వైభవ్ సూర్యవంశీ దూకుడైన అర్ధసెంచరీతో భారీ విజయ లక్ష్యాన్ని ఇండియా సునాయాసంగా చేధించింది. హరారే వేదికగా జరిగిన మ్యాచులో మొదట ఆఫ్ఘనిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 310 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ బ్యాటర్లలో ఇద్దరు సెంచరీలు సాధించారు. ఫైజల్ షినోజోదా 110 పరుగులు (93 బంతుల్లో 15 ఫోర్లు), ఉజైరుల్లా 101 పరుగులు, నాటౌట్ (86 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు)తో ఆకట్టుకున్నారు. తర్వాత ఉస్మాన్ సాదత్ 39 పరుగులు, ఖలీద్ అహ్మద్జాయ్ 31 పరుగులు సాధించారు. ఇండియన్ బౌలర్లలో కనిష్క్ చౌహాన్, దీపేశ్ చెరో రెండు వికెట్లు సాధించారు. అనంతరం 311 పరుగుల భారీ లక్ష్యంతో భారత్ బ్యాటింగ్ ఆరంభించింది. ఓపెనర్ అరోన్ జార్జ్ 115 పరుగులు (104 బంతుల్లో 15 ఫోర్లు, 2 సిక్సర్లు)తో చెలరేగిపోయాడు. తర్వాత వైభవ్ సూర్యవంశీ 62 పరుగులు (33 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు)తో విధ్వంసం సృష్టించాడు. ఆ తర్వాత కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా 62 పరుగులు (59 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లు)తో అదరగొట్టాడు. అలాగే విహాన్ మల్హోత్రా కూడా 38 పరుగులతో రాణించారు. భారత బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో 41.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ నెల 6, శుక్రవారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇండియా, ఇంగ్లండ్ మధ్య ఈ తుదిపోరు ఉంటుంది.

# అమ్మో అది మనవల్ల కాదులే..

### క్రికెట్ కామెంట్రీ గురించి ధోని ఆసక్తికర వ్యాఖ్యలు



క్రికెట్ కామెంట్రీ గురించి టీమిండియా మాజీ కెప్టెన్ ఎమ్మెస్ ధోని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. క్రికెట్ కామెంట్రీ అనేది ఓ కళ అని అన్నాడు. కామెంటర్‌గా చేయాలంటే చాలా టాలెంట్ ఉండాలన్నాడు. క్రికెట్ గురించి అందులో నెంబర్స్ గురించి పూర్తిగా తెలుసుండాలి సమయానికి అన్నీ గుర్తుండాలి. ఎంతో చమత్కారంగా, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా లైవ్ కామెంట్రీ చెప్పడం చాలా కష్టం. అది అందరికీ సాధ్యం కాదన్నారు. మొబైల్ ఫోన్‌లోనే ఇతరులతో మాట్లాడాలంటే నేను ఎంతో ఇబ్బంది పడతాను, అలాంటిది కామెంట్రీ చెప్పడమా?.. అది మనవల్ల కాని పనిలే అని కామెంట్రీ గురించి అన్నాడు. క్రికెట్ మ్యాచ్ లైవ్‌లో ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా కామెంట్రీని ఎంతో ఆసక్తికరంగా చెప్పడం ఓ కళ అని ధోని పేర్కొన్నాడు. ప్లేయర్స్ భారీ షాట్స్ కొట్టినపుడు, గెలుపోటములు విశ్లేషించేటపుడు ఎవరూ నొచ్చుకోకుండా రన్నింగ్ కామెంట్రీ చెప్పడం చాలా కష్టమని, క్రికెట్ ప్లేయర్స్ అందరీ రికార్డ్స్ మొదలు కొని పాత మ్యాచ్‌ల గణంకాలు గుర్తుపెట్టుకోవాలి. ఇది అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. నా గణాకాంలే నాకు గుర్తుకుండవు అని ధోని అన్నాడు.

# బెంగళూరుతో టైటిల్ పోరుకు ఢిల్లీ సిద్ధం



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపిఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగోసారి ఫైనల్ చేరింది. టోర్నీ ఆరంభ దశలో పడుతూ లేస్తూ ఆడిన ఆ జట్టు.. కీలకమైన ఎలిమినేటర్ పోరులో మాత్రం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటింది. వడోదరలో గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన పోరులో ప్రత్యర్థిని 7 వికెట్ల తేడాతో చిత్తుచేసిన ఢిల్లీ.. ఈనెల 5న (గురువారం) ఇదే వేదికలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి)తో అమీతుమీ తేల్చుకోనుంది. మంగళవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్దేశించిన 169 పరుగుల లక్ష్యాన్ని క్యాపిటల్స్ 15.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. లిజెల్లె లీ (24 బంతుల్లో 43, 8 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (23 బంతుల్లో 41, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 వద్దే పరిమితమైంది. బెత్ మూనీ (51 బంతుల్లో 62 నాటౌట్, 6 ఫోర్లు), జార్జియా వర్హైమ్ (35) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు.

**ఆడుతూ పాడుతూ..**లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఎప్పట్లాగే ఢిల్లీకి ఓపెనర్లు మెరుపు ఆరంభాన్నిచ్చారు. లీ, షెఫాలీ (21 బంతుల్లో 31, 7 ఫోర్లు) దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలోనే ఆ జట్టు వికెట్లేమీ నష్టపోకుండా 75 రన్స్ చేసింది. మొదట రాజేశ్వరి 3వ ఓవర్లో షెఫాలీ రెండు బౌండరీలు బాదగా డివైన్ ఓవర్లో రెండు ఫోర్లతో కలుపుకుని 17 పరుగులొచ్చాయి. రేణుకా 5వ ఓవర్లో అయితే లీ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగగా షెఫాలీ రెండుసార్లు బంతిని బౌండరీ లైన్ దాటించింది. వర్హైమ్ రాకతో గుజరాత్కు డబుల్ బ్రేక్ దక్కింది. ఆమె వేసిన 8వ ఓవర్ తొలి బంతికి లీ వికెట్ల ముందు దొరికిపోగా ఆఖరి బంతికి షెఫాలీ వర్హైమ్కే క్యాచ్ ఇచ్చి నిష్క్రమించింది. కానీ అప్పటికే ఢిల్లీ లక్ష్యంలో సగాన్ని ఊదేసింది. వారి స్థానాల్లో క్రీజులోకి వచ్చిన వోల్వార్ట్ (32*), జెమీమా నిలకడగా ఆడి ఆ జట్టును గెలుపు దిశగా మరింత చేరువ చేశారు. క్రీజులో కుదురుకున్నాక ధాటిగా ఆడిన జెమీమా.. విజయానికి 9 పరుగుల దూరంలో ఔట్ అయినా వోల్వార్ట్, కాప్ (4*) లాంఛనాన్ని పూర్తిచేశారు. రెండో ఓవర్లోనే డెవిన్ (6)వికెట్ కోల్పోయినా పవర్ ప్లేలో గుజరాత్ నిలకడగానే ఆడింది. కాప్ వేసిన 4వ ఓవర్లో 17 పరుగులు రాబట్టి జోరు మీద కనిపించిన ఆ జట్టుకు ఆరో ఓవర్‌లో బంతినందుకున్న నందని వరుస బంతుల్లో షాకిచ్చింది. తొలి బంతికి అనుష్క(16)ను వెనక్కిపంపిన ఆమె.. రెండో బంతికి గుజరాత్ సారథి ఆష్లీ గార్డ్నర్ను డకౌట్ చేసి కోలుకోలేని దెబ్బకొట్టింది. దీంతో గుజరాత్ స్కోరు వేగం నెమ్మదించింది. 9వ ఓవర్‌లో మిన్ను మణి.. కనిక అహుజా(6)నూ బోల్తా కొట్టించడంతో క్రీజులోకి వచ్చిన వర్హైమ్(35)తో కలిసి మూనీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. కానీ హెన్రీ 17వ ఓవర్‌లో గుజరాత్‌కు డబుల్ షాకులిచ్చింది. వర్హైమ్తో పాటు ఫల్మలిని ఔట్ చేసి ఆ జట్టు భారీ స్కోరు చేయకుండా అడ్డుకట్ట వేసింది.

## చరిత్ర

# శతాబ్దాల నాటి ఘన చరిత్ర 'ఇన్కా'



కుస్కో (పెరు) నగరంలో నిలిచిన రాతి గోడలు ఇన్కా సామ్రాజ్యపు అపూర్వమైన వారసత్వానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. 15, 16వ శతాబ్దాల మధ్య కాలంలో నిర్మితమైన ఈ గోడలు, అప్పటి ఇన్కా నాగరికత ఎంతటి అభివృద్ధి చెందినదో తెలియజేస్తాయి. ఆధునిక యంత్రాలు, లోహ పరికరాలు లేకపోయినా, వారు సాధించిన నిర్మాణ నైపుణ్యం నేటికీ ఇంజినీర్లు, చరిత్రకారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ గోడల ప్రత్యేకత వాటి నిర్మాణ శైలిలో దాగి ఉంది. భారీ పరిమాణంలో ఉన్న అసమానాకార రాళ్లను అత్యంత నైపుణ్యంతో చెక్కి, ఒకదానితో ఒకటి అచ్చుగుద్దినట్లుగా అమర్చారు. ఈ రాళ్లను బలంగా ఒకదానితో మరొకటి అనుసంధానం చేశారు వాటి మధ్య ఒక కత్తి లేదా కూడా ప్రవేశించలేనంత కచ్చితత్వం ఉంది. ముఖ్యంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే..ఈ నిర్మాణంలో ఎక్కడా సిమెంటు లేదా మోర్టార్ వాడలేదు. రాళ్ల మధ్య ఉన్న సహజ సమతుల్యతే ఈ గోడలకు



అసాధారణమైన బలం చేకూర్చింది. ఇన్కా శిల్పులు రాళ్ల ఆకృతులను సహజంగా మార్చి, వాటి బరువు, కేంద్రబలం, పరస్పర ఒత్తిడిని గణితపూర్వకంగా అర్థం చేసుకుని నిర్మాణం చేశారు. ఫలితంగా ఈ గోడలు భూకంపాల సమయంలో కదిలినా కూలిపోవు. శతాబ్దాలుగా పెరూ ప్రాంతంలో అనేక తీవ్ర భూకంపాలు సంభవించినా, కుస్కో రాతి గోడలు మాత్రం అచంచలంగా నిలిచి ఉన్నాయి. ఇది ఇన్కా ప్రజలకు ప్రకృతి శక్తులపై ఉన్న లోతైన అవగాహనను స్పష్టంగా చూపిస్తుంది. ఈ గోడలను కేవలం రాతి నిర్మాణాలుగా చూడడం సరికాదు. ఎందుకంటే, అవి ఇన్కా సమాజపు శాస్త్రీయ దృష్టికోణం, కళాభిరుచి, క్రమశిక్షణను ప్రతిబింబిస్తాయి. ప్రతి రాయి ఒక ప్రత్యేక ఆకారంలో ఉండి, పక్కనున్న రాళ్లతో సమన్వయంగా కలిసిపోతుంది. ఈ సమన్వయాన్ని 'వ్యక్తి, సమాజం, ప్రకృతి మధ్య సమతుల్యత' అనే ఇన్కా తత్వశాస్త్రానికి కూడా ప్రతీకగా భావించవచ్చు. నేటి రోజుల్లో కుస్కో గోడలు పురావస్తు అవశేషాలుగా మాత్రమే కాకుండా, మానవ ప్రతిభకు చిరస్థాయిగా నిలిచిన చిహ్నాలుగా కనిపిస్తాయి. 'సాంకేతికత కంటే మేధస్సు, ప్రకృతితో స్నేహం, దూరదృష్టి ఉన్నప్పుడు నాగరికతలు శతాబ్దాలను దాటి నిలిచే సృష్టులను నిర్మించగలవు' అనే వాస్తవాన్ని అవి మనకు గుర్తు చేస్తాయి. కుస్కో రాతి గోడలు ఇప్పటికీ మౌనంగా నిలిచి, ఇన్కా నాగరికత యొక్క మహోన్నత కథను ప్రపంచానికి చెబుతూనే ఉన్నాయి.

# టర్కీలో ప్రాచీన నగరం..

టర్కీ దేశంలోని బుర్దూర్ ప్రాంతంలో ఉన్న అద్భుతమైన టారస్ పర్వతాల నడుమ, గొప్ప ప్రాచీన నగరం సాగలస్సస్ విరాజిల్లుతోంది. ఒకప్పుడు పిసిడియా ప్రాంతానికి ప్రధాన నగరంగా ఉన్న ఈ విస్తారమైన పురావస్తు ప్రదేశం కాలయాత్రలా అనిపిస్తుంది. మేఘాల నగరంగా పేరుపొందిన సాగలస్సస్, పర్వతాల అద్భుత దృశ్యాల నడుమ నిలిచిన అద్భుతమైన అవశేషాలతో ప్రాచీన మహోన్నతతను గుర్తు చేస్తుంది. ఇక్కడికి వచ్చిన సందర్శకులు స్తంభాలతో అలంకరించిన వీధుల్లో నడుస్తూ రోమన్ యుగపు విశాలమైన నాటకశాల/ రంగస్థలాన్ని ఆశ్చర్యంగా వీక్షించవచ్చు. దాని శబ్ద ప్రతిధ్వని ఇప్పటికీ అద్భుతంగా వినిపిస్తుంది. అలాగే నియోన్ లైబ్రరీ, అంటోనిన్ ఫౌంటెన్ వంటి వైభవమైన స్మారక చిహ్నాలను కూడా చూడవచ్చు. ప్రత్యేకంగా, శ్రద్ధగా పునరుద్ధరించిన అంటోనిన్ ఫౌంటెన్ ఈరోజుకీ పర్వతాల నుండి వచ్చే స్వచ్ఛమైన నీటిని ప్రవహింపజేస్తోంది. ప్రాచీన నగరాల్లో అత్యంత బాగా సంరక్షించబడిన నగరంగా సాగలస్సస్, హెల్లెనిస్టిక్ మరియు రోమన్ యుగాల సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. దాని మెట్లు, ప్రజా ప్రాంగణాలు, నిర్మాణ పద్ధతులు చూసినప్పుడు అక్కడి ప్రజల ఆధునిక పట్టణ ప్రణాళికా నైపుణ్యం, కళాత్మకత స్పష్టంగా కనిపిస్తుంది. సాగలస్సస్ సందర్శన కేవలం పురాతన అవశేషాల పర్యటన మాత్రమే కాదు.. ఒక గాఢమైన చారిత్రక అనుభవం.



# తొలి ఎలక్ట్రిక్ వాహనం 'పోర్షే పి1'



ఫెర్డినాండ్ పోర్షే 1898లో రూపకల్పన చేసి ప్రదర్శించిన 'పోర్షే పి1' కారు, ప్రపంచ ఆటోమోటివ్ చరిత్రలోనే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాల అభివృద్ధిలో ఒక విప్లవాత్మక మైలురాయిగా నిలిచింది. ఇది పూర్తిగా విద్యుత్ శక్తితో నడిచిన తొలి కార్లలో ఒకటి కావడం విశేషం. ఆ కాలంలో పెట్రోల్ వాహనాలే ప్రాధాన్యం పొందుతున్న సమయంలో, విద్యుత్ ఆధారిత వాహనాన్ని ఊహించడం పోర్షే దూరదృష్టికి నిదర్శనం. ఈ కారులో 3 హార్స్‌పవర్ ఎలక్ట్రిక్ మోటార్, 12స్పీడ కంట్రోలర్ అమర్చబడ్డాయి. గరిష్టంగా గంటకు సుమారు 35 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలిగే ఈ వాహనం, అప్పటి సాంకేతిక పరిమితులను దాటింది. జర్మనీలోని స్టుట్గార్ట్‌లో ఉన్న పోర్షే మ్యూజియంలో ఈ చారిత్రక వాహనం దర్శనమిస్తుంది. ఇది పోర్షే సంస్థ యొక్క ఆవిష్కరణాత్మక ప్రయాణానికి తొలి అడుగుగా గుర్తింపు పొందింది.

# మిత్రద్రోహి ఎమ్మెల్యేకు గుణపాఠం చెప్పండి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

### మానుకోటలో సిపిఐ ఎన్నికల ప్రచారం ప్రారంభం



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** కమ్యూనిస్టులకు మిత్రద్రోహిగా మారిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు మున్సిపాలిటీ ఎన్నికలలో గుణపాఠం చెప్పాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం మహబూబాబాద్‌లో జరిగిన సిపిఐ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మానుకోట 36వ వార్డు అభ్యర్థి, సిపిఐ మహబూబాబాద్ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రచార సభలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల్లో సిపిఐ మద్దతుతో గెలుపొంది, అధికారంలోకి వచ్చిన తరువాత, మిత్రులైన కమ్యూనిస్టులను మర్చిపోయిన మహబూబాబాద్ ఎమ్మెల్యే వైఖరిని ప్రజలు గమనించాలన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ ఒంటెద్దు పోకడలతో ఉభయులకు నష్టం జరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికల అనంతరం తాము మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకత్వం కమ్యూనిస్టులతో కలిసి పనిచేస్తుంటే, మహబూబాబాద్ ఎమ్మెల్యే అందుకు విరుద్ధంగా కమ్యూనిస్టులను దూరం పెట్టడం సరికాదన్నారు. మిత్రధర్మాన్ని పాటించకపోతే ఎమ్మెల్యేకు గుణపాఠం చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. డబ్బుసంచులు, మద్యం సీసాలతో వచ్చే వారిని ఓడించి, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి మానుకోట అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పని చేసే సిపిఐ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులుగా గెలిపించాలని తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మానుకోట ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి, 33వ వార్డు అభ్యర్థి బి.అజయ్‌సారధిరెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, 36వ వార్డు అభ్యర్థి పెరుగుకుమార్, 18 వార్డు అభ్యర్థి రేషపల్లి నవీన్, 22వ వార్డు అభ్యర్థి చింతకుంట్ల శ్రీదేవి, 21వ వార్డు అభ్యర్థి ఎండి ఫాతిమా, 23వ వార్డు అభ్యర్థి నాగిల్లి యాకమ్మ 25వ వార్డు అభ్యర్థి నర్ర సంధ్య, 29వ వార్డు అభ్యర్థి నర శ్రావణ్ 24వ వార్డు అభ్యర్థి చింతకుంట్ల వెంకన్న 27వ వార్డు అభ్యర్థిని వెలుగు అశ్విని 31 వ వార్డు అభ్యర్థిని ఆబోతు సరళ తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో సిపిఐ విస్తృత ప్రచారం

### సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన బాగం, దండి



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ పార్టీ చేసిన పోరాటం, అభివృద్ధిని వివరిస్తూ ముందుకుసాగుతున్నారు. ప్రజల ఆదరణ, మహిళ హారతులతో ఘనస్వాగతం అందుకుంటున్నారు. ప్రచారంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత్‌రావు, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ గడపగడకు తిరుగుతు అభ్యర్థుల గెలుపుకై ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎర్రజెండాల రెపరెపల సాక్షిగా సిపిఐ డివిజన్లు అరుణకాంతులీనుతున్నాయి. ఈ సందర్భం గా 28వ డివిజన్‌లో దండి రంగారావు, 24 నునావత్ పాండు రంగా, 23 చెరుకుపల్లి పవిత్ర, 19 సత్తి లక్ష్మి ప్రచారం ముమ్మరంగా సాగింది. ప్రచారం ఆద్యంతం ప్రజల దీవెనలు, ఎర్రజెండా ఖ్యాతిని ఇనుమడింపు చేస్తూ విశేష ఆదరణను పొందుతుంది. ప్రచార కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి నాయక్, సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, బానోత్ రాంకోటి, వెంపటి సురేందర్, కార్పోరేటర్ క్లైమంట్, సిపిఐ మున్సిపాలిటీ నాయకులు, యువజన సంఘం సభ్యులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.







# పోరాటాలతోనే జగిత్యాల అభివృద్ధి

### సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం



**ప్రజాపక్షం/జగిత్యాల :** ప్రజా సమస్యలపై సిపిఐ చేబడుతున్న పోరాటాలతోనే జగిత్యాల ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని 5వ వార్డులో ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డు సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్న మహేష్ మద్దతుగా రూపొందించిన ఎన్నికల ప్రచార పోస్టర్లను విశ్వనాథం ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను నిరుపేదలకు అందించడమే లక్ష్యంగా సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం 5వ వార్డులోని సాయిరాం నగర్, బైపాస్ రోడ్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 5 వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహేష్‌ను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పనిచేసే సిపిఐ అభ్యర్థి వెన్న మహేష్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ కోరుట్ల కార్యదర్శి ముక్రం, జగిత్యాల పట్టణ సీపీఐ కార్యదర్శి మాడిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

### 57వ డివిజన్‌లో సిపిఐ అభ్యర్థిని లతశ్రీని గెలిపించాలని వెలిచాల ప్రచారం



**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ కార్పొరేషన్ 57వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం 57వ డివిజన్‌లో సిపిఐ అభ్యర్థిని ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. ఎన్నికల ప్రచారాన్ని ఎల్ఐసి కార్యాలయం చౌరస్తాలో ప్రారంభించి దోభివాడ, గణేష్ నగర్ ప్రాంతాలలో ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్‌రావు మాట్లాడుతూ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే నగరం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో కరీంనగర్ అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. 57వ డివిజన్‌ను పొత్తులో భాగంగా సిపిఐకి కేటాయించామని కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థిని గెలిపించే బాధ్యత కాంగ్రెస్, సిపిఐ శ్రేణులపై ఉందన్నారు. డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండే లతశ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజేందర్‌రావు డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, అభ్యర్థిని లతశ్రీ కసిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపెల్లి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, మచ్చ రమేష్, నాయకులు గామినేని సత్యం, కూన రవి, నునావత్ శ్రీనివాస్, అంబరీష్ అంబ్రీష్ విష్ణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# మతోన్మాద పార్టీలను ఓడించండి

### సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ పిలుపు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించండని, మతోన్మాద పార్టీలను ఓడించాలని సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఓటర్లను కోరారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో సుధాకర్, రమేష్‌బాబు, వనమాల కృష్ణ, ఆకుల పాపయ్య, అనిల్‌లతో కలిసి మాట్లాడారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడే వామపక్షపార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నగరంలో సిపిఐ అభ్యర్థులు 1వ డివిజన్‌లో రమేష్, 17వ డివిజన్‌లో స్వప్న, 10వ డివిజన్ వెంకట్రాములు, 11వ డివిజన్ సుజాత, 35వ డివిజన్ నూర్జహాన్, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ 25వ డివిజన్ వనమాల కృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ 7వ డివిజన్ ఆకుల పాపయ్య 24వ డివిజన్ ఆకుల అరుణ పోటీ చేస్తున్నారని వివరించారు. ప్రజాసమస్యలపై నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడే నిజాయితీగా నిలబడే వ్యక్తులను కార్పొరేషన్ ఎన్నికల్లో గెలిపించుకుంటే రాబోయే ఐదు సంవత్సరాలు పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండి వారి పక్షాన పోరాడే అవకాశముంటుందన్నారు. ప్రధానంగా ఈ ఎన్నికల్లో ధనం, మద్యం, మతం పేరుతో ప్రజలను ప్రభావితం చేసి అధికారంలోకి రావలని బిజెపి, ఎంఐఎం ఇతర రాజకీయ పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని, వీటిని అరికట్టని, యెడల వివిధ కాలనీలో ఉన్న సమస్యలు మరింత పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులుంటాయన్నారు. ప్రజలు డబ్బు, మద్యం, మతం, కులం వాటికి ప్రభావం కాకుండా ప్రజల పక్షాన ఉండే వారిని ఆదరించాలని ఈ సందర్భంగా సుధాకర్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఐఎంఎల్, మాస్‌లైన్, న్యూడెమోక్రసీ నాయకులు ఓమయ్య, సుధాకర్, నరేష్, గోపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 'సిఎం కప్' క్రీడా పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/ఉప్పల్ :** ఉప్పల్ మండల స్థాయి 'సిఎం కప్ సెకండ్ ఎడిషన్ –2025' క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప్పల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ తహశీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్, మండల విద్యాధికారి రామారావు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీషతో పాటు పిడిలు పద్మావతి, రాఘవేందర్, శంకర్ నాయక్, సురేష్, అంజలి తదితరులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బుధవారం నిర్వహించిన పోటీల్లో చెస్, క్యారమ్స్, కబడ్డీ ఆటలు జరిగాయి. సిఎం కప్ క్రీడా కార్యక్రమాలు మూడు రోజులపాటు కొనసాగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. మిగిలిన రోజుల్లో కోకో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

**ప్రజాపక్షం/కూకట్‌పల్లి:** ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివ శంకర్ కాలనీలో ప్రజల ఉపయోగార్థం కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఎఇ వరుణ్‌దేవ్, స్థానిక ప్రజలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో ఫతేనగర్ డివిజన్‌లోని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి, సంక్షేమ పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తయిన తరువాత కాలనీ ప్రజలకు సామాజిక సమావేశాలు, మహిళా సంఘాల కార్యక్రమాలు, యువత, వృద్ధుల అవసరాలకు అనువైన వేదికగా, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కార్పొరేటర్ సతీష్‌గౌడ్, స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయ్ రజక, బాలకృష్ణ, బసవరాజు, శ్రీను, రఫీ, తదితరులు పాల్గొన్నారు.




## క్యాటరింగ్ కార్మికుడికి న్యాయం చేసిన బిఆర్‌టియు నాయకుడు రవి

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం రోడమేస్త్రీ నగర్‌కు చెందిన విట్టల్ క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ వద్ద గత కొన్ని నెలలుగా క్యాటరింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. తనకు రావలసిన రూ.30,000 వేతనం ఇవ్వకుండా తన యజమాని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని విట్టల్ వాపోయాడు. ఈ మేరకు బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని విట్టల్ ఆశ్రయించాడు. తనకు జరిగిన అన్యాయాన్ని రవికి వివరించగా, ఆయన వెంటనే స్పందించి హుటాహుటిన క్యాటరింగ్ ఓనర్ దేవేందర్‌ను సంప్రదించి, విట్టలు రావలసిన రూ.30,000 మొత్తాన్ని పూర్తిగా ఇప్పించాడు. దీంతో విట్టల్ సంతోషం వ్యక్తం చేస్తూ రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. కాగా కార్మికుల హక్కుల పరిరక్షణలో బిఆర్‌టియు నాయకుడు రవి మరోసారి తన నిబద్ధతను చాటుకున్నారని స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**ప్రజాపక్షం/పరిగి :** మున్సిపల్ పరిధిలోని 15వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్‌గా గొల్ల మల్లేష్ యాదవ్ పోటీచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తామని, అభిమానంతో గెలిపించుకుంటే ప్రతిరోజు అందరితో కలిసి ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## పాతకక్షలతో వ్యక్తి హత్య



**ప్రజాపక్షం/ధారూర్ :** పాతకక్ష్యలతో ఓ వ్యక్తి బుధవారం ఉదయం పట్టపగలు దారుణ హత్యకు గురయ్యాడు. సిఐ రఘురాములు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఎస్ శంకర్ (60) ధారూర్ మండల కేంద్రంలోని పోస్టాఫీస్ పని నిమిత్తం వెళ్లుచుండగా, అదే గ్రామానికి చెందిన ఎస్.సాయి తన తండ్రిని చంపిన కక్షతో అతని రాకను తెలుకొని వెంబడించి, ధారూర్ పోస్టాఫీస్ వెళ్లే దారిలో మోటార్ మెకానిక్ దుకాణం దగ్గర ద్విచక్ర వాహనంతో గుద్ది కిందపడగానే వెంట తెచ్చుకున్న కత్తితో మెడపై పొడిచాడు. తీవ్ర రక్తస్రావమై అతను ఆక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు గమనించి వెంటపడగా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మృతుడు గత సంవత్సరం ఆగష్టు నెలలో కోడికోసం గొడవ పడి మృతుడు శంకర్, కొడుకు రాజేష్, భార్య లక్ష్మి బాయి కలిసి హత్యచేసిన తండ్రి మోహన్ నాయక్ మారణాయుధాలతో దాడిచేశారు. ఆ గొడవలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పటినుంచి జైలుకు వెళ్లి వచ్చిన వారు గ్రామం విడిచి హైదరాబాద్‌లో ఉంటున్నారు. పాత కక్షతో రగిలిపోతున్న అతను, మృతుని రాకను తెలుసుకొని మాటువేసి హత్య చేశాడు. సంఘటటా స్థలాన్ని డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించి, పంచనామా నిర్వహించారు. అనంతరం క్లూస్ టీమ్‌తో హత్యకు సంబంధించిన ఆధారాలను సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.




## స్కాలర్‌షిప్‌ల ప్రక్రియ వేగవంతం

### ప్రధానోపాధ్యాయులకు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను వెంటనే నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. దీనికోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోగానే ఎలాంటి జాప్యం లేకుండా ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని తహసీల్దార్లకు సూచించారు.

బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్‌కుమార్, డిఇఒ విజయకుమారి, ఎల్డీఎం శివప్రసాద్‌లతో కల్సి తహసీల్దార్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం ఎలాంటి జాప్యం లేకుండా ప్రధానోపాధ్యాయులు సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ పోస్టాఫీసుల్లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరిట వంద రూపాయలతో పోస్టల్ ఖాతాను తెరిపించి స్కాలర్‌షిప్‌ల కోసం వాటిని అనుసంధానం చేయటంలో శ్రద్ధ వహించాలన్నారు. పోస్టల్ ఖాతాలు తెరిచేందుకు విద్యార్థుల ఆధార్, ఫోన్ నంబరు ఉంటే సరిపోతాయని ఆయన పేర్కొన్నారు.

జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖాధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో 9, 10 తరగతి చదివే ఎస్‌సి విద్యార్థులు అర్హులని, కాగా వారి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.5 లక్షల లోపు ఉండాలన్నారు. విద్యార్థుల ఆధార్, కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలతో పాటు బోనఫైడ్, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతా వివరాలన్నింటిని ఈ పాస్‌వెబ్‌సైట్ https://www.tgepass.cgg.gov.in ద్వారా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేసారు.

## డైరీ ఆవిష్కరించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్



**ప్రజాపక్షం/వికారాబాద్ :** పిఎస్‌హెచ్‌ఎం 2026 డైరీని అవిష్కరించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ఉద్యోగులు–ప్రభుత్వం ఒక భాగంగా చూస్తుంది అని అన్నారు. రాష్ట ప్రభుత్వనికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట అధ్యక్షులు మురళీధర్‌గౌడ్, గాలయ్య, బాలరాజు, శివరాజు, కమల, తదితరులు పాల్గొన్నారు.



**ఎన్నికల ప్రచారం ప్రారంభించిన చైర్మన్ అభ్యర్థి**

మున్సిపల్‌లోని 17వ వార్డునుండి స్పీకర్ ప్రసాద్‌కుమార్ కూతురు అనన్య ఈ రోజు ఉదయం శ్రీఅనంతపద్మనాభ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్గాలో, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 17వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి చెందాలి అంటే నాతోపాటు పోటీచేసిన అభ్యర్థులకు మున్సిపల్ ప్రజలు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అభ్యర్థులు రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన వీరులు జాతిపితలు

### అలియాబాద్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** తెలంగాణ రాష్ట్రం కొరకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రాణత్యాగాలు చేసిన అమరులు, ఉద్యమకారులు జాతిపితలు అని తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న ద్రోహులు కల్వకుంట్ల కుటుంబ సభ్యులేనని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. రెండు మున్సిపాలిటిల్లో చైర్మన్‌లను కైవసం చేసుకుని సిఎం రేవంత్‌రెడ్డికి కానుకగా ఇవ్వాలని సూచించారు. ఈ మున్సిపల్ ఎన్నికలు పేదవాళ్ల ఎన్నికలని తమ అభ్యర్థులను గెలిపించుకుని ఈ ప్రాంతాలను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మీ చైర్మన్ మీ గ్రామంలో ఉంటే నిధులు తీసుకరావడానికి సులువుగా ఉంటుందని అందరం కష్టపడి ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని చెప్పారు. మాజీ సిఎం కెసిఆర్ మూడుచింతలపల్లిని దత్తత తీసుకుని ఏ ఒక్క అభివృద్ధి పనీ చేయలేదని విమర్శించారు. లక్ష్మాపూర్ గ్రామంలో రెవెన్యూ సమస్య ఉందని ఈ ఎన్నికలు అయిపోగానే కలెక్టర్‌ను పంపించి రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మూడుచింతలపల్లి, ఉద్దెమర్రి గ్రామాల్లో బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉందని నిధులు మంజూరు చేసి ఆ పనులు పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఆర్‌అండ్‌బి రోడ్లకు వెంటనే టెండర్లు పిలిచి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వెంకట్‌రెడ్డి మాట ఇస్తే తప్పెటోడు కాదని నా నల్గొండ ప్రాంతంలో చాల అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు.

గత పదేళ్ల లో ఏ ఒక్క నిరుపేదకు తెల్లరేషన్ కార్డు ఇచ్చిన దాఖలు లేవని చెప్పారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన కెసిఆర్‌కు ఎందుకు రాలేదని అన్నారు. ఆ నలుగురు మాత్రమే బాగుపడ్డారని పేదలను పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతంలో కన్జర్వేషన్ జోన్ ఉందని మున్సిపల్ ఎన్నికల అనంతరం జోన్ మార్చుటకు సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. మూడుచింతలపల్లిని దత్తత తీసుకుని ఏమి చేయని కేసిఆర్‌కు సిగ్గుండాలని ధ్వజమెత్తారు. మూడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,మాజి ఎంఎల్‌ఎ సుదీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజి డిసిసి హరివర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి, అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హోరు... ప్రభుత్వ పథకాలే ప్రచారాస్త్రాలు



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** మేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాద్, ఎల్లంపేట మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ హోరెత్తిస్తోంది. మూడు మున్సిపాలిటీల్లోని 68 స్థానాలను దక్కించుకొనేందుకు ఆయా వార్డు పరిధి ప్రాంతాల్లో అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రధాన నేతలతో కల్సి ప్రచారాన్ని ఉధృతం చేసారు. రెండేళ్ల క్రితం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పథకాను ప్రజల ముందుంచి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పదేళ్ల పాటు పాలించిన బిఆర్‌ఎస్ పాలనలో అవినీతి, స్వలాభం కోసం పాకులాడటమే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని, కనీసం రేషన్ కార్డులైనా ఇచ్చిన పాపాన పోలేదన్న విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, గృహలక్ష్మి పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలను విజయవంతంగా అన్ని వర్గాలకు అందించటమే కాక పెద్ద సంఖ్యలో ఉద్యోగాల ను యువతకు కల్పించిందన్న విషయాన్ని ప్రచారంలో ముందుంచుతున్నారు.

**ఎల్లంపేటలో భారీ ర్యాలీ**

ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటి పరిధిలోని రాజ బొల్లారం, రాజ బొల్లారం తాండా, మన్సూర్ ప్రాంతాల్లో అభ్యర్థుల పక్షాన బుధవారం డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి , ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు విగ్నేశ్వర్‌రెడ్డి తదితర పార్టీ నేతలు, పార్టీ శ్రేణులతో కల్సి భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవటమే సరైన ఎంపిక అని అన్నారు.

## బోగస్ పత్రాలతో స్థలం కబ్జా

### న్యాయం చేయాలంటూ బాధితుడి వినతి

**ప్రజాపక్షం/బోడుప్పల్ :** బోడుప్పల్‌లో 30 సంవత్సరాల క్రితం మన్నాని కన్స్ట్రక్షన్స్ పేరుతో వెంచర్ చేయగా మిగిలిన స్థలాన్ని భవిషత్ అవసరాలకు ఉంచుకోగా అట్టి స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బాధితుడు మన్నాని కృష్ణ కిశోర్ శెట్టి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బోడుప్పల్ నుంచి చెంగిచర్లకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన 2009 సంవత్సరంలో మన్నాని కన్స్ట్రక్షన్స్ పేరుతో సర్వే నంబర్ 119, 121, 124, 126, 128, 129 లలో వెంచర్ చేశామని తెలిపారు. ప్లాట్లను విక్రయించగా ప్రధాన రహదారి పక్కన మిగిలిన ప్లాట్లను తన భవిషత్ అవసరాల కోసం ఉంచుకున్నానని వెల్లడించారు. అయితే ప్లాట్ నంబర్ 136లో 175 గజాల విస్తీర్ణం ఉన్న ప్లాట్ ను అబ్బాస్ అనేవ్యక్తి తనభార్య పేరున నోటరీ తయారు చేయించి స్థలం నాదంటూ కబ్జా చేసుకునే యత్నం చేస్తున్నారని కిశోర్ శెట్టి పేర్కొన్నారు. అంతేకాకుండా అబ్బాస్ రౌడీల సహాయంతో తనను పలు రకాలుగా బెదిరింపులకు గురిచేస్తూ నిద్ర లేకుండా మానసికంగా ఇబ్బందికి గురి చేస్తున్నారని కిశోర్ ఆందోళన వ్యక్తం చేశారు. స్థలంవద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల వైర్లను కట్‌చేసి స్థలంలో అబ్బాస్ గుంతలు తవ్వి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, నోటరీ ద్వారా తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. విషయం తెలుసుకున్న తాము స్థలం వద్దకు వచ్చేసరికి కొంతమంది కూలీలు పని చేస్తుండగా వారిని అక్కడి నుంచి పంపించామన్నారు. తన స్థలానికి బోగస్ పత్రాలను సృష్టించి కబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కిశోర్ శెట్టి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.



## స్ఫూర్తి ఆర్గనైజేషన్ కృషి అభినందనీయం

### ప్రిన్సిపాల్ డాక్టర్ జానకి రాములు



**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** సామాజిక శ్రేయస్సు కోసం స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జానకి రాములు అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్–6లో కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ బుధవారం సామాజిక అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జానకి రాములు మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పనిచేసే సంస్థలతో కలసి పని చేయడానికి సంస్కృతి ఎన్ఎస్ఎస్ విభాగం సిద్ధంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రజలతో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షులు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడు తూ సంస్కృతి విద్యా సంస్థలతో కలసి పనిచేయడానికి స్ఫూర్తి ఆర్గనైజేషన్‌కు అవకాశం కల్పించిన చైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్ ఎం రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ జానకి రాములు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి విద్యాసంస్థల ఎన్ఐఆర్ ఎఫ్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ హరి ప్రసాద్, ఎల్ అండ్ డిహెడ్‌పి అరుణ్ రెడ్డి, ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి కంది సత్య నారాయణ, సభ్యులు మేకల సురేష్, నాగ రాజులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం కొనసాగిస్తున్న తనిఖీల్లో భాగంగా మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎల్లంపేట ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకొన్నారు. రావల్‌కోల్ గ్రామ పరిధిలో బుధవారం వాహనంలో తరలిస్తున్న 12.72 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని తరలిస్తున్న వారిని స్థానిక ఎస్సైకి తదుపరి దర్యాప్తు నిమిత్తం అప్పగించారు.

## హత్యకేసులో నిందితురాలు అరెస్ట్

### సిసి ఫుటేజీ ఆధారంగా 24 గంటల్లో ఛేదించిన పోలీసులు



**ప్రజాపక్షం/దుండిగల్:** వృద్ధురాలి హత్య కేసును 24 గంటల్లో పోలీస్‌లు ఛేదించారు, హత్య సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికులు, కుటుంబ సభ్యు ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్ఓటి పోలీసులు, సిసిఎస్ పోలీసుల సహకారంతో దర్యాప్తు ముమ్మరంచేసి నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎసిపి శంకర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లాకు చెందిన పి.కవిత(36) 15 రోజు ల క్రితం నగరానికి వచ్చి ఇంట్లో పనిలో చేరిందన్నారు. వృద్ధురాలు చిన్నబట్టిని సుశీలమ్మ (85) తో పాటు ఆమె మనువడు మాత్రమే ఉంటారు. పనినిమిత్తం అతను ఉదయం వెళ్లి సాయంత్రం వస్తుండడంతో గ్రహించిన హంతకురాలు పథకం ప్రకారం ఈ నెల 2న మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో కల్లు తెచ్చుకొని సేవించిందన్నారు. అనంతరం వృద్ధురాలికి కల్లు తాపించి తలను గోడకు బలంగా కొట్టగా స్పృహ కోల్పోయినట్లు గమనించి ఆమె మీద వున్న కమ్మలు, ఉంగరాలు దొంగిలించే సమయంలో స్పృహలో ఉన్నట్లు గమనించి బండరాయితో తలపై బాది హత్యచేసి బంగారాన్ని తీసుకెళ్లి స్థానికంగా ఉండే మార్వాడీ షాపులో విక్రయించినట్లు తెలిపాడు. చర్చి గాగిల్లపూర్‌లో శ్రీకర్ రెడ్డి ఏర్పాటుచేసిన సిసి ఫుటేజీ, గోల్డ్ షాప్ దగ్గర ఏర్పాటున సీసీ ఫుటేజీ ఆధారంగా వివరాలు సేకరించి నిందితురాలిని అరెస్ట్ చేసి విచారించగా నేరం ఒప్పుకుందన్నారు. క్రైం నంబర్ 108/2026 అండర్ సెక్షన్ 103, 305 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం మేడ్చల్ కోర్టు లో ప్రవేశ పెట్టినట్లు తెలిపాడు. దుండిగల్ సిఐ. పి.సతీష్, డిఐ ఎం.బాల్ రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పి.దాలి నాయుడు, ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ఓటిఎస్ఐ లు రాజేష్, శ్రీనివాస్, రాం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ముందు సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నేర పరిశోధనకు సహకరించాలన్నారు.



## బాల్యం నుండే సామాజిక సమానత్వంపై అవగాహన

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** విద్యార్థుల్లో సామాజిక సమానత్వం, న్యాయం తదితర విషయాల్లో బాల్యదశ నుండే సరైన అవగాహన అవసరమని జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖాధికారి ఝాన్సీ రాణి అన్నారు. సామాజిక న్యాయం దినోత్సవ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు బుధవారం సామాజిక న్యాయం అన్న అంశంపై వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందచేసామన్నారు. విద్యార్థులచే సామాజిక న్యాయంపై ప్రతిజ్ఞ చేయించారు.

## సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి : ప్రతీక్‌జైన్




**ప్రజాపక్షం/వికారాబాద్:** సామాజిక న్యాయం, వివక్షలేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ సామాజికి న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్‌పి స్నేహమెహ్రా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా, వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతిసంవత్సరం ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవా న్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏరూపంలోనైనా అన్యాయాన్ని సమర్థించవద్దని సూచించారు. భారతరత్న అంబేద్కర్ రచించిన ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన సాధికారత కలిగిన తెలంగాణ కలిగిన భారత దేశంకోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రమేష్, అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఒ మంగీలాల్, ఆర్‌డిఓ వాసుచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : కాలనీల సమస్యలు పరిష్కారించడానికి నిరంతరం కృషి చేస్తామని జిహెచ్‌ఎంసి హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ బి. వంశీకృష్ణ, వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం వనస్థలిపురంలోని ప్రశాంత్ నగర్‌లో మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య, రోడ్ల మరమ్మతులు, పార్కుల అభివృద్ధికి త్వరలోనే నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కారం చేస్తామని కాలనీ వాసులకు భరోసా కల్పించారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, నేలపాటి రామారావు, ఇంజనీరింగ్ ఇఇ నాగేందర్, డిఇ కనకయ్య, వాటర్ వర్క్స్ ఎఇ సాయి శ్రీనివాస్, ఏఎంహెచ్‌ఓ నీలిమా, ఎలక్ట్రికల్ డిఇ పావని, కాలనీ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, యూవీఎన్ బాబు, గంగారెడ్డి, నర్సిరెడ్డి, హరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి బాలాజీనాథ్ పాల్గొన్నారు.
**జోనల్ కమిషనర్ వినతి...** డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధిక నిధులు మంజూరు చేయాలని ఎల్‌బినగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను వారి కార్యాలయంలో కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్, కాలనీల అధ్యక్షులు గంగిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, హరిందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నందివనపర్తిలో ఉచిత వైద్యశిబిరం



ప్రజాపక్షం/యాచారం : యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మాల్‌లోని లైఫ్ స్టార్ హస్పిటల్ ఎండి పి.వినోద్ అధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో విహెచ్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య,అంబేద్కరు యువజన సంఘం అధ్యక్షులు కొంగరి యాదదిరి,యూత్ ప్రధానకార్యదర్శి అంజయ్య, ఉప సర్పంచ్ జెనిగె శ్రీశైలం, యూత్ నాయకులు పాల్గోన్నారు.

## పాసుపుస్తకాలు ఇవ్వాలని వినతి



ప్రజాపక్షం/యాచారం : యాచారం మండలం నందివనపర్తి గ్రామంలోని ఓం కారేశ్వర దేవాలయ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాచారం తహసీల్దారు కార్యాలయంలో ఇబ్రహింపట్నం అర్డిఒకు వినతిపత్రం అందజేశారు. సిపిఐఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి నర్సింహ్మా, సింగారం సర్పంచ్ బి.కృష్ణ, కౌలు రైతుల పట్టాల సాధన కార్యదర్శి రాములు, పి.అంజయ్య, గణేశ్, యాదయ్య, గోపాల్, సంజీవ,డి. నర్సింహ్మా, డి.యాదయ్య, ముత్యాలు, చంద్ర కళ పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ రోడ్డు పరిశీలన

ప్రజాపక్షం/యాచారం : యాచారం మండల పరిధిలోని సాగర్ రహదారి పై నున్న తక్కళ్ళపల్లి గేటు నుండి ఫ్యూచర్ సిటికి వేస్తున్న రోడ్డును బుధవారం ఫ్యూచర్ సిటి అధారిటి చైర్మన్ శశాంక్, ఇబ్రహింపట్నం ఆర్‌డిఒ అనంతరెడ్డి, యాచారం తహసీల్దారు అయ్యప్ప, అర్‌ఐ మురళి పరిశీలించారు. రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందించడానికి కృషి చేస్తామన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి



ప్రజాపక్షం/శేరిలింగంపల్లి : మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మాదాపూర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై సొసైటీవాసులు అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకురాగా కాలనీవాసులతో కలసి పరిశీలించారు. డ్రైనేజీ సమస్యలను పరిష్కారించాలని హెచ్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ దర్పల్లిపై ఫిర్యాదు

ప్రజాపక్షం/హయత్‌నగర్ : ఎల్‌బినగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డిపై పిసిసి కార్యదర్శికి రాష్ట్ర ఎస్‌సి సెల్ ఉపాధ్యక్షులు గంట శ్రవణ్, నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఇరిగి రమేష్, పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీ రాజ్, శ్యామల్ రెడ్డి, విఠల్‌రెడ్డి, మైనార్టీ నాయకు జానీ ఫిర్యాదు చేశారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు రూ.225కోట్లు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : పట్నం మున్సిపాలిటీకి రూ.225కోట్ల నిధులు మంజూరి చేసిన ఘణత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కరించి ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తానన్నా రు. నియోజక వర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తుంటే బిఆర్‌ఎస్ నాయకులు ఓర్వలేక విమర్శించటం సిగ్గుచేటన్నారు. పట్నం మున్సిపాలిటీలో మెజార్టి కౌన్సిలర్లు గెలుపొంది చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటామన్నారు.

# మఖ్దూం మొహియిద్దీన్ భవిష్యత్ తరాలకు ఆదర్శనీయుడు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.ఛాయాదేవి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మఖ్దూం మొహియిద్దీన్ జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శణీయమని, నిజాం నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'కామ్రేడ్స్ అసోసియేషన్'ను స్థాపించడంలో మఖ్దూం మొహియుద్దీన్ కీలక పాత్ర పోషించారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.ఛాయాదేవి అన్నారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో మఖ్దూం మొహియిద్దీన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఉన్న ఆయన విగ్రహానికి చాయాదేవి, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాయాదేవి మాట్లాడుతూ మఖ్దూం విద్యార్థి దశ నుంచే ఉద్యమాలలో పాల్గొన్నారని, రెండవ ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా అనేక పాటలు, కవితలు రాశారని, జర్మనీ పాలకుడు హిట్లర్ కొనసాగించిన నరమేధాన్ని ఖండిస్తూ ఫాసిజాన్ని ఓడించాలని పిలుపునిచ్చారన్నారు. స్టాలిన్ మాట్లాడు తూ రచయితగా, కవిగా, నాటక కర్తగా, లెక్చరర్‌గా, కార్మిక నాయకుడిగా, తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన యోధుడిగా మఖ్దూం మొహియిద్దీన్



బహుముఖ ప్రజ్ఞాశాలిగా చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బర్నార్డ్‌షా రచించిన నాటకాన్ని ఉర్దూ లో అనువదించిన రవీంద్రనాథ్ ఠాగూర్ సమక్షంలో నాటకాన్ని ప్రదర్శించినందుకు మఖ్దూం గొప్ప అభినందనలు పొందారని వివరించారు. ఎమ్మెల్యే, ఎంఎల్‌సిగా చట్టసభలలో మఖ్దూం ప్రజాసమస్యలపైన గళ మెత్తి, వాటికి పరిష్కారాన్ని చూపడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆల్విన్, చార్మినార్, షాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీ, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్, ఆర్‌టిసి, సింగరేణి లాంటి అనేక సంస్థలలో ఆయన కార్మిక సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. మతోన్మాద శక్తులను ఓడించడమే మఖ్దూంకు



ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెట్టు కింది శ్రీనివాస్, ఆరుట్ల రాజ్ కుమార్, జేరిపోతుల కుమార్, గ్యార నరేష్,అనిల్,ఉప్పల ఉదయ్ కుమార్, సుశాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

### పేదల పక్షపాతి : సామిడి శేఖర్ రెడ్డి

**హయత్‌నగర్ :** పేదల పక్షపాతి, ప్రజల గొంతుక మఖ్దూం అని, ఆయన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ ఎల్‌బినగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. మఖ్దూం మొహియుద్దీన్ జయంతి వేడుకలను బుధవారం సిపిఐ హయత్ నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శేఖర్‌రెడ్డి హాజరై మగ్దూం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నే సుజాత, మండల కార్యదర్శి కొప్పుల సరిత, సోషల్ మీడియా కార్యదర్శి మమత, శాఖ కార్యదర్శులు యమున, గిరి, స్వప్న, రేణుక, విజయ తో పాటు ప్రజా సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాపక్షం /ఖైరతాబాద్ : ఎస్‌సి వర్గీకరణతో ఇంజినీరింగ్, ఎంబిబిఎస్, గురుకులాల్లో ఎస్‌సి గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3 వర్గాలకు సమానంగా సీట్లు వచ్చాయని, ఇందుకు సిఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎస్‌సి కులాల సామాజిక న్యాయమే కారణమని కాంగ్రెస్ సీనియర్‌నేత సతీశ్ మాదిగ కొనియాడారు. ఈ మేరకు బుధవారం పలు ఎస్‌సి సంఘాల నేతలతో కలిసి ఆయన గాంధీభవన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సతీశ్ మాదిగ మాట్లాడుతూ ఎస్‌సి కార్పొరేషన్‌ను కూడా మూడు గ్రూపులుగా విభజించి, నిధులను ఎస్‌సిల అభివృద్ధికి ఖర్చు పెట్టాలని కోరారు. లెదర్ పరిశ్రమను కూడా పునఃప్రారంభించి చర్మకారులైన మాదిగలు, ఉపకులాలకు అవకాశాలు కల్పించాలని సిఎం రేవంత్‌రెడ్డికి సతీశ్ మాదిగ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దండోరా రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ సుందర్, మోజస్ మాదిగ, సైదులు మాదిగ, సర్పంచ్ బాలరాజు మాదిగ, భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# రాహుల్‌గాంధీని అడ్డుకోవడం అప్రజాస్వామికం

యూత్ కాంగ్రెస్ నిరసన ర్యాలీలో శివచరణ్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రజల గొంతుక కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి పార్లమెంట్‌లో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వక పోవడం అప్రజాస్వామికమని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ బధవారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ సెక్రటేరియట్ ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ అమెరికా, చైనా దేశాలతో ప్రధాని మోదీ చేసుకొన్న చీకటి ఒప్పందాలను దేశ ప్రజలకు తెలియజేస్తారనే భయంతోనే రాహుల్‌గాంధీని పార్లమెంట్‌లో మాట్లాడకుండా అడ్డుకొంటున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీని ఆపలేరని, నిజాన్ని దాచలేరని, ఇది అక్షర సత్యమన్నారు. ర్యాలీలో యూత్ కాంగ్రెస్ కో–ఇన్‌చార్జిలు రోషిణి జైశ్వాల్, భవ్య, లీగల్ సెల్ చైర్మన్ నిఖిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యాం చరణ్ రెడ్డి, శక్తి సూపర్ షీ విద్యా రెడ్డి, ఖైరతాబాద్ హరిదార్, విశాల్, హిమాయత్ నగర్ అనీష్, వందలాది మంది యువత పాల్గొన్నారు.




# క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి

ప్రజాపక్షం/రంగారెడ్డి: క్యాన్సర్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.లలితాదేవి అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మన్సురాబాద్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఊపి క్యాన్సర్ అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా లలితాదేవి మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్ పరీక్షలు, చికిత్స మొదలైన వాటి గురించి ఆశాలు, ఎఎన్ఎం సిబ్బంది మహిళలకు, గర్భిణులకు, తల్లులకు, ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. జిల్లాపరిధిలోని అన్ని ప్రాథమిక ఆరో గ్య కేంద్రాలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంతేగాక ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం నిర్వహించే ఆరోగ్య మహిళా కార్యక్రమంతో పాటు ప్రతినెల నిర్వహించే ఆశాడే కార్యక్రమంలో క్యాన్సర్, మధుమేహం, అధిక రక్తపోటు, ఇతర అసంక్రమితవ్యాధుల గురించి వివరించి, అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్‌ఒ డాక్టర్ పాపారావు, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాకేష్, జిల్లా మాస్ మీడియా అధికారి కె.శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పిలు, పర్యవేక్షకులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.




## పనుల వేగం పెంచాలి

జలమండలి ఎండి అశోక్‌రెడ్డి ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కాలుష్య రహితంగా మార్చేందుకు మూసీ ప్రక్షాళన.. పునరుజ్జీవం కోసం నిర్మించ తలపెట్టిన మురుగు నీటి శుద్ధి కేంద్రాల ప్రారంభ పనుల్లో వేగం పెంచాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు బుధవారం అమృత్2.0 పథకంలో భాగంగా నిర్మించతలపెట్టిన 39 ఎస్‌టీపీల పనులను పరిశీలించారు. మూసీలోకి మురుగు చేరకుండా.. నదికి ఇరువైపులా ఉన్న పైప్‌లైన్‌లను అనుసంధానం చేసి కొత్తగా నిర్మిస్తున్న ఎస్‌టీపీల్లోకి మళ్లించాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఆదేశించారు.



## ముంపు సమస్యకు పరిష్కారం

చార్మినార్ జెడ్‌సీ శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/చాంద్రాయణగుట్ట: వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టినట్లు చార్మినార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం రాజన్నబావి, లక్ష్మి నగర్, శివగంగానగర్, చత్రినాకా ప్రధాన చౌరస్తా, ఉప్పుగూడ ఆర్‌ఓబీ బ్రిడ్జి రోడ్డు ప్రాంతాల్లో గౌలిపురా కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి , మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ ఇంచార్జి బోయ నగేష్, రాజుయాదవ్, సీపీఐ నాయకుడు జీ.చంద్రమోహన్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు నర్సింహగౌడ్, జాగృతి నేత ఆశిష్‌దూబే తదితరులతో కలిసి స్థానిక సమస్యలను పరిశీలించారు.

## దోబీఘాట్‌కు విద్యుత్ సరఫరా

ప్రజాపక్షం/హైదరాబాద్: నల్లవాగు దోబీఘాట్ అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తవుతాయని చాంద్రాయణగుట్ట కాంగ్రెస్ ఇంచార్జి బోయి నగేష్, పీసీసీ సెక్రెటరీ బీ.వెంకటేష్, కాశమోని శ్యాంరావు ముదిరాజ్ తెలిపారు. బీ.మల్లేష్, వెంకటేష్, ఎస్‌కే ఇమామ్‌భాయ్, బీ.ప్రభాకర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/త్యాగరాయగానసభ: హైదరాబాద్ సిటీ గ్రంథాయల సంస్థ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ మేరకు బుధవారం చిక్కడపల్లిలోని గ్రంథాలయంలో నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు కేసిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, యూనిట్ అధ్యక్షుడు చాగంటి అయోధ్య, కార్యదర్శి బీ.వరప్రసాద్, ట్రెజరర్ టీ.రామ్మోహన్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌యాదవ్, ఎన్.శ్రీనివాస్, మమేష్, జంగారెడ్డి, జానకిరాములు, మహేష్‌యాదవ్ తదితరులు క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

## డైరీ ఆవిష్కరణ

ప్రజాపక్షం/హైదరాబాద్: టీజీఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో టీజీఓ2026 డైరీని బీహార్ ప్రభుత్వ లేబర్ రిసోర్సెస్ డిపార్ట్‌మెంట్ డీడీ రాజీవ్ రమణ్‌కుమార్, ఏడీ అంకిత్‌రాజ్‌లతో కలిసి ఆవిష్కరించారు.

## స్పందించకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

మహాధర్నాలో నిరుద్యోగుల హెచ్చరిక



ప్రజాపక్షం/కవాడీగూడ: బడ్జెట్ సమావేశాలలోపు ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని... జాబ్ క్యాలెండర్ తక్షణమే ప్రకటించాలని.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఇంద్రా నాయక్, విఠల్, ప్రసన్న, హరికృష్ణ, కొడంగల్ రవికుమార్, రవి శంభూ, సోమేశ్, దేవేందర్, బాలకాశీ, ప్రత్యూష, అశోక్, శంకర్‌నాయక్ తదితరుల ఆధ్వర్యంలో నిరుద్యోగ మహాధర్నా జరిగింది. కార్యక్రమంలో బిసి సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, గుజ్జ కృష్ణ తదితరులు మాట్లాడుతూ... రాజకీయ నోటిఫికేషన్లు కాదు.. నిరుద్యోగ నోటిఫికేషన్లు కావాలన్నారు. ఉద్యోగాల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## లేబర్ కోడ్‌లో రద్దుకు పోరాటం



ప్రజాపక్షం/షాబాద్: లేబర్ కోడ్‌ల రద్దుకు సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో సిపిఐ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సార్వత్రిక సమ్మె పోస్టర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ ఈ నెల 12న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నిరుపేద కార్మికుల కోసం లేబర్ కోడ్‌లలో సవరణలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు న్యాయంమైన డిమాండ్లను అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ రామస్వామి, నాయకులు సత్యనారాయణ, ఆనందం, మధు, రఘురాం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉండే వారిని ఆదరించాలి

సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

ప్రజాపక్షం/షాబాద్: ప్రజలకు అండగా నిలబడే సిపిఐ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో 10వ వార్డు అభ్యర్థి ఎండి మక్బూల్, 17వ వార్డు అభ్యర్థి సార్ల వెంకటేష్‌లకు కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చేవెళ్ల ప్రాంతంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఐ బలపరచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. సర్వే నెం.75లో నాలుగు ఎకరాల భూమిలో సుమారుగా 700 మందికి ఇండ్ల స్థలాలకు గుడిసెలు వేసి భూ పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల అనంతరం నిరుపేదలకు ఇండ్లస్థలాలు వచ్చే వరకు ప్రయత్నం చేస్తామన్నారు. వివిధ పార్టీల నాయకులు మాయమాటలు చెప్పితే వాటిని పట్టించుకోకుండా ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఐ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. సమావేశంలో సిపిఐ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి సతిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, నాయకులు అంజయ్య, కృష్ణ గౌడ్, పాపయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.




‘నటుడు ప్రభాకర్ తనయుడు చంద్రహాస్ నటించిన బరాబర్ ప్రేమిస్తా సినిమా ఈవెంట్‌లో అసభ్య కరమైన పదజాలంతో పాట పాడిన సాహిత్యం తీవ్ర వివాదం రేపింది. సమాజం మాట్లాడుకోవడానికి కూడా ఉపయోగించుకోలేని పదాలతో చంద్రహాస్ పాట పాడారు.’



## ఏప్రిల్ 30న ‘పెద్ది’

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది. ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ఖరారు చేశారు. ఒక పక్క షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సినిమా విడుదల తేదీని ఖరారు చేశారు. ఏప్రిల్ 30వ తేదీన ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ‘చికిరి చికిరి’ పాట అనే పాపులర్ అయింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రానికి రత్నవేలు సినిమాటోగ్రఫర్ గా, నవీన్ నూలి ఎడిటర్ గా పని చేస్తున్నారు.




## ‘లీడర్’ సినిమా గ్లింప్స్

శరవణన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ‘లీడర్’. ఈ చిత్రాన్ని లెజెండ్ శరవణ స్టోర్స్ ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. దర్శకుడు ఆర్ ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటిస్తోంది. ‘లీడర్’ సినిమా ఏప్రిల్ లో థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ తో వచ్చిన ‘లీడర్’ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే విలన్ కు చెందిన 9 కంటెయినర్లు కనిపించకుండా పోతాయి. ఆ కంటెయినర్స్ కోసం విలన్ అనుచరులు వెతుకుతుంటారు. ఒక చోట 9 కంటెయినర్లు కనిపిస్తాయి. కానీ ఆ కంటెయినర్స్ డ్రైవర్స్, రౌడీలు చనిపోయి ఉంటారు. వాళ్లను వెతుక్కుంటూ వచ్చిన రౌడీలను కూడా హీరో మట్టుబెడతాడు. ఎవరు చంపారని ఆరా తీస్తే అక్కడ ఉన్న అమ్మాయి వాళ్ల నాన్న అని తెలుస్తుంది. ఏరా నువ్వు హీరోవా అని విలన్ ఫోన్ చేసి అడిగితే, అవును హీరోనేరా ఏ బిడ్డకైనా తండ్రే హీరోరా అనే డైలాగ్ తో గ్లింప్స్ ఆకట్టుకుంది.ఈ సినిమా గురించి దర్శక నిర్మాతలు మాట్లాడుతూ కొన్ని అనుకోని పరిస్థితుల్లో అండర్ వరల్ మాఫియా, పోలీసుల ఫోర్స్ మధ్య చిక్కుకున్న ఓ సాధారణ వ్యక్తి కథ ఇది. ఈ రెండు వర్గాల సంఘర్షణ మధ్య తనని తాను రక్షించుకుంటూ ఈ సాధారణ వ్యక్తి ఎలా బయటపడ్డాడు అనేది ఆద్యంత ఆసక్తికరంగా ఈ సినిమాలో ప్రేక్షకులు చూడబోతున్నారు. అని తెలిపారు. కోడి, పట్టాస్, గరుడన్ వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు ఆర్‌ఎస్ దురై సెంథిల్ కుమార్ ‘లీడర్’ చిత్రాన్ని ఒక మంచి ఎంటర్‌టైనర్ గా రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని జైపూర్, ఊటీ, జార్జియా, చెన్నై వంటి లొకేషన్స్ లో మాస్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో తెరకెక్కించారు. త్వరలోనే ఈ చిత్ర ఆడియోను విడుదల చేయబోతున్నారు.పాయల్ రాజ్ పుత్, శ్యామ్, ఆండ్రియా, సంతోష్ ప్రతాప్, లాల్, బాహుబలి ప్రభాకర్, అమృత అయ్యర్, వీటీవీ గణేష్, ఐశ్వర్య, అరంతంగి నిశా, ఐయాల్, జయమిశ్రా, పత్మాన్, యోగిరామ్, ఓక్ సుందర్, మహానది శంకర్, మరియమ్ జార్జ్, ఆదిత్య కతియార్, వేల్ అరుణాచలం, నిరంజన్, శోభన్ బాబు, అశోక్ పాండియన్, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్షన్ జి.దురైరాజ్, స్టంట్స్ మహేశ్ మాథ్యూ, ఎడిటింగ్ ప్రదీప్ ఇ.రాఘవ్, సినిమాటోగ్రఫీ ఎస్. వెంకటేష్మ్యూజిక్ జిబ్రాన్ వైభోద అందిస్తున్నారు.



## మార్చి 26న ‘ఉస్తాద్ భగత్ సింగ్’

పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న ‘ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రాన్ని 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది.ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన తొలి గీతం ‘దేఖ్లేంగే సాలా’లో పవన్ కళ్యాణ్ కనిపించిన తీరు కట్టిపడేసింది. లుక్, ఎనర్జీ, స్టెప్పులు పరంగా వింటేజ్ పవర్‌స్టార్ ను ఆవిష్కరించింది ఈ పాట. హరీశ్ శంకర్, పవన్ కళ్యాణ్ తో రూపొందించిన గత చిత్రం ‘గబ్బర్ సింగ్’తో ఎంతటి సంచలనాలు సృష్టించారో తెలిసిందే. ఇప్పుడు ‘ఉస్తాద్ భగత్ సింగ్’తో అంతకుమించిన సంచలనాలు సృష్టించడానికి సిద్ధమవుతున్నారు. కుటుంబాలతో కలిసి ప్రేక్షకులు థియేటర్లకు తరలివెళ్లి, పవర్‌ప్యాక్డ్ వినోదాన్ని ఆస్వాదించేలా ‘ఉస్తాద్ భగత్ సింగ్’ రూపుదిద్దుకుంటోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. మార్చి 26న అసలుసిసలైన పవర్‌స్టార్ వేడుకకు సిద్ధంగా ఉండండి. పవన్ కళ్యాణ్, శ్రీలీల, రాశి ఖన్నా, పార్థిబన్ కె యస్ రవికుమార్, ఎల్ బి శ్రీరామ్, రావు రమేష్, రాంకీ, కె జి ఎఫ్ అవినాష్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, కథనం: కె. దశరథ్, రమేష్ రెడ్డి,రచనా సహకారం: ప్రవీణ్ వర్మ, చంద్ర మోహన్,కూర్పు: కార్తిక శ్రీనివాస్, కళ: ఆనంద్ సాయి,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లు: ఆర్. చంద్రశేఖర్, దినేష్ నరసింహన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: హరీష్ పై, ,ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, నబకాంత్, పృథ్వీ.




## నేడు సైబర్ సెక్యూరిటీ బ్యూరో షీల్డ్ 2.0

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఐసిసిసి ఆడిటోరియంలో జరగనున్న ‘షీల్డ్ 2.0’ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. జాతీయ స్థాయి సైబర్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ‘సైఫర్ స్ప్రింట్’ కార్యక్రమం ‘బాధితులకు రక్షణ డిజిటల్ భవిష్యత్తుకు భద్రత‘ అనే నినాదంతో నిర్వహించనున్నారు. రాష్ట్ర సాంకేతిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంతో పాటు సైబర్ రంగంలో వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా ఒక కీలక అడుగుగా నిలవనుంది. ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించనుండగా, అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పాల్గొననున్నారు. వీరితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, డిజిపి బి. శివధర్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరవుతారు. రాజేష్ కుమార్ ఆధునిక సైబర్ నేరాల అదుపుపై ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం చిన్నారులపై ఆన్‌లైన్ వేధింపుల అరికట్టడంపై సంపూర్ణ బెహురా నేతృత్వంలో నిపుణుల చర్చా వేదిక జరగనుంది. సాయంత్రం ఏఐ ఆధారిత పోలీసు వ్యవస్థపై తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల ఐపీఎస్ అధికారులతో ప్యానెల్ చర్చ, అలాగే పైరసీ నియంత్రణపై సినీ రంగ ప్రముఖులతో ప్రత్యేక చర్చా కార్యక్రమాలు ఉంటాయి. దాదాపు 20 రాష్ట్రాల నుండి వివిధ స్థాయిల పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో చివరగా ఐఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్ శుక్లా సైఫర్ స్ప్రింట్ విజేతలను ప్రకటించి ప్రముఖులచే అవార్డులను అందజేస్తారు.

## మిర్చి క్వింటాల్ @ రూ.37,100

**(మొదటి పేజీ తరువాయి)** క్వింటాల్‌కు రూ.30,000 నుండి రూ. 37,000 వరకు, దేశీ రకం మిర్చికి క్వింటాలు రూ.35,000 నుంచి రూ.41,000 వరకు ధర లభిస్తోంది. ఈ ఏడాది మిర్చి విస్తీర్ణం తగ్గడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా మిర్చికి ధరలు పెరుగుతున్నాయని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం తెలిపారు.

## బుల్లెట్ రైళ్ళిచ్చాం

**(మొదటి పేజీ తరువాయి)**
హామీలని ఇచ్చారని ఆయన విమర్శించారు. గడిచిన 2 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా ఘోరంగా విఫలం చెందిందని సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నేతలంతా కమిషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారని ప్రజల పై రేవంత్‌రెడ్డి రాహుల్ (ఆర్‌ఆర్‌ఆర్) టాక్స్ రుద్దుతున్నారని ఆరోపించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి ఏమాత్రం తీసిపోని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వంపై దేశ వ్యాప్తంగా ప్రజలకు ఆదరణ పెరుగుతుందని దానికి నిదర్శనలు ఎక్కడా ఎన్నికలు జరిగిన బిజెపి జెండా ఎగురవేయడమేనని ఆయన అన్నారు. తెలంగాణ భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలని అభివృద్ధికి పట్టం కట్టాలని ఆయన కోరారు. కూర్చీ కోసం అధికారం కోసం బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని కోరడం లేదని తెలంగాణ భవిష్యత్తు కోసం మాత్రమేనని ఆయన అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశం పై విధించిన ఆర్థిక ఆంక్షాలు తగ్గిస్తే కూడా గగ్గోలు పెట్టే నేతలు ఉన్నారని దేశం ధర్మం పట్ల ఎవరికైతే నిబద్ధత ఉందో వారినే రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని అందుకు కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, స్థానిక ఎంపీ డికె అరుణ, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు కే.లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు సి.రాంచంద్రారెడ్డి, శాంతికుమార్, ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

## త్రైపాక్షిక చర్చలు షురూ

**(మొదటి పేజీ తరువాయి)**

ఎయిర్‌పోర్ట్‌లో దిగి తన బసకు చేరుకున్నారు. ఆయనతోపాటు ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ కూడా ఈ చర్చల్లో పాల్గొంటారు. అబుధాబిలో ఇంతకుముందు రెండు విడతల చర్చల్లో పాల్గొన్న రష్యా ప్రతినిధి బృంద సభ్యులే ఈసారి కూడా చర్చల్లో పాల్గొంటారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మీత్రీ పెస్కోవ్ చెప్పారు. రష్యా జాతీయ భద్రత, రక్షణశాఖ కార్యదర్శి రుస్టెమ్ ఉమెరోమ్ ఈ చర్చల్లో ప్రధానపాత్ర వహిస్తారు. అబుధాబిలో త్రైపాక్షిక చర్చలకు ఒకరోజు ముందు రష్యా–ఉక్రేన్ మధ్య పరస్పర దాడులు జరిగాయి. ఇంతకు ముందు జనవరి 23 24 తేదీలలో రెండు రోజుల పాటు ఇదే నగరంలో మొదటి విడత త్రైపాక్షిక చర్చలు జరిగాయి.

**ఉక్రేన్‌లో పశ్చిమదేశాల ఉనికిని సహించేది లేదు**

ఉక్రేన్‌లో శాంతి దళాల పేరుతో పశ్చిమ దేశాలు–నాటో సైన్యం ఉనికిని సహించేదిలేదని రష్యా స్పష్టం చేసింది. ఉక్రేన్‌కు శాంతి దళం పేరుతో పాశ్చాత్య సైన్యాని పంపే అలోచన ముందుకు తెచిన నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రట్టోకు రష్యా విదేశీమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా దీటుగా సమాధానం చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉక్రేన్‌లో నాటో దళాలకు సమ్మతించేదిలేదని, తీవ్రంగా ప్రతిఘటిస్తామని చెప్పారు. ఈ విధంగా సైన్యాలను మోహరించడం సైనిక లక్ష్యాలపై దాడులు చేయడం కోసమేనని అన్నారు. ఉక్రేన్‌కు నాటో కూట మి సభ్యత్వాని, ఉక్రేన్‌లో నాటో దళాల ఉనికినీ రష్యా మొదటి నుండీ తిరస్కరిస్తోంది. ఈ సమస్యను రష్యా రాజకీయ లేదా సైనిక మార్గాలలో పరిష్కరిస్తుందని జఖరోవా అన్నారు.

## భారీ అవినీతి తిమింగలం

**(మొదటి పేజీ తరువాయి)**
అధికారులు భారీ లంచం వ్యవహారాన్ని బట్టబయలు చేశారు. కూకట్‌పల్లి జోన్‌కు చెందిన సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఇ) పొద్దులూరి చిన్నారెడ్డి, ఆయన కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ బాలసాని ప్రవీణ్ కుమార్ లంచం తీసుకుంటూ బుధవారం ఎసిబికి చిక్కారు. ఫిర్యాదు దారుడు చేపట్టిన పనులను ధృవీకరించి, సుమారు రూ.1.40కోట్ల బిల్లులను జోనల్ కమిషనర్‌కు పంపించి ఆమోదం పొందేందుకు లంచం ఇవ్వాలని డిమాండ్డ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో రూ.15 లక్షల లంచంను కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ రంగారెడ్డి రేంజ్ అధికారులు దాడులు నిర్వహించి ఇద్దరినీ పట్టుకున్నారు.లంచం మొత్తాన్ని కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ కుమార్ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అధికారిక విధులను అవినీతిగా, అనైతికంగా నిర్వహించి అక్రమ లాభం పొందినందుకు గాను ఇద్దరిపై కేసు నమోదు చేశారు.అనంతరం నిందితులను నాంపల్లిలోని అదనపు ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు ఇంకా విచారణలో ఉందని ఎసిబి అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు స్పష్టం చేశారు. మరో వైపు బండ్లగూడా డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శివప్రసాద్ ఎసిబి వలలో చిక్కాడు. పాఠశాల ఎస్‌ఎస్‌సి పరీక్షా కేంద్రాల జాబితా నుంచి తొలగించకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసిన ఆయనను ఎసిబి సిటీ రేంజ్–2 అధికారులు బుధవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఫిర్యాదుదారుడి పాఠశాలను ఎస్‌ఎస్‌సి బోర్డు పరీక్షా కేంద్రాల జాబితాలో కొనసాగించేందుకు రూ.10,000 లంచం డిమాండ్ చేసిన శివప్రసాద్, అదే మొత్తాన్ని తన కార్యాలయంలో స్వీకరిస్తున్న సమయంలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. నిందితుడి వద్ద నుంచి లంచం మొత్తం స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన బాధ్యతను విస్మరించి, అక్రమ లాభం పొందేందుకు ప్రయత్నించినట్లు ఎసిబి అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు శివప్రసాద్‌ను అరెస్టు చేసి, నాంపల్లిలోని అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరచనున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## ఉత్పత్తులకు పూర్తి రక్షణ

**(మొదటి పేజీ తరువాయి)**

ఒప్పందంపై పూర్తి వివరణ ఇవ్వాలని ప్రతిపక్షాలు ప్రభుత్వా న్ని డిమాండ్ చేసినప్పటికీ ఉభయసభల్లో సభాధిపతులు ప్రతిపక్ష ఎంపీలకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. దేశ వ్యవసా య రంగాన్ని మోదీ ప్రభుత్వం ఈ ఒప్పందం ద్వారా ఆమెరికాకు తాకట్టుపెట్టిందని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శ చేస్తున్నప్పటికీ అధికార పక్షం నుండి సరైన వివరణ రాలేదు. ఈ ఒప్పందంవల్ల ప్రపంచంకోసం మేక్ ఇన్ ఇండియా దార్శనికతకు, ప్రపంచంకోసం భారత్‌లో డిజైనింగ్‌కు, తద్వారా నవభారత్ లో నూతన ఆవిష్కరణకు ఒక బలమైన మద్దతు లభిస్తుంద న్నారు. ఈ ఒప్పందం వల్ల రెండు దేశాల సంబంధాలూ బలపడతాయని, 2047లో వికసిత్ భారత్ దిశగా మన ప్రయా ణం పురోగమిస్తుందని మంత్రి పార్లమెంటులో ప్రకటించారు. రెండు బలమైన ప్రజాస్వామ్యదేశాలమధ్య ఈ ఒప్పందబలం ప్రస్ఫుటంగా ప్రతిబింబిస్తుందన్నారు. ఉమ్మడిగా సంపద పెంచేందుకు సహజభాగస్వాములుగా ఉంటాయన్నారు. సోమవారం సాయంత్రం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రం ప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం గురించి ఒక ప్రకటన చేశా రు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా సోషల్ మీడియా వేదికగా దీనిపై పోస్టింగులు పెట్టారు. ఈ విషయాలపై పార్లమెంటు ఉభయసభలకు పూర్తి వివరణ ఇవ్వాలని, ఒక ప్రకటన విడుదల చేయాలని అనేక ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లోకసభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మంగళవారం చేసిన వ్యాఖ్యలతో అధికార–ప్రతిపక్షాలమధ్య తీవ్ర వాగ్వాదంవల్ల సభ పదే పదే వాయిదా పడింది. ఈ పరిస్థితులమధ్య బుధవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయం తర్వాత కేంద్రమంత్రి పీయూశ్ గోయల్ లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ, 2025 ఫిబ్రవరిలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన తర్వాత రెండు దేశాలకూ పరస్పర ప్రయోజనకర, సమతుల్య, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలనే లక్ష్యంతో విడతలవారీగా చర్చలు కొనసాగించాయని చెప్పారు. గత ఏడాది అంతా వివిధ స్థాయిల్లో రెండు దేశాలకు చెందిన సంప్రదింపుల బృందాలు విరామంలేకుండా చర్చల్లో పాల్గొని ఒప్పందాల ఖరారుకు కృషి చేశాయని చెప్పారు. ఇచ్చిన వివిధ ప్రయోజనాలు,ప్రాముఖ్యలమేరకు ఇరు దేశాల ఆర్థికవ్యవస్థలూ అత్యుత్తమైన ఒప్పంద ఫలితాలు రావాలనే కోరుకుంటారని, తమ తమ కీలక రంగాలను కాపాడుకుంటూనే ఉత్తమస్థాయి ఒప్పంద భరోసాకోసమే ఎదురు చూడటం అత్యంత సహజమైన విషయమని మంత్రి అన్నారు.
ప్రత్యేకించి మన వ్యవసాయం,పాడిపరిశ్రమరంగాల ప్రయోజనాలు పరిరక్షించేవిధంగా ఈ ఒప్పందంలో భరోసా ఉందన్నారు. అమెరికావైపు నుండి కూడా ఈ విషయంలో వారు సున్నితంగానే వ్యవహరించారన్నారు. ‘మొన్న (సోమవారం) డోనాల్డ్ ట్రంప్ ఫోన్ ద్వారా ప్రధానమంత్రితో అనేక ద్వైపాక్షిక,అంతర్జాతీయ ప్రాముఖ్యతగల అంశాలపై చర్చించారు. ఆ తర్వాత డోనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు, అందువల్ల గౌరనీయమైన పార్లమెంటు ఉభయసభల్లో సభ్యులకు నేను చెప్పాలనుకుంటున్నది ఏమిటంటే, మనదేశ ఆహార, వ్యవసాయ ఉత్పత్తులకు పూర్తి రక్షణలు ఉన్నాయి’ అని రాజ్యసభ, లోక్‌సభల్లో వేరువేరుగా గోయల్ ప్రకటనలు చేశారు. ఉభయసభల్లోనూ మార్పులేకుండా ఒకటే ప్రకటన చేశారు. ఇక తదుపరి దశలో రెండు దేశాలూ అవసరమైన సాంకేతిక ప్రక్రియను పూర్తి చేసేందుకు పత్రాలపై సంబంధిత ఒప్పందాన్ని ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు. అనేక దేశాలపై ట్రంప్ సుంకాలు విధించారు. చైనాతో పోలిస్తే భారత్‌పై తక్కువ సుంకాలు విధించానని ట్రంప్ సోమవారంనాడే స్థానిక పాత్రికేయులకు చెప్పారు. ఇది అనేక ఇతర దేశాలకంటే భారత్‌కు అత్యుత్తమమైన ఒప్పందమన్నారు.

## రూ.1.07కోట్లు కాజేత

**(మొదటి పేజీ తరువాయి)** అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సైబర్ క్రైమ్ డిసిపి వి.అరవింద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ‘ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులమంటూ ఫోన్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు, బాధితుడి ఆధార్ కార్డు అక్రమ కార్యకలాపాలకు వాడబడిందని, మనీ లాండరింగ్ కేసులో అరెస్ట్ చేస్తామని బెదిరించారు. భయపడిపోయిన బాధితుడిని వీడియో కాల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ, అరెస్ట్ నుండి తప్పించుకోవాలంటే నగదు డిపాజిట్ చేయాలని నమ్మించి, విడతల వారీగా సుమారు రూ.1,07 కోట్లు కాజేశారు. దీనిపై హైదరాబాద్‌కు చెందిన బాధిత వ్యక్తి(62) సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టి నిందితుడు గురుదీప్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. ఢిల్లీలో ట్రావెల్, మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం నిర్వహిస్తున్న గురుదీప్ సింగ్ తన సహచరులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి, అమాయకుల పేరుతో కరెంట్ బ్యాంక్ ఖాతాలను సేకరిస్తుంటాడు. బాధితుల నుండి వచ్చే డబ్బును ఈ ఖాతాల్లోకి మళ్లించి, ఆపై ప్రధాన నిందితులకు (కింగ్ పిన్స్‌కు) అందజేస్తుంటాడు’ అని అరవింద్ బాబు తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే దీపక్ గెహ్లావత్‌తో పాటు ప్రశాంత్ కుమార్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. సైబర్ క్రైమ్ ఎసిపి ఆర్.జి. శివ మారుతి పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాదరావు బృందం చాకచక్యంగా వ్యవహరించి ఈ నిందితుడిని పట్టుకున్నారని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి, లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## రాష్ట్రపతి పాలన ఎత్తివేత

**(మొదటి పేజీ తరువాయి)** ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు మణిపూర్ ఎన్‌డిఎ శాసనసభాపక్ష నేతగా ఖేమ్‌చంద్ ఎన్నికయ్యారు. ఢిల్లీలోని మణిపూర్ భవన్‌లో రాష్ట్ర ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల భేటీ జరిగింది. బిజెపి, ఎన్‌పిపి, ఎన్‌పిఎఫ్ ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు హాజరయ్యారు. వారంతా ఖేమ్‌చంద్‌ను తమ నేతగా ఎన్నుకున్నారు. అటు మంగళవారం మణిపూర్ బిజెపి ఎమ్మెల్యేలు ఢిల్లీలోని తమ పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ఖేమ్‌చంద్‌ను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. తైక్వాండోలో ప్రావీణ్యమున్న ఖేమ్‌చంద్ 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022లో బీరెన్‌సింగ్ సర్కారులో మంత్రిగా నియమితులయ్యారు. మణిపుర్‌లోని మూడు కీలక సామాజిక వర్గాలతోనూ సత్సంబంధాలు కలిగి ఉండటం ఖేమ్‌చంద్‌కు కలిసొచ్చినట్లు తెలుస్తోంది.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com